


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

visit us @ https://www.suryaepaper.com

మంగళవారం | 3 మార్చి 2026 | విజయవాడ

సంపుటి 19 | సంచిక 133

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం


శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర రుతువు, ఫాల్గుణ మాసం శుక్ల పక్షం, పౌర్ణమి సా.5.01, మఖ ఉ.7.32, వర్జ్యం మ.3.35 నుంచి 5.11 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.41 నుంచి 9.28 వరకు తిరిగి రా.10.58 నుంచి 11.47 వరకు

## భారత్ ఎల్లప్పుడూ శాంతినే

# కోరుకుంటోంది

● భారత్- కెనడా దేశ ప్రధానుల సంయుక్త ప్రకటనలో మోడీ ● యురేనియం సరఫరా సహా పలు కీలక రంగాల్లో చరిత్రాత్మక ఒప్పందాలు ● అంతర్జాతీయ సౌరశక్తి కూటమిలో చేరాలని కెనడా నిర్ణయం ● కెనడా నిర్ణయాన్ని స్వాగతించిన భారత ప్రధాని ● ఉగ్రవాదం పీచమణిచేలా రక్షణ రంగం, సముద్ర తీర భద్రతలో పరస్పర సహకారం పెంచుకోవాలని నిర్ణయం ● ఏఐ, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, ఆవిష్కరణల్లో విశ్వవిద్యాలయాల మధ్య కొత్త భాగస్వామ్యం

భారత్, కెనడా మధ్య సంబంధాల్లో కొత్త అధ్యాయం మొదలైంది. ఇరు దేశాల మధ్య యురేనియం సరఫరా సహా పలు కీలక రంగాల్లో చరిత్రాత్మక ఒప్పందాలు కుదిరాయి. కెనడా ప్రధాని మార్క్ కార్నీతో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అనంతరం రెండు దేశాలు ఉమ్మడి ప్రకటన విడుదల చేశాయి. సివిల్ న్యూక్లియర్ ఎనర్జీ రంగంలో భారత్‌కు దీర్ఘకాలికంగా యురేనియం సరఫరా చేసేందుకు కెనడా అంగీకరించింది. స్మాల్ మాడ్యులర్ రియాక్టర్లు, అడ్వాన్స్‌డ్ రియాక్టర్ల తయారీలోనూ ఇరు దేశాలు కలిసి పనిచేయాలని నిర్ణయించాయి.



6లో



ప్రజా సంతృప్తి

## ప్రజా సంతృప్తి

# 90% లక్ష్యం

● ప్రజల్లో ప్రభుత్వ పనితీరుపై 80,90 శాతం సంతృప్తి ఉండాలి ● ఆర్టీసీ బస్టాండ్ల మౌలిక వసతులపై సీఎం సీరియస్ ● దీపం పథకం గ్యాస్ డెలివరీకి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు ● పాజిటివ్ పర్సెప్షన్ పెంచండి,అవినీతి సహించం ● రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో అవినీతికి తావులేని అధికారులకే బాధ్యతలు ● ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం



2లో

## నష్టాల్లో స్టాక్

# మార్కెట్లు



5లో

● అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలతో స్టాక్ మార్కెట్లలో భారీ పతనం ● ఒక్కరోజే 1048 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్ ● 25 శాతం మేర పెరిగిన వొలటాలిటీ ఇండెక్స్ ● భారీగా నష్టపోయిన ఆటో, ఆయిల్ అండ్ గ్యాస్ రంగాలు

## ఇంద్రకీలాద్రి అభివృద్ధికి

# ప్రణాళికలు



2లో

### ఏపీఐటీసీఓ బృందం పరిశీలన

● ఆలయ ఆధ్యాత్మికత కాపాడుతూ ఆధునిక సౌకర్యాల కల్పన ● ఎంపీ కేశినేని శివనాథ్ కీలక పాత్ర

ఇంద్రకీలాద్రిపై మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగవంతం చేసేందుకు ఏపీఐటీసీ నిపుణుల బృందం సోమవారం రంగంలోకి దిగింది.

## గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన

# వేలాది మంది భారతీయులు

వివరాలు-6లో

● వారి భద్రతపై ఆందోళనలు, తీసుకొచ్చేందుకు కేంద్రం కసరత్తులు ● గల్ఫ్ దేశాల్లో నిలిచిపోయిన విమాన సర్వీసులతో ఎన్నారైల ఇబ్బందులు

## తెలుగు రాష్ట్రాలపై భానుడి ప్రతాపం

● ఈసారి ఎండలు మామూలుగా ఉండవు! ● తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండుతాయన్న ఐఎండీ ● సాధారణం కంటే ఎక్కువ రోజులు వడగాల్పుల ప్రభావం ● ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 45 డిగ్రీలు దాటే అవకాశం



3లో


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి

# ప్రభుత్వం చర్యలు

### రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి స్వామి



2లో

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. సోమవారం ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం, పైడిపాడు గ్రామంలో నిర్వహించిన మీభూమి - మీహక్కు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మారిటైమ్ బోర్డు చైర్మెన్ శ్రీ దామచర్ల సత్యనారాయణతో కలిసి లబ్ధిదారులకు పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ రాజ ముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలను అందజేస్తున్నట్లు తెలిపారు.

## సమర్ధ పాలనకు అన్ని శాఖల్లోనూ

# ఏఐ వినియోగం

● డ్రోన్, సీసీ టీవీ, శాటిలైట్ డేటా సమీకృతం చేసే మెకానిజం ● వేసవి దృష్ట్యా ఆర్టీసీ బస్టేషన్లలో తాగునీటిపై శ్రద్ధ పెట్టండి ● ఆర్టీజీఎస్, పబ్లిక్ పర్సెప్సన్‌పై సమీక్షలో సీఎం చంద్రబాబు

అన్ని ప్రభుత్వ శాఖల్లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వినియో గించుకోవడం ద్వారా పాలనలో సమర్ధత మరింత పెంచుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూ చించారు. ఆర్టీజీఎస్, పబ్లిక్ పాజిటివ్ పర్సెప్సన్‌పై క్యాంపు కార్యాలయంలో అధికారులతో సోమవారం సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... వివిధ అంశాలపై చర్చించారు.



2లో

## నేడు తిరుమల ఆలయం


# మూసివేత



2లో

● ఆర్జితసేవలు, వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు ● తిరుమల తిరుపతి ఆలయాలు తాత్కాలిక మూసివేత ● గ్రహణ వేళ 10 గంటల విరామం ● భక్తులకు టీటీడీ కీలక సూచనలు

## అంతా ఇంతే!




శత్రువుల రక్తంతో హోలీ ఆడుతున్నారట !

## అమెరికాతో చర్చలు

# జరిపే ప్రసక్తే లేదు



6లో

● ఎక్స్‌లో పోస్టులో వెల్లడించిన ఇరాన్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యదర్శి అలీ లరిజానీ ● అమెరికా సైనికులను లక్ష్యంగా చెలరేగుతున్న ఇరాన్ సమర్ధిత మిలిటెంట్ గ్రూపులు ● యుద్ధంలో అమెరికాతో కలసి నడుస్తామన్న గల్ఫ్, ఐరోపా దేశాలు

## గల్ఫ్‌లో చిక్కుకున్న తెలుగువారికి

# అండగా ప్రభుత్వం

● ఇజ్రాయిల్-ఇరాన్ యుద్ధ వాతావరణం నేపథ్యంలో అప్రమత్తం ● ఏపీ ఎన్నార్టీఎస్ 24/7 హెల్ప్‌లైన్ ఏర్పాటు ● కోఆర్డినేటర్ల ద్వారా తాత్కాలిక వసతి, భద్రత చర్యలు ● రాష్ట్ర ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్



2లో

ఇజ్రాయిల్-ఇరాన్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితుల ప్రభావంతో గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న తెలుగువారిని క్షేమంగా రాష్ట్రానికి తీసుకురావడానికి చర్యలు ప్రారంభించినట్లు ఏపీ రాష్ట్ర ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వెల్లడించారు.

## రాజధాని పనుల్లో

# జాప్యం సహించం

● కాంట్రాక్టర్లపై మంత్రి నారాయణ ఫైర్ ● పని చేయలేకపోతే తప్పుకోండి అంటూ హెచ్చరిక ● 4,026 గృహాల నిర్మాణం వేగవంతం చేయాలని ఆదేశం ● మూడేళ్లలో పరిపాలన భవనాల పూర్తి లక్ష్యం

అమరావతి అమరావతి రాజధాని నిర్మాణ పనుల్లో ఆలస్యం జరుగుతుండటం పై పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని ప్రాంతంలో పర్యటించిన ఆయన నేలపాడులో నిర్మిస్తున్న గెజిటెడ్ అధికారుల క్వార్టర్స్, గ్రూపు-డి ఉద్యోగుల నివాస గృహాలతో పాటు ఇతర నిర్మాణాలను పరిశీలించారు. లక్ష్యాన్ని నిర్దేశించుకున్నప్పుడు అందుకు తగ్గట్టుగా పని చేయాలని కాంట్రాక్టు సంస్థలకు స్పష్టం చేశారు.



2లో







# ప్రజా సంతృప్తి 90శాతం లక్ష్యం

- ప్రజల్లో ప్రభుత్వ పనితీరుపై 80, 90 శాతం సంతృప్తి ఉండాలి
- ఆర్టీసీ బస్టాండ్ల మౌలిక వసతులపై సీఎం సీరియస్
- దీపం పథకం గ్యాస్ డెలివరీకి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు
- పాజిటివ్ పర్సెప్షన్ పెంచండి,అవినీతి సహించం
- రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్టాండ్లలో టాయిలెట్స్ మరమ్మతులు
- బాణసంచా ప్రమాదాల నివారణపై శివకాశీ వెళ్లి అధ్యయనం చేయాలి
- రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో అవినీతికి తావులేని అధికారులకే బాధ్యతలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం



ఏపీ స్టేట్ బ్యూరో,అమరావతి రాష్ట్రంలో ప్రభుత్వ పాలన, వివిధ శాఖల పనితీరుపై ప్రజల్లో సానుకూల దృక్పథం (పాజిటివ్ పర్సెప్షన్) పెరిగేలా అధికారులు కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో ఆర్టీజీఎస్, పబ్లిక్ పర్సెప్షన్‌పై సోమవారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ నెల నుంచి ప్రభుత్వ సేవలపై ప్రజల సంతృప్తి స్థాయి కనీసం 80 నుంచి 90 శాతానికి తగ్గకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ప్రజా సంక్షేమ పథకాల అమలులో అలసత్వం వహించకూడదని సీఎం హెచ్చరించారు. ముఖ్యంగా పెన్షన్ల పంపిణీలో ఇంకా లోటుపాట్లు ఉన్న స్వర్ణ గ్రామాలు, వార్డులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అట్టడుగు స్థానంలో ఉన్న ప్రాంతాల్లో కూడా పంపిణీ సమర్థంగా జరగాలన్నారు. అలాగే, దీపం పథకం కింద అందిస్తున్న ఉచిత గ్యాస్ సిలిండర్ల డెలివరీకి ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రజారవాణా పై సమీక్షిస్తూ.. ఆర్టీసీ బస్సు సర్వీసులు బాగానే ఉన్నప్పటికీ, బస్టాండ్లలో మౌలిక వసతులు అంతంతమాత్రంగానే ఉన్నాయని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా పుంగనూరు, వెంకటగిరి, పెనుకొండ, ప్రొద్దుటూరు, ఎమ్మిగనూరు, శ్రీకాళహస్తి బస్టాండ్లలో తాగునీరు, టాయిలెట్స్, ఫ్యాన్స్, సీటింగ్ ఏర్పాట్లపై ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని ప్రస్తావించారు. ప్రయాణికుడు బస్టాండ్‌కు వచ్చిన దగ్గరి నుంచి గమ్యస్థానం చేరేవరకూ ప్రయాణం సౌకర్యవంతంగా ఉండాలని, రాష్ట్రంలోని అన్ని బస్టాండ్లలో టాయిలెట్ల మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని స్పష్టం చేశారు.రాష్ట్రంలో వరుస ప్రమాదాల నేపథ్యంలో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. బాణసంచా పేలుడు ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోవాలో తెలుసుకునేందుకు తమిళనాడులోని శివకాశీకి వెళ్లి అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు.రిజిస్ట్రేషన్ శాఖ పనితీరుపై చర్చిస్తూ... స్లాట్ బుకింగ్, డిజిటల్ సేవలపై ప్రజల్లో సంతృప్తి ఉందని అధికారులు వివరించారు. దీనిపై స్పందించిన సీఎం, అవినీతికి ఆస్కారం లేకుండా రాష్ట్రంలోని మొత్తం 295 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నిజాయతీ కలిగిన అధికారులకే బాధ్యతలు ఇవ్వాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి వాట్సాప్ మనమిత్ర సేవలను నూటికి నూరు శాతం వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. అన్ని శాఖల పనితీరు మెరుగుపరుచుకునేందుకు అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి

- ప్రభుత్వం ప్రత్యేక చర్యలు
- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి స్వామి



సూర్యప్రతినిధి, ఒంగోలు రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. సోమవారం ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం, పైడిపాడు గ్రామంలో నిర్వహించిన మీభూమి – మీహక్కు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మారిటైమ్ బోర్డు చైర్మెన్ శ్రీ దామచర్ల సత్యనారాయణతో కలిసి లబ్ధిదారులకు పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ రాజ ముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలను అందజేస్తున్నట్లు తెలిపారు. సాంకేతికతను ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వం ఈ పాసుపుస్తకాలు ముద్రించడం జరిగిందన్నారు. క్యూఆర్ కోడ్ సిస్టం పెట్టి,దాన్ని స్కాన్ చేస్తే పట్టాదారు పాసు పుస్తకం లబ్ధిదారుని వివరాలు, అదేవిధంగా భూమి యొక్క వారసులకు భూమి ఎక్కడ ఉందో తెలియకపోతే లొకేషన్ ఆధారంగా నేరుగా పొలం లోకి వెళ్ళేలా గొప్ప సిస్టంను తీసుకురావడం జరిగిందన్నారు. ఏర్పాటు చేశామన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం అని, సంక్షేమాన్ని, అబివృద్ధిని రెండు కళ్లు లాగ బావించి పని చేస్తోందని చెప్పారు.గత ప్రభుత్వంలో ప్రజల పట్టాదారు పాసు పుస్తకాల మీద ముఖ్యమంత్రి ఫోటో తో పాటు హద్దు రాళ్లపై కూడా తన ఫోటో ముద్రించుకొని ప్రజల సొమ్ము సుమారు 700 కోట్లు దుర్వినియోగం చేశారని మంత్రి అన్నారు. ఎన్నికల హామీలో బాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు పై మొదటి సంతకం చేసిన ఘనత కూడా మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికే దక్కుతుందన్నారు. గతంలో లాగ పాసుపుస్తకాల కోసం మండల ఆఫీసు చుట్టూ తిరగాల్సిన పనిలేదని , గ్రామంలోని స్వర్ణ గ్రామ కార్యాలయంలో గాని మన మిత్ర యాప్ లో గాని పెట్టుకోవచ్చని చెప్పారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో బాగంగా, రెవెన్యూ క్లినిక్ ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు.

రైతులకి సకాలంలో ఎరువులు,పురుగు మందులు : వ్యవసాయానికి తోడ్పాటుగా మండలానికి రెండు డ్రోన్లు ఇస్తున్నామన్నారు. అవసరం అయితే వెలుగు, వ్యవసాయశాఖ ద్వారా అదనంగా డ్రోన్లు ఇస్తామన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వద్వేయమన్నారు.త్వరలో దివ్యాంగులకి బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని మంత్రి తెలిపారు.డిసెంబర్ 3 వ తేదీన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నాడు దివ్యాంగులకి ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడానికి కేబినెట్ లో ఆమోదం చేశారన్నారు. ఈనాం భూముల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం మంత్రి వర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసిందన్నారు. సూపర్ సిక్స్ లో బాగంగా స్త్రీ శక్తి పథకం కింద మహిళలకి ఉచిత బస్సు సౌకర్యం, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు సంవత్సరానికి 20 వేల రూపాయలు, తల్లికి వందనం పథకం కింద ఎంత మంది ఉంటే అంత మందికి తల్లుల ఖాతాలలో 13 వేల రూపాయలు జమ,దీపం–2 ద్వారా సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు, వంటి పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. కులం,మతం , ప్రాంతం లేకుండా అర్హతే ప్రమాణంగా ప్రతి ఒక్కరికీ అబివృద్ధి ,సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కొండేపి నియోజకవర్గం కి 603పాసు పుస్తకాలు వచ్చాయన్నారు. మారి టైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ, గత ప్రభుత్వం ప్రజలకు సంబంధించిన భూముల హక్కు పత్రాల మీద తన ఫోటోలు వేసుకుని కోట్ల రూపాయలు డబ్బులు వృథా చేసిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అవినీతి,అక్రమాలకు తావులేకుండా పరిపాలన సాగిస్తుందన్నారు. కొండపి నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను ,మంత్రి గారు ఎంతో కష్టపడుతున్నామని చెప్పారు. మంత్రి గారు ప్రత్యేక చొరవతో సంగమేశ్వరం ప్రాజెక్టుకి 165 కోట్ల రూపాయలు నిధులు తీసుకువచ్చిన మంత్రి గారికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు . ఈ ప్రాజెక్టు రావటం ద్వారా 10 వేల ఎకరాలకు నీరు అందుతుందని ఇదొక చరిత్ర అన్నారు.60 కోట్ల తో పంచాయతీరాజ్, అర్?బి రోడ్లు వేశామన్నారు.కొండపి నియోజకవర్గాన్ని హార్టికల్చర్ హబ్ గా చేస్తాననని ముఖ్యమంత్రి గారు మాట ఇచ్చారన్నారు. పాకాల గ్రామంలో బీచ్ ఫెస్టివల్ నిర్వహించడం ద్వారా రాష్ట్ర స్థాయిలో పాకాల బీచ్ తెలిసిందని ,ఈ బీచ్ ను పర్యాటక ప్రాంతం గా అబివృద్ధి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ లక్ష్మీ ప్రసన్న,జరుగుమల్లి తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఎం.పి.డి.ఓ రమణ మూర్తి ఆదితర అధికారులు పాల్గొన్నారు.

# నేడు తిరుమల శ్రీవారి ఆలయం మూసివేత

- ఆర్జితసేవలు, వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు
- తిరుమల,తిరుపతి ఆలయాలు తాత్కాలిక మూసివేత
- గ్రహణ వేళ 10 గంటల విరామం
- భక్తులకు టీటీడీ కీలక సూచనలు



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి చంద్రగ్రహణం సందర్భంగా మార్చి 3వ తేదీ మంగళవారం తిరుమల,తిరుపతి ప్రాంతంలోని టీటీడీ ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. గ్రహణ సమయానికి అనుగుణంగా ఆలయాలను తాత్కాలికంగా మూసివేసి, అనంతరం శుద్ధి కార్యక్రమాలు పూర్తి చేసిన తర్వాతే భక్తులకు దర్శనం కల్పించనున్నారు. మధ్యాహ్నం 3.20 గంటలకు ప్రారంభమై సాయంత్రం 6.47 గంటల వరకు చంద్రగ్రహణం ఉండనుండగా, ఆనవాయితీ ప్రకారం గ్రహణానికి ఆరు గంటల ముందే ఉదయం 9 గంటలకు ఆలయ తలుపులు మూసివేస్తారు. రాత్రి 7.30 గంటలకు తిరిగి తలుపులు తెరిచి శుద్ధి, పుణ్యాహవచనం తదితర కైంకర్యాలు నిర్వహించిన అనంతరం భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం, శ్రీ సూర్యనా రాయణస్వామి ఆలయం, శ్రీ శ్రీనివాస ఆలయాలను ఉదయం 9 గంటలకు మూసివేస్తారు. రాత్రి 7.30 గంటలకు తలుపులు తెరుస్తారు. శుద్ధి, పుణ్యాహవచనం ఇతర కైంకర్యాల అనంతరం సర్వదర్శనానికి అనుమతిస్తారు. రాత్రి 9 గంటల తర్వాతే సర్వదర్శనానికి అనుమతి తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామి వారి ఆలయాన్ని ఉదయం 9 గంటలకు మూసివేస్తారు. రాత్రి 7.30 తెరిచి, శుద్ధి, పుణ్యాహవచనం ఇతర కైంకర్యాల అనంతరం రాత్రి 9 గంటలకు సర్వదర్శనానికి అనుమతిస్తారు.శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయం, తిరుపతిలోని శ్రీకోదండరామస్వామివారి ఆలయం, అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయాలను ఉదయం 9 గంటలకు మూసివేస్తారు. రాత్రి 7.30 గంటలకు ఆలయం తలుపులు తెరిచి శుద్ధి, పుణ్యాహవచనం నిర్వహిస్తారు. అనంతరం భక్తులకు సర్వదర్శనం కల్పిస్తారు.

రాత్రి 7.30 గంటలకు తెరవనున్న టెంపుల్

నారాయణవనంలోని శ్రీ కల్యాణవేంకటేశ్వరస్వామి, కార్వేటినగరంలోని శ్రీ వేణుగోపాలస్వామి, నాగలాపురంలోని శ్రీ వేదనారాయణ స్వామి, బుగ్గలోని శ్రీ అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి, సత్రవాడలోని శ్రీ కరివరదరాజస్వామి ఆలయం, నగరిలోని శ్రీ కరియమాణిక్యస్వామి ఆలయాలను ఉదయం 9 గంటలకు మూసివేసి, రాత్రి 7:30 గంటలకు తెరుస్తారు. ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం తదితర సేవల అనంతరం భక్తులకు సర్వదర్శనం కల్పిస్తారు. తరిగొండలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి ఆలయం, వాయల్పాడులోని శ్రీ పట్టాభిరామస్వామి ఆలయం, కోసువారిపల్లిలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయాలను ఉదయం 9 గంటలకు మూసివేసే రాత్రి 7:30 గంటలకు ఆలయం తలుపులు తెరిచి శుద్ధి అనంతరం భక్తులకు దర్శనం కల్పిస్తారు.

ఆర్జితసేవలు, వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు : చంద్రగ్రహణం కారణంగా మార్చి 3వ తేదీ ఉదయం 9 నుండి సాయంత్రం 7.30 గంటల వరకు తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయాన్ని సుమారు 10.30 గంటల పాటు మూసివేయనున్నారు. ఈ మేరకు టీటీడీ ఓ ప్రకటనలో తెలిపింది. మార్చి 3వ తేదీ సాయంత్రం 3.20 గంటలకు చంద్రగ్రహణం ప్రారంభమై 6.47 గంటలకు పూర్తవుతుంది. సాధారణంగా గ్రహణ సమయానికి 6 గంటల ముందుగా ఆలయం తలుపులు మూసివేయడం ఆనవాయితీ. సాయంత్రం 7.30 గంటలకు ఆలయ తలుపులు తెరిచి శుద్ధి, పుణ్యాహవచనం నిర్వహిస్తారు. అనంతరం శ్రీవారి దర్శనం భక్తులకు 8.30గం నుండి పునః ప్రారంభవుతుంది. చంద్రగ్రహణం కారణంగా మార్చి 3వ తేదీ మంగళవారం అష్టదళ పాద పద్మారాధన సేవను, కళ్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది. వీటితో పాటు ఆరోజున వీఐపీ బ్రేక్ దర్శనాలు, శ్రీవాణి దర్శనాలు, రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం, చంటి పిల్లల తల్లిదండ్రులు, వృద్ధులు, దివ్యాంగులు, దాతలు, ఎన్ఆర్ఐ దర్శనాలను కూడా రద్దు చేయడం జరిగింది. శ్రీవారి భక్తులు ఈ విషయాలను గమనించి తమ తిరుమల యాత్ర ప్రణాళికను రూపొందించుకోవాల్సిందిగా టీటీడీ కోరింది.

## బాధ్యతలు స్వీకరించిన కె.విజయానంద్



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి సియంఓ ఎక్స్ అఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కె.విజయానంద్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఫిబ్రవరి 28న సిఎస్ గా పదవీ విరమణ చేసిన విజయానంద్ ను ప్రభుత్వం ముఖ్యమంత్రి వర్యుల ఎక్స్ అఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించడంతో సోమవారం రాష్ట్ర సచివాలయం మొదటి భవనంలో ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు.విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం మరియు టిటిడి వేద పండితుల ఆశీర్వచనాల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు అనంతరం ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా పలువురు ఉన్నతాధికారులు,ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తదితరులు విజయానంద్ కు పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాజధాని పనుల్లో జాప్యం సహించం



- కాంట్రాక్టర్లపై మంత్రి నారాయణ ఫైర్
- పని చేయలేకపోతే తప్పుకోండి అంటూ హెచ్చరిక
- 4,026 గృహాల నిర్మాణం వేగవంతం చేయాలని ఆదేశం
- మూడేళ్లలో పరిపాలన భవనాల పూర్తి లక్ష్యం

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి అమరావతి రాజధాని నిర్మాణ పనుల్లో ఆలస్యం జరుగుతుండటం పై పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని ప్రాంతంలో పర్యటించిన ఆయన నేలపాడులో నిర్మిస్తున్న గెజిటెడ్ అధికారుల క్వార్టర్స్, గ్రూపు–డి ఉద్యోగుల నివాస గృహాలతో పాటు ఇతర నిర్మాణాలను పరిశీలించారు. లక్ష్యాన్ని నిర్దేశించుకున్నప్పుడు అందుకు తగ్గట్టుగా పని చేయాలని కాంట్రాక్టు సంస్థలకు స్పష్టం చేశారు. పని చేయలేకపోతే తప్పుకోవాలని నిర్మాణ సంస్థ ప్రతినిధులపై అసహనం వ్యక్తం చేసిన మంత్రి, షాపూర్‌జీ పల్లోంజీ కన్స్ట్రక్షన్ సంస్థకు చెందిన ఇద్దరు ప్రతినిధులను పంపించేయాలని ఆదేశించారు. పనుల ఆలస్యంపై సంస్థ యాజమాన్యం ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరణ ఇవ్వాలని సూచించారు. పనుల్లో నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.రాజధాని ప్రాంతంలో ఉద్యోగులకు నిర్మిస్తున్న మొత్తం 4,026 గృహాలు వివిధ దశల్లో ఉన్నాయని మంత్రి తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టామని, గత మూడు నెలల్లో పనులు వేగం పుంజుకున్నాయని పేర్కొన్నారు. రహదారుల పనులను మూడు నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు.

ఈసారి వర్షాకాలంలో ఇబ్బందులు లేకుండా భూగర్భ పనులను ముందుగానే పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. రాబోయే మూడు సంవత్సరాల్లో పరిపాలనకు సంబంధించిన ప్రధాన భవనాలను అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి నారాయణ వెల్లడించారు.

కాంట్రాక్టర్లపై మంత్రి అసహనం : అంతేకాకుండా షాపూర్ జీ పల్లోంజీ కన్స్ట్రక్షన్ నిర్మాణ సంస్థకు చెందిన ఇద్దరు ప్రతినిధులను పంపించేయాలని మంత్రి నారాయణ ఆదేశించారు. సంస్థ యాజమాన్యం సీఎం చంద్రబాబుకు పనుల ఆలస్యంపై సంజాయిషీ ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. లక్ష్యాన్ని నిర్దేశించుకున్నప్పుడు అందుకు తగ్గట్టు నిర్మాణ సంస్థలు పని చేయాలని తెలిపారు. అలా పనులు చేయకుంటే ప్రభుత్వపరంగా గట్టిగా అడిగి తీరుతామని వివరించారు.

రాజధాని నిర్మాణ పనుల్లో వేగం : గత 3 నెలలో రాజధానిలో నిర్మాణం పనులు వేగం పుంజుకున్నాయని మంత్రి నారాయణ తెలిపారు. ఆదివారం ఏపీ రాజధాని అమరావతిలో ఏపీ జ్యుడీషియల్ అకాడమీ కార్యాలయ నిర్మాణ పనులకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చేతులమీదుగా శంకుస్థాపన జరిగింది. ప్రస్తుతం హైకోర్టుకు సమీపంలో నిర్మించనున్న ఏపీ హైకోర్టు అతిథి గృహం, క్లబ్ భవనాల నిర్మాణాలకు సైతం శంకుస్థాపన చేశారు.

## రేపు చంద్రబాబు,
# పవన్ కల్యాణ్ కీలక భేటీ..

- వరుస ఘటనలపై ప్రత్యేక చర్చకు అవకాశం
- పాలనాపరమైన అంశాలపై చర్చించేందుకు వేదిక కానున్న సమావేశం

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో నేడు (మంగళవారం) జరగనున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ల భేటీ అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న వరుస అవాంఛనీయ ఘటనలు, పాలనాపరమైన అంశాలపై చర్చించేందుకు ఈ సమావేశం వేదిక కానుంది. రాష్ట్రంలో శాంతిభద్రతలు మరియు ప్రజారోగ్యానికి సంబంధించి తలెత్తిన కొన్ని అంశాలు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నాయి.. దీంతో, ఈ సమావేశానికి ప్రాధాన్యత ఏర్పడింది.

వేట్లపాలెం పేలుడు: కాకినాడ జిల్లా వేట్లపాలెంలోని బాణసంచా కేంద్రంలో జరిగిన పేలుడు ఘటనను ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుంది. ఈ ప్రమాదానికి కారణాలు, బాధితులకు అందుతున్న సహాయం మరియు భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా తీసుకోవాల్సిన కఠిన చర్యలపై ఇరువురు నేతలు చర్చించనున్నారు.


అతిసార మరియు కల్తీ పాలు: రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో అతిసార వ్యాప్తి, అలాగే కల్తీ పాల నియంత్రణపై తీసుకోవాల్సిన చర్యలపై క్షేత్రస్థాయి నివేదికలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పరిశీలించనున్నారు. టీటీడీ అంశంపై ప్రత్యేక చర్చ: తిరుమల తిరుపతి దేవస్థానం () చుట్టూ తిరుగుతున్న తాజా పరిణామాలు ఈ భేటీలో ప్రధాన అజెండాగా ఉండనున్నాయి. లడ్డూ కల్తీ మరియు వన్ మెన్ కమిటీపై చర్చించనున్నారు.. గతంలో సంచలనం సృష్టించిన లడ్డూ కల్తీ వ్యవహారం మరియు దానిపై విచారణ జరుపుతున్న వన్ మెన్ కమిటీ పురోగతిని వారు సమీక్షించనున్నారు.

నామినేటెడ్ పోస్టుల భర్తీ: కూటమి ప్రభుత్వంలో కీలకమైన నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియపై కూడా ఈ భేటీలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. రెండో విడతలో భర్తీ చేయాల్సిన పోస్టులు, పార్టీల వారీగా కేటాయింపులపై ఇరువురు నేతలు ఒక నిర్ణయానికి వచ్చే అవకాశం ఉందని సమాచారం. అయితే, ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసే అంశాలను సమర్థంగా తిప్పికొట్టడంతో పాటు, కూటమి పక్షాల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడం ఈ భేటీ ప్రధాన ఉద్దేశ్యంగా తెలుస్తోంది.



## సమర్థ పాలనకు అన్ని
# శాఖల్లోనూ ఏఐ వినియోగం

- డ్రోన్, సీసీ టీవీ, శాటిలైట్ డేటా సమీకృతం చేసే మెకానిజం
- వేసవి దృష్ట్యా ఆర్టీసీ బస్టేషన్లలో తాగునీటిపై శ్రద్ధ పెట్టండి
- ఆర్టీజీఎస్, పబ్లిక్ పర్సెప్షన్‌పై సమీక్షలో సీఎం చంద్రబాబు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి అన్ని ప్రభుత్వ శాఖల్లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వినియోగించుకోవడం ద్వారా పాలనలో సమర్థత మరింత పెంచుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ఆర్టీజీఎస్, పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్‌పై క్యాంపు కార్యాలయంలో అధికారులతో సోమవారం సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... వివిధ అంశాలపై చర్చించారు. డ్రోన్, సీసీ టీవీ కెమేరాలు, శాటిలైట్ సమాచారాన్ని సమీకృతం చేసి... వినియోగించుకునేలా ఒక మెకానిజం తీసుకురావాలని అధికారులకు ముఖ్యమంత్రి చెప్పారు. ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు, పనితీరు మెరుగు పరుచుకునేందుకు అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న ప్రమాదాలు, సంఘటనలపై అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు జాగ్రత చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బాణసంచా తయారీ కేంద్రాల్లో పేలుడు ఘటనలు పునరావృతం కాకుండా రక్షణ చర్యలపై తమిళనాడులోని శివకాశీకి వెళ్లి అధ్యయనం చేయాలని సీఎం స్పష్టం చేశారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ బస్ స్టేషన్లలో తాగునీటికి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. బస్ స్టేషన్‌కు వచ్చిన దగ్గర నుంచి గమ్యస్థానం చేరే వరకు ప్రయాణం సౌకర్యవంతంగా జరిగేలా పరిస్థితులు ఉండాలన్నారు. అటు పెన్షన్ల పంపిణీలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా అట్టడుగు స్థానంలో ఉన్న స్వర్ణ గ్రామాలు, స్వర్ణ వార్డులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అలాగే, ప్రభుత్వం దగ్గరున్న సమాచారం కాకుండా, అదనపు సమాచారం కోసం మాత్రమే ఇకపై సర్వేలు జరపాలి తప్ప, పదేపదే ఒకేరకమైన సమాచారం కోసం ప్రజలను, ప్రభుత్వ సిబ్బందిని ఇబ్బంది పెట్టవద్దని అధికారులకు ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. మరోవైపు రాష్ట్రంలో వాట్సప్ మనమిత్ర సేవలను మరింత విస్తృతం చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వాట్సప్ సేవల సంఖ్యను 953కి పెంచినట్టు తెలిపారు. అయితే వీటన్నింటినీ సులభంగా వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సీఎం చెప్పారు.

## గల్ఫ్‌లో చిక్కుకున్న
# తెలుగువారికి అండగా ప్రభుత్వం

- ఇజ్రాయిల్-ఇరాన్ యుద్ధ వాతావరణం నేపథ్యంలో అప్రమత్తం
- ఏపీ ఎన్నార్టీఎస్ 24/7 హెల్ప్‌లైన్ ఏర్పాటు
- కోఆర్డినేటర్ల ద్వారా తాత్కాలిక వసతి, భద్రత చర్యలు
- రాష్ట్ర ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి ఇజ్రాయిల్–ఇరాన్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితుల ప్రభావంతో గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న తెలుగువారిని క్షేమంగా రాష్ట్రానికి తీసుకురావడానికి చర్యలు ప్రారంభించినట్లు ఏపీ రాష్ట్ర ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వెల్లడించారు. కొన్ని విమానాశ్రయాల్లో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో పరిస్థితిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.

కోఆర్డినేటర్ల అప్రమత్తత : ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ (ఏపీఎన్నార్టీఎస్) ద్వారా గల్ఫ్ దేశాల్లో ఉన్న కోఆర్డినేటర్లను అప్రమత్తం చేసి, స్థానిక తెలుగు కుటుంబాల సహకారంతో తాత్కాలిక వసతి, భద్రత, ఆహార వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టామని మంత్రి వివరించారు. అధికారులు నిరంతరం మానిటరింగ్ చేస్తూ, అవసరమైన సహాయం అందించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

అత్యవసర హెల్ప్‌లైన్‌లు : ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రవాసాంధ్రులు ఏపీ ఎన్నార్టీఎస్ 24/7 హెల్ప్‌లైన్ 0863-2340678, వాట్సాప్ నంబర్ 85000 27678 లేదా .


ద్వారా సంప్రదించాలని సూచించారు. స్థానిక భారత రాయబార కార్యాలయాల సేవలను కూడా వినియోగించుకోవాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సమాచారమివ్వాలని మంత్రి సూచించారు.

కోనసీమలో ఆందోళన : ఇజ్రాయిల్–ఇరాన్ యుద్ధ ప్రభావంతో కోనసీమ జిల్లాలో ఆందోళన నెలకొంది. గల్ఫ్ దేశాల్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి సుమారు రెండు లక్షల మంది ఉపాధి పొందుతున్నారు. ముఖ్యంగా సఖినేటిపల్లి, మలికిపురం, రాజోలు, అల్లవరం, ఉప్పలగుప్తం, కమలాపురం ప్రాంతాల వాసులు అధికంగా ఉన్నారు. అక్కడి పరిస్థితుల నేపథ్యంలో కుటుంబసభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రవాసాంధ్రుల భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి భరోసా ఇచ్చారు.


# ఇంద్రకీలాద్రి అభివృద్ధికి ప్రణాళికలు

## ఏపీఐటీసీఓ బృందం పరిశీలన

- ఆలయ ఆధ్యాత్మికత కాపాడుతూ ఆధునిక సౌకర్యాల కల్పన
- ఎంపీ కేశినేని శివనాథ్ కీలక పాత్ర



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఇంద్రకీలాద్రి పై మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగవంతం చేసేందుకు ఏపీఐటీసీ నిపుణుల బృందం సోమవారం రంగంలోకి దిగింది. మధ్యాహ్నం విజయవాడ ఎంపీ కేశినేని శివనాద్ సూచనల మేరకు, మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ మెహ్రా నేతృత్వంలోని ఈ బృందం ఆలయ అధికారులతో కీలక చర్చలు జరిపింది. ప్రతిపాదిత నూతన క్యూ లైన్ కాంప్లెక్స్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ భవనానికి సంబంధించి సమగ్ర ప్రాజెక్టు నివేదిక తయారీపై ఈఓ శ్రీ శీనానాయక్, చైర్మన్ బి. రాధాకృష్ణతో చర్చించింది. అన్నదానం కాంప్లెక్స్ , సెల్లార్ స్పేస్ వినియోగంపై బృందం పలు సూచనలు చేసింది. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, వారి సౌకర్యాలను మెరుగుపరచడానికి ప్రణాళికలు రూపొందుతున్నాయి. ఐదు దశాబ్దాల అనుభవం ఉన్న ప్రభుత్వ రంగ సంస్థ సేవలను ఆలయ అభివృద్ధికి వినియోగించుకునేలా చేయడంలో ఎంపీ కేశినేని కీలక పాత్ర పోషించారని బృందం పేర్కొన్నారు. ఆలయ ఆధ్యాత్మికత దెబ్బతినకుండా, భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా ఆధునిక హంగులతో మార్పులు చేయడానికి ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రమాదేవి, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.







## అద్దంకి రహదారుల అభివృద్ధికి రూ.6.05 కోట్లు

**మంత్రి గొట్టిపాటి రవి కుమార్ చొరవతో 11 పనులకు అనుమతి**



సూర్యప్రతినిధి, ఒంగోలు అద్దంకి నియోజకవర్గంలోని దెబ్బతిన్న రహదారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.6.05 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఈ విషయాన్ని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు. రహదారులు మరియు భవనాల శాఖ ద్వారా నియోజకవర్గంలోని మొత్తం 11 రహదారి అభివృద్ధి పనులకు పరిపాలనా అనుమతులు లభించాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, రహదారులు మరియు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి కి నియోజకవర్గ ప్రజల తరఫున మంత్రి గొట్టిపాటి కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. అద్దంకి అభివృద్ధి పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని స్పష్టం చేశారు.

మంజూరైన పనుల్లో ముప్పవరం బైపాస్ నిర్మాణానికి రూ.2.15 కోట్లు, మేదరమెట్ల–రాచపూడి రహదారి అభివృద్ధికి రూ.2.30 కోట్లు, ఇతర కీలక రహదారి పనులకు రూ.1.75 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.

ఈ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడి రైతులు, విద్యార్థులు, వ్యాపారులు ప్రత్యక్షంగా లాభపడతారని మంత్రి పేర్కొన్నారు. పనులను త్వరితగతిన ప్రారంభించి నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అద్దంకి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం సహకారం అందిస్తుందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు.

## పేద పిల్లలు ఐఏఎస్, ఐపీఎస్ కావాలి

- సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం
- పి 4 ద్వారా రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు సీఎం కృషి
- అంబేద్కర్ స్ఫూర్తితో కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి
- కృషి, పట్టుదల, సంకల్పం ఉంటే దేన్నయినా సాధించగలం
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



సూర్యప్రతినిధి,ఒంగోలు పేద పిల్లలు ఐఏఎస్, ఐపీఎస్ లు కావాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం నాడు టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో యూపీఎస్సి సివిల్స్ కి ప్రిపేర్ అయ్యే జిల్లాలోని ఎస్సీ అభ్యర్థులకు మంత్రి ఉచితంగా ట్యాబులు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా మంత్రి మాట్లాడుతూ.... గత వైసీపీ ప్రభుత్వం అంబేద్కర్ స్టడీ సర్కిల్ ని నిర్వీర్యం చేసింది. నేడు స్టడీ సర్కిల్ ద్వారా విజయవాడ, విశాఖ, తిరుపతి కేంద్రాలుగా సివిల్స్ కి ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ ఇస్తున్నాం. రెసిడెన్షియల్ సివిల్స్ శిక్షణకు అర్హత సాధించలేని అభ్యర్థులకు ఉచితంగా ఆన్ లైన్ శిక్షణ ఇస్తున్నాం. పేద పిల్లలు ఐఏఎస్, ఐపీఎస్ లు కావాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు అందిపుచ్చుకుని అంబేద్కర్ స్ఫూర్తితో కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి. కృషి, పట్టుదల, సంకల్పం ఉంటే దేన్నయినా సాధించగలం. పి 4 ద్వారా రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

## ఆంధ్రప్రదేశ్ తెలుగు పదమా.? కాదా.?



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఎటు వైపు నుండి ఎటు వైపుకి తిరుగుతున్నాయి.? ఒక్క ప్రకటన ఎన్ని వివాదాలను సృష్టించగలదు.? ఒకరి సొంత అభిప్రాయం ఎన్ని రాజకీయ చర్చలకు దారి తీయగలదు.? అనే ప్రశ్నలకు ఏపీ రాజకీయాలు ప్రత్యక్ష ఉదాహరణలుగా నిలుస్తున్నాయి. తిరుమల లడ్డు వివాదం ఎన్ని రాజకీయ రంగులు పూసుకుందో.? ఇప్పటికి పూసుకుంటుందో అందరు చూస్తూనే ఉన్నారు. అలాగే అంబటి నోటి నుంచి వచ్చిన ఒక్క అనుచిత వ్యాఖ్య ఎంతటి రాజకీయ వివాదానికి తెరతీసిందో కూడా అందరు గమనిస్తూనే ఉన్నారు. ఇక తాజాగా ప్రముఖ ప్రవచన కర్త గరికపాటి నరసింహారావు పంచుకున్న ఒక్క అభిప్రాయం రాష్ట్రంలో రాజకీయ చర్చకు దారితీసింది. తాజాగా కేరళ రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్ధన మేరకు కేంద్ర ప్రభుత్వం కేరళ రాష్ట్ర పేరుని కేరళంగా మారుస్తూ ఒక ప్రకటన చేసింది. ఇప్పుడు ఇదే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పేరు మీద చర్చకు దారి తీసింది. ప్రముఖ ఆధ్యాతిక వేత్త, ప్రవచన కర్త గరికపాటి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పేరుని కూడా తెలుగు నాడుగా మార్చాలంటూ డిమాండ్ చేసారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ సైతం ఏపీని తెలుగు నాడుగా మార్చేందుకు ప్రయత్నించారని, కానీ ఫలితం లేకుండా పోయిందన్నారు. కానీ ఇప్పుడు కేంద్రం కేరళంగా కేరళ పేరు మార్చడంతో ఆంధ్రప్రదేశ్ పేరును కూడా తెలుగునాడుగా మార్చేందుకు ఏపీ ప్రభుత్వం కేంద్రం పై ఒత్తిడి తేవాలని, అసలు ఆంధ్రప్రదేశ్ అనేది తెలుగు పేరు కాదని, తమిళనాడు తరహాలో ఏపీకి తెలుగునాడు సరిగ్గా సరిపోతుందంటూ తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టినట్టు చెప్పారు. అయితే మరో ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త భువనేశ్వరి పీఠం అధిపతి కమలానంద భారతి గరికపాటి అభిప్రాయాన్ని వ్యతిరేకిస్తూ మరోప్రకటన చేసారు. అసలు గరికపాటి తెలంగాణలో ఉంటూ ఆంధ్రప్రదేశ్ పేరు గురించి మాట్లాడడం వింతగా ఉందని, ప్రతి విషయాన్ని ఎదో ఒక వివాదంగా మలిచేందుకు ప్రయత్నిస్తున్నారంటూ మండిపడ్డారు. పురాతన కాలం నుండి కూడా ఆంధ్రా అనే పదానికి చారిత్రక చరిత్ర ప్రాశస్త్యం ఉందని, అడిగేవారు లేరు కాదని కొందరు మేధావులని చెప్పుకునే వారు పేరు తో ఇటువంటి ప్రాంతీయవాదాన్ని రెచ్చకొడుతున్నారంటూ కమలానంద భారతి గరికపాటి వ్యాఖ్యల పై తన అసహనాన్ని తెలియచేసారు.

# సృజనాత్మక బోధనకు మంత్రి ప్రశంసలు

- వినూత్న బోధనలో ఆ టీచర్ ఆదర్శంగా నిలిచారు
- శ్రీకాకుళం టీచర్‌కు లోకేశ్ అభినందనలు
- బొమ్మలు, షార్ట్ ఫిల్మ్స్, వర్కింగ్ మోడల్స్‌తో పాఠాలు బోధిస్తూ
- విద్యార్థుల్లో ఆసక్తి పెంచుతున్న వినూత్న విధానం...
- కూర్మాన అరుణకుమారిని ప్రత్యేకంగా ప్రశంసించిన మంత్రి లోకేష్

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఉపాధ్యాయిని మంత్రి నారా లోకేశ్ అభినందించారు. ఆధునిక విద్యా విధానంలో మార్పులు తెస్తూ, విద్యార్థులకు పాఠాలు సులభంగా అర్థమయ్యేలా ఆమె చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. సృజనాత్మక విద్యా బోధనతో విద్యార్థుల్లో ఆసక్తిని పెంచుతున్న శ్రీకాకుళం జిల్లా టీచర్ కూర్మాన అరుణకుమారిని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్ ప్రత్యేకంగా అభినందించారు. జి.సిగడాం మండలం పున్నాం పంచాయతీ బూటుపేట ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయినిగా పనిచేస్తున్న అరుణకుమారి వినూత్న పద్ధతులతో పాఠాలను బోధిస్తున్నారని కొనియాడారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా మంత్రి నారా లోకేశ్ ట్వీట్ పెట్టారు. అరుణకుమారి టీచర్ సంప్రదాయ బోధనకు భిన్నంగా సృజనాత్మక పద్ధతులను అనుసరిస్తున్నారని మెచ్చుకున్నారు. పాఠ్యాంశాలను కేవలం పుస్తకాలతో మాత్రమే కాకుండా విద్యార్థులకు అర్థమయ్యేలా బొమ్మలు రూపొందించడం, పాఠాలకు సంబంధించిన షార్ట్ ఫిల్మ్స్ తయారు చేయడం, వర్కింగ్ మోడల్స్ ద్వారా ప్రాక్టికల్ అవగాహన కల్పించడం, పిల్లలతో ప్రత్యక్ష కార్యకలాపాలు చేయించడం వంటి పద్ధతులను అమలు చేస్తున్నారని ప్రశంసించారు.

విద్యార్థుల్లో ఆసక్తి.. ఈ విధానం వల్ల విద్యార్థులు సులభంగా పాఠాలను అర్థం చేసుకుంటున్నారని మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. ముఖ్యంగా చిన్న తరగతుల పిల్లల్లో నేర్చుకునే ఆసక్తి పెరుగుతోందని చెప్పుకొచ్చారు. గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రామ్, రాష్ట్ర, జాతీయ స్థాయి విద్యా శిక్షణల్లో కేఆర్పీగా, మాడ్యూల్ రచయితగా, ఈ–కంటెంట్ సృష్టికర్తగా అరుణ కుమారి టీచర్ ఎనలేని కృషి చేస్తున్నారని ప్రశంసించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఆధునిక, సృజనాత్మక బోధన సాధ్యమేనని ఈ టీచర్ నిరూపించారని తెలిపారు. పరిమిత వనరులతో కూడా నాణ్యమైన విద్య అందించవచ్చని ఆమె చూపించారన్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచడం, పాఠశాలపై ఆసక్తి కల్పించడం, సృజనాత్మక ఆలోచనలను పెంపొందించడం ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నారని కొనియాడారు. అరుణకుమారి టీచర్ గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రామ్‌లో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు.


విద్యార్థుల్లో నైపుణ్యాలు మెరుగు..వినూత్న డిజిటల్ బోధన చేస్తూ బాధ్యతలను విజయవంతంగా నిర్వహిస్తున్నారని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. టీచర్ కృషి వల్ల విద్యార్థుల్లో ప్రాథమికంగా చదవడం, రాయడం, గణిత నైపుణ్యాలు మెరుగుపడుతున్నాయని వివరించారు. ఆమె రాష్ట్రానికి స్ఫూర్తిగా ఉన్నారని పేర్కొన్నారు. ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ లక్ష్యాన్ని సాధించడంలో ఇలాంటి టీచర్లు



కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. టీచర్ సృజనాత్మక బోధన విధానం ఇతర ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. తమ ప్రభుత్వం విద్యారంగంలో నాణ్యత పెంపు కోసం పలు సంస్కరణలు చేపడుతోందని వెల్లడించారు. ఈ నేపథ్యంలో అరుణకుమారి వంటి ఉపాధ్యాయులు విద్యా వ్యవస్థకు బలంగా నిలుస్తున్నారని మెచ్చుకున్నారు. అరుణకుమారి లాంటి టీచర్ల వల్ల ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెరుగుతోందని చెప్పుకొచ్చారు. విద్యార్థుల హాజరు పెరుగుతోందని, నేర్చుకునే సామర్థ్యం మెరుగుపడుతోందని, ప్రభుత్వ విద్యా లక్ష్యాలు సాధ్యమవుతున్నాయని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

# ఏపీలో రైతులకు ఊరట

**పెండింగ్ విద్యుత్ కనెక్షన్ దరఖాస్తులకు గ్రీన్‌సిగ్నల్, కీలక ప్రకటన**




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులకు తీపికబురు చెప్పింది.. మొత్తం 46,113 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేసింది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల కోసం నిరీక్షిస్తున్న రైతులకు ఊరట దక్కింది. ఈ నెలాఖరులోగా పెండింగ్‌లో ఉన్న ఈ 46,113 కనెక్షన్లకు అనుమతులివ్వాలని నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా 46,113మంది రైతులు మూడు డిస్కంల పరిధిలో కొత్త కనెక్షన్ల కోసం దరఖాస్తు చేశారు. అయితే డిస్కంలు దగ్గర ఈ కొత్త కనెక్షన్లకు అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలు, ఇతర సామాగ్రి లేకపోవడంతో దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టారు. ఈ కొత్త కనెక్షన్లకు అవసరమైన ఆయా సామాగ్రి కోసం సుమారు రూ.250 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు.గత ప్రభుత్వ హయాం నుంచి కూటమి ప్రభుత్వం వచ్చేసమయానికి దాదాపు 50వేల కొత్త విద్యుత్ కనెక్షన్ల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఆ 50వేలు కూడా కలిపి డిస్కంలు దాదాపు 1.12 లక్షల కొత్త కనెక్షన్లు ఇచ్చాయి. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల సంఖ్య 22.30 లక్షలకు చేరింది. 2025 జనవరి నుంచి డిస్కంల పరిధిలో అందిన దరఖాస్తులు ఇప్పటికి పెండింగ్‌లో ఉన్నాయి. వాస్తవానికి రైతుల నుంచి దరఖాస్తు వచ్చిన రోజు నుంచి రెండు నెలల్లో కనెక్షన్ ఇవ్వాల్సి ఉంటుంది. అయితే ఏఈల కొరత కూడా ఇబ్బందిగా మారింది. డిస్కంల దగ్గర పెండింగ్ కనెక్షన్లకు 25 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్లు కనీసం మరో 10వేల వరకు అవసరం అని చెబుతున్నారు. అయితే ఈపీడీసీఎల్‌లో 7,382, సీపీడీసీఎల్‌లో 266, ఎస్పీడీసీఎల్‌లో 88 25 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్లు మాత్రమే ఉన్నాయి అంటున్నారు.రెండు నెలల్లో పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను అందుబాటులోకి తేవాలని డిస్కంలను ఆదేశించామని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. డిస్కంల దగ్గర అవసరమైన సామాగ్రిని విద్యుత్ సంస్థలు సమకూర్చుకుంటున్నాయి అన్నారు. ఈ మేరకు అవసరమైన సామాగ్రిని ముందుగా వాటికి అంచనాలు తయారుచేసి, మంజూరుకు సిద్ధం చేసేలా చర్యలు తీసుకుంటాము అన్నారు విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్.

## శివకాశీ వెళ్లి స్టడీ చేయండి

**బాణసంచా పేలుడు ఘటన పై అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం**



అమరావతి: బాణసంచా పేలుడు ఘటనలు పునరావృతం కాకుండా.. తమిళనాడులోని శివకాశీ వెళ్లి స్టడీ చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఆర్టీజీఎస్, పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్‌పై సోమవారం ఆయన సమీక్ష నిర్వహించారు. వివిధ శాఖల సమర్థత పెరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. పింఛన్ల పంపిణీలో లోటుపాట్లు తలెత్తే గ్రామాలు, వార్డులపై దృష్టి పెట్టాలన్నారు. 'దీపం' సిలిండర్ల డెలివరీలో డబ్బులు వసూలు చేయకుండా చూడాలన్నారు. బస్టాండ్లలో సౌకర్యాలు, పొరుగు సేవలు మెరుగ్గా ఉండాలని సూచించారు. అన్ని బస్టాండ్లలోని శౌచాలయాలకు మరమ్మతులు చేయించాలని ఆదేశించారు.

## ఏపీ ఈఏపీసెట్ దరఖాస్తులకు గడువు పొడిగింపు




అమరావతి: ఇంజినీరింగ్, వ్యవసాయ, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఏపీఈఏపీసెట్ దరఖాస్తుల సమర్పణకు గడువు తేదీని పొడిగిస్తున్నట్లు కన్వీనర్ ఎన్.మోహన్‌రావు వెల్లడించారు. ఆలస్య రుసుము లేకుండా ఆన్‌లైన్‌లో మార్చి 17 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. అపరాధ రుసుము రూ.వెయ్యితో మార్చి 21, రూ.2వేలతో మార్చి 25, రూ.4వేలతో మార్చి 30, రూ.10వేలతో ఏప్రిల్ 3 వరకు అవకాశం కల్పించారు. దరఖాస్తుల తప్పుల సవరణకు ఏప్రిల్ 4–6 వరకు అవకాశం కల్పించారు.పరీక్షల నిర్వహణ తేదీల్లో ఎలాంటి మార్పులు ఉండబోవు. ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలు మే 12 నుంచి 15 వరకు, 18న నిర్వహిస్తారు. వ్యవసాయ, ఫార్మసీ పరీక్షలు మే 19, 20 తేదీల్లో ఉంటాయి. ప్రాథమిక 'కీ' మే 23న విడుదల చేసి, 25 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తారు. ఫలితాలు జూన్ 1న ప్రకటిస్తారు.

## రూ.5 కోట్ల విలువైన ఎర్రచందనం పట్టివేత..

తిరుపతి, మార్చి2: తిరుపతిలో సోమవారం తెల్లవారుజామున టాస్క్‌ఫోర్స్ పోలీసులు.. సుమారు రూ.5 కోట్ల విలువైన 195 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. 8 మంది అంతర్రాష్ట్ర ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్ట్ చేసి, 3 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. కొంత కాలంగా కర్ణాటక లోని మారుమూల ప్రాంతంలో కోళ్ల ఫారం మాటున స్మగ్లింగ్ చేస్తున్నాట్లు విచారణలో తేలింది.స్మగ్లర్లు భారీ ఎత్తున ఎర్రచందనాన్ని తరలించేందుకు సిద్ధమవుతున్నట్లు అధికారులకు పక్కా సమాచారం అందింది. పోలీసుల రాకను గమనించిన స్మగ్లర్లు.. పారిపోయే ప్రయత్నం చేయగా.. వెంబడించి పట్టుకున్నారు. స్మగ్లర్లను పట్టుకున్న బృందాన్ని ఎస్పీ సుబ్బరాయుడు అభినందించారు. స్మగ్లింగ్‌కు పాల్పడే వారిపై, తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

# అతిసార కట్టడికి పారిశుధ్య సమరం

- ఒక్కరోజే 112.5 టన్నుల వ్యర్థాల తొలగింపు..
- కాలువల్లో పూడికతీతకు 14 జేసీబీలు, 18 ట్రాక్టర్ల వినియోగం

శ్రీకాకుళం, మార్చి 2: నగరంలో వ్యాపిస్తున్న అతిసారాన్ని అరికట్టడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పారిశుధ్య నిర్వహణను ముమ్మరం చేసింది. జాయింట్ కలెక్టర్, నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్ స్వయంగా రంగంలోకి దిగి పనులను పరుగులు పెట్టిస్తున్నారు. సోమవారం తెల్లవారుజామున 5.30 గంటలకే రైతు బజార్ వద్దకు చేరుకున్న ఆయన, పారిశుధ్య కార్మికుల హాజరును తనిఖీ చేశారు. ప్రజారోగ్యం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న తరుణంలో ప్రతి అధికారి, సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు.నగరంలోని 48 వార్డు సచివాలయాల పరిధిలో మురుగు నీరు నిల్వ ఉండకుండా ఉండేందుకు భారీ యంత్రాలను రంగంలోకి దించారు. కాలువల్లో పూడికతీత కోసం 14 జేసీబీలు, 18 ట్రాక్టర్లను నియోగించారు. 60 ట్రిప్పుల ద్వారా మొత్తం 90 టన్నుల పూడిక (సిల్ట్), 22.5 టన్నుల చెత్తను కలిపి మొత్తం 112.5 టన్నుల వ్యర్థాలను నగర వెలుపలి డంప్ యార్డ్ కి తరలించారు. ఇప్పటికే ఒక్కో వార్డుకు ప్రత్యేక అధికారులను కేటాయించి, పారిశుధ్య పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.అరసవెల్లి, గొంటి వీధి, పుణ్యపు వీధి ప్రాంతాల్లో పర్యటించిన ఇన్చార్జి కమిషనర్, కాలువల్లో ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఖాళీ స్థలాల యజమానులు తమ స్థలాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, లేనిపక్షంలో నోటీసులు జారీ చేసి ఖాళీ స్థలాలకు పన్ను విధించాలని అధికారులకు




సూచించారు. వ్యాపార సంస్థల వద్ద తప్పనిసరిగా డస్ట్‌బిన్లు ఉండాలని, రోడ్లపై చెత్త వేస్తే భారీ జరిమానాలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే ఒక్కో వార్డుకు ప్రత్యేక అధికారులను కేటాయించి, పారిశుధ్య పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.అరసవెల్లి, గొంటి వీధి, పుణ్యపు వీధి ప్రాంతాల్లో పర్యటించిన ఇన్చార్జి కమిషనర్, కాలువల్లో ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చూడాలని నగర ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని అహ్మద్ ఖాన్ స్పష్టం చేశారు.

# మార్చిలోనే మండి మంటలు భయపెడుతున్న భానుడు !

- సాధారణం కంటే 2-6.5 అధిక ఉష్ణోగ్రతలు నమోదు
- రాయలసీమ, దక్షిణ కోస్తాలో వడగాల్పుల హెచ్చరిక
- ఉదయం 8 నుంచే వేడి గాలులు మధ్యాహ్నం 39 స్థిరంగా
- వృద్ధులు, చిన్నారులు అప్రమత్తంగా ఉండాలని వైద్యుల సూచన
- ఎల్‌నినో ప్రభావంతో ఖరీఫ్ సీజన్‌పై ఆందోళన
- ముందస్తు జాగ్రత్తలు రక్షణ లేకపోతే ఎండల ఎఫెక్ట్ తప్పదు !

అర్. శ్రీనివాస నాయక్, ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి వేసవి అధికారికంగా మొదలుకాకముందే భానుడు ఉగ్రరూపం దాల్చాడు. మార్చి తొలి వారంలోనే రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు 39 దాటుతుండటం ఆందోళన కలిగిస్తోంది. సాధారణ స్థాయిల కంటే 2 నుంచి 6.5 డిగ్రీల వరకు అధికంగా నమోదవుతున్న ఈ వేడి రాబోయే ఏప్రిల్, మే నెలల్లో మరింత తీవ్రరూపం దాల్చే సూచనలు కనిపిస్తున్నాయి. వడగాల్పుల ముప్పుతో ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.రాష్ట్రవ్యాప్తంగా ఎండల తీవ్రత వేగంగా పెరుగుతోంది. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరికల ప్రకారం దేశంలోని పలు ప్రాంతాల్లో సాధారణం కంటే 2 నుంచి 6.5 డిగ్రీల వరకు అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. అదే ధోరణి ఆంధ్రప్రదేశ్‌లోనూ స్పష్టంగా కనిపిస్తోంది. గత వారం వరకు 37–38 మధ్య నమోదైన ఉష్ణోగ్రతలు, గత మూడు రోజులుగా 39 వద్ద నిలకడగా కొనసాగుతున్నాయి. ఉదయం 8 గంటలకే వేడి గాలులు ప్రారంభమవుతుండగా, మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల వరకు భానుడి ప్రతాపం తారాస్థాయికి చేరుతోంది.

రాయలసీమలో ఎండల ఎఫెక్ట్ : రాయలసీమ జిల్లాల్లో పరిస్థితి మరింత తీవ్రమైంది. అనంతపురంలో ఇప్పటికే 36.6 గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. నంద్యాల జిల్లా నందవరంలో అత్యధిక స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కర్నూలు, కడప జిల్లాల్లో 33 నుంచి 36 వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.వ్యవసాయ పనులు కూడా ప్రభావితమవుతున్నాయి. నీటి కొరత ఉన్న మండలాల్లో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పశువులకు తాగునీటి సమస్య తలెత్తే ప్రమాదం ఉందని గ్రామీణ ప్రాంతాల్లో చర్చ జరుగుతోంది.

కోస్తాలో ఉక్కపోత కోస్తా ఆంధ్రలోనూ వేడి తీవ్రత తగ్గడం లేదు. నెల్లూరు, బాపట్ల, తిరుపతి, కాకినాడ, నరసాపురం, మచిలీపట్నం, కావలి ప్రాంతాల్లో సాధారణం కంటే 2–4 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయి. తేమ అధికంగా ఉండటంతో అనుభవించే వేడి మరింత ఎక్కువగా ఉందని ప్రజలు చెబుతున్నారు.


వడగాల్పుల ముప్పు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ(ఏపీఎస్‌డీఎంఏ) హెచ్చరికల ప్రకారం లోతట్టు ప్రాంతాల్లో అల్పపీడన ప్రభావం తగ్గిన తర్వాత వడగాల్పులు వీచే అవకాశం ఉంది. మార్చి మొదటి వారం నుంచే పలు మండలాల్లో తీవ్ర వడగాల్పులు నమోదయ్యే ప్రమాదం ఉందని అధికారులు సూచిస్తున్నారు.అకాల ఎండలు ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. డీహైడ్రేషన్, సన్‌స్ట్రోక్, అలసట, తలనొప్పి వంటి సమస్యలు పెరుగుతాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, గర్భిణీలు మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల మధ్య బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

మార్కెట్లో ఎండల వ్యాపారం : ఎండల తీవ్రత పెరగడంతో శీతల పానీయాల దుకాణాలు, కొబ్బరిబొండాల బండ్లు, నిమ్మరసం స్టాళ్లు అడుగడుగునా కనిపిస్తున్నాయి. అయితే కొంతమంది వ్యాపారులు అధిక ధరలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మినరల్ వాటర్‌కు డిమాండ్ పెరిగింది.

ఖరీఫ్‌పై ఎల్‌నినో ప్రభావం?

ప్రైవేట్ వాతావరణ సంస్థల అంచనాల ప్రకారం ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంది. రుతుపవనాలు బలహీనపడితే వర్షపాతం తగ్గే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఖరీఫ్ సీజన్‌లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైతే పంటల దిగుబడిపై తీవ్ర ప్రభావం ఉండొచ్చని హెచ్చరిస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ ముందస్తు చర్యలపై దృష్టి సారిస్తోంది.

ఆరోగ్య భద్రత ముఖ్యం : తీవ్రమైన ఎండల కారణంగా వృద్ధులు, చిన్నారులు, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఉన్నవారు బయట తిరగడం తగ్గించుకోవాలని ఐఎండీ సూచించింది. పెరిగే ఉష్ణోగ్రతలు ప్రజల ఆరోగ్యంపైనే కాకుండా నీటి వనరులు, విద్యుత్ డిమాండ్‌పైనా తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ప్రభుత్వ యంత్రాంగం, స్థానిక సంస్థలు నీటి ఎద్దడి తలెత్తకుండా, వడదెబ్బ మరణాలు సంభవించకుండా ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వాతావరణ శాఖ సూచించింది.మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల మధ్య బయటకు



వెళ్లకండి..తగినంత నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు తీసుకోండి.. తేలికపాటి, పలుచని దుస్తులు ధరించండి.. తల కప్పుకునే టోపీ లేదా గుడ్డ వాడండి.. చిన్నారులు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోండి మార్చిలోనే మండిపోతున్న ఈ ఎండలు ఏప్రిల్, మే నెలల్లో మరింత ఉగ్రరూపం దాల్చే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. వాతావరణ మార్పుల ప్రభావం స్పష్టమవుతున్న ఈ తరుణంలో ప్రజలు అప్రమత్తంగా ఉండడం తప్పనిసరి.


**GREATER VISAKHAPATNAM SMART CITY CORPORATION LIMITED (GVSCCL)**
**Ref. No: GVSCCL/Projects/397 (HH Bus Services)/2025-26; Dt: 02-03-2026**

**TENDER NOTICE**

GVSCCL desires to invite the Request for Proposal (RFP) for **"Selection of Private Vendor for Operation & Maintenance (O&M) of Electric Vehicle (EV) Charging Station on Revenue Sharing Model"** under the "HopOn HopOff Project" Visakhapatnam. The detailed tender documents can be downloaded from website of https://apeprocurement.gov.in/ from 02/03/2026 onwards.

**The last date for online submission of bids is 18/03/2026 up to 05:00 PM.**

**For more details contact:**
E-mail: visakhapatnamsmartcity@gvsccl.in
Mobile No: 9848308824, 9603336622

Sd/-
MD & CEO, GVSCCL

# బిజినెస్

## మార్కెట్లలో యుద్ధ భయాలు... సెన్సెక్స్ & నిఫ్టీ భారీ నష్టాలతో ముగిసాయి



ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ నష్టాలతో ముగిశాయి. పశ్చిమ ఆసియాలో ఏర్పడిన ఉద్రిక్తతలు, అంతర్జాతీయంగా చమురు ధరల పెరుగుదలతో కూడిన భయాల కారణంగా సూచీలు తీవ్రంగా పతనమయ్యాయి. ఫలితంగా, సెన్సెక్స్ 1000 పాయింట్లకు పైగా పడిపోయి, నిఫ్టీ 25,000 మార్క్ కిందకు దిగింది. మార్కెట్ ప్రారంభంలోనే తీవ్ర ఒడుదొడుకులు కనిపించాయి.

ట్రేడింగ్ ప్రారంభం సరసన, యుద్ధ భయాలు సూచీలపై ప్రతికూల ప్రభావం చూపించాయి. గత సెషన్ ముగింపు స్థాయి 81,287.19తో పోలిస్తే, సెన్సెక్స్ దాదాపు 2,700 పాయింట్ల తగ్గి 78,543.73 వద్ద ప్రారంభమైంది. కొంత సమయానికైనా సూచీ స్థిరపడినప్పటికీ, ఆ తర్వాత నష్టాల నుంచి బయట పడలేకపోయింది.

మార్కెట్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 1,048.34 పాయింట్ల నష్టంతో 80,238.85 వద్ద స్థిరపడింది.

నిఫ్టీ కూడా 24,603 నుండి 24,989 పాయింట్ల మధ్య కదలాడుతూ, చివరకు 312.95 పాయింట్ల నష్టంతో 24,865.70 వద్ద ముగిసింది. విదేశీ మారకంలో, రూపాయి 44 పైసలతో క్షీణించి 91.52 వద్ద స్థిరపడింది.

సూచీపై ప్రభావం చూపిన ప్రధాన షేర్లలో ఎల్ అండ్ టీ, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, అదానీ పోర్ట్స్, టాటా మోటార్స్ ప్యాసెంజర్ వెహికల్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్ ఉన్నాయి. వీటికి లాభమొచ్చని ఏ కంపెనీలు ఉంటాయంటే, భారత్ ఎలక్ట్రానిక్స్, సన్ ఫార్మా, ఓఎన్జీసీ, డాక్టర్ రెడ్డీస్, హిందాల్కో షేర్లు లాభాలను సాధించాయి.

విశేషంగా, లోహ రంగాన్ని మినహా అన్ని రంగాల షేర్లు ఒత్తిడిని ఎదుర్కొన్నారు. ఆటోమొబైల్ మరియు చమురు రంగ సూచీలు సుమారు 2% పతనమయ్యాయి. అంతర్జాతీయ పరిస్థితులు, యుద్ధ భయాలు, చమురు ధరల మార్పులు దేశీయ మార్కెట్లకు తీవ్రమైన ముప్పుగా మారాయి.

## వరల్డ్ హియరింగ్ డే సందర్భంగా భారత్‌లో కోక్లియర్ న్యూక్లియస్ నెక్సా సిస్టమ్ లాంచ్



ఈ వరల్డ్ హియరింగ్ డే సందర్భంగా, ప్రపంచంలోని ప్రముఖ ఇంప్లాంట్ హియరింగ్ పరిష్కార సంస్థ కోక్లియర్ భారత్‌లో కోక్లియర్™ న్యూక్లియస్ నెక్సా సిస్టమ్ ను ప్రారంభించింది. ఇది ప్రపంచంలోని తొలి మరియు ఏకైక స్మార్ట్ కాక్లియర్ ఇంప్లాంట్ సిస్టమ్. కొత్త నెక్సా వ్యవస్థ అంతర్గత మెమరీ మరియు అప్‌గ్రేడ్ చేయగల ఫర్మ్‌వేర్ కలిగి ఉండటం ప్రత్యేకత. భారత్‌లో సుమారు 6.3 కోట్ల మంది గణనీయమైన శ్రవణ లోపంతో బాధపడుతున్నారని, ఇది దేశ జనాభాలో సుమారు 6.3% కు సమానం అని కోక్లియర్ పేర్కొంది.

ప్రతి సంవత్సరం భారత్‌లో ఒక లక్షకు పైగా శిశువులు ఏదో రకమైన శ్రవణ లోపంతో జన్మిస్తుంటారు. ప్రతి 1,000 నూతన శిశువుల్లో ముగ్గురికి తీవ్ర లేదా అత్యంత తీవ్ర శ్రవణ నష్టం ఉంటుంది. కోక్లియర్ దక్షిణ ఆసియా మరియు ఆగ్నేయ ఆసియా ప్రాంతీయ జనరల్ మేనేజర్ వందన పిషారోడి మాట్లాడుతూ, "న్యూక్లియస్ నెక్సా వ్యవస్థ ప్రారంభం శ్రవణ సంరక్షణలో ఒక కీలక మలుపు. ఇది వినియోగదారుల మారుతున్న అవసరాలు మరియు ఆధునిక జీవన విధానాలను దృష్టిలో ఉంచుకుని రూపకల్పన చేయబడింది" అని నెక్సా వ్యవస్థ వినియోగదారులకు మరింత అనుసంధానమైన, ప్రతిస్పందనాత్మక మరియు భవిష్యత్ సిద్ధమైన శ్రవణ అనుభవాన్ని అందిస్తుంది. కోక్లియర్ ముఖ్య సాంకేతిక అధికారి జాన్ జాన్సెన్ వివరించగా, ఇది 40 ఏళ్ల విశ్వసనీయత మరియు సాంకేతిక నిపుణ్యతను ఆధునిక కొత్త చిప్‌సెట్‌తో కలిపి వినూత్న ఫీచర్లను అందిస్తుంది. సిస్టమ్ పనితీరును పర్యవేక్షించే ఆన్‌బోర్డ్ డయాగ్నస్టిక్స్ వినికిడి అనుభవాన్ని ఉత్తమంగా ఉంచి, వినియోగదారులు మరియు సంరక్షకులపై ఉన్న భారం తగ్గిస్తుంది.

న్యూక్లియస్ నెక్సా వ్యవస్థ అంతర్గత మెమరీ కలిగిన తొలి ఇంప్లాంట్. వినియోగదారుల వ్యక్తిగత శ్రవణ సెట్టింగ్‌లు (హీప్రాం) సులభంగా నిల్వ చేయబడతాయి, ఫర్మ్‌వేర్ అప్‌డేట్‌లు మరియు సౌండ్ ప్రాసెసర్ అప్‌గ్రేడ్‌లు ద్వారా కొత్త ఫీచర్లు మరియు అభివృద్ధులను అనుభవించవచ్చు. 'స్మార్ట్ సింక్' ఫీచర్ ద్వారా, సౌండ్ ప్రాసెసర్ కోల్పోయినా లేదా దెబ్బతిన్నా, వ్యక్తిగత సెట్టింగ్‌లు స్వయంచాలకంగా కొత్త ప్రాసెసర్‌లోకి కాపీ అవుతాయి. నెక్సా వ్యవస్థ కొత్త గోల్డ్ ఇంప్లాంట్ కాయిల్, డైనమిక్ పవర్ మేనేజ్‌మెంట్ మరియు ఆర్ ఎఫ్ లింక్ టెక్నాలజీతో వినియోగదారుల బ్యాటరీ జీవితాన్ని గరిష్ట పరిమితికి చేరుస్తుంది.

ఆస్ట్రేలియాలోని మెల్బోర్న్‌కు చెందిన స్టీఫెన్ డైట్ కొత్త ఇంప్లాంట్ పొందిన తొలి వ్యక్తుల్లో ఒకరు. 17 ఏళ్ల వయసు నుండి హియరింగ్ ఎయిడ్స్ ఉపయోగిస్తున్న ఆయన, కొత్త కాక్లియర్ ఇంప్లాంట్ ద్వారా స్పష్టంగా వినగలుగుతూ, జీవితాన్ని సులభంగా అనుభవిస్తున్నారని చెప్పారు. కోక్లియర్ ఇప్పటి వరకు ప్రపంచవ్యాప్తంగా 7,50,000 కంటే ఎక్కువ హియరింగ్ ఇంప్లాంట్‌లను అందించింది.

## భారత ఆర్థిక వృద్ధి కొత్త జిడిపి సిరీస్ విశ్లేషణ

HDFC BANK
We understand your world

భారత ప్రభుత్వం కొత్త ఆధార సంవత్సరంతో జిడిపి సిరీస్ విడుదల చేసింది. 2022-23 ఆధార సంవత్సరంతో వచ్చిన ఈ సిరీస్‌లో కొత్త డేటా మరియు పద్ధతులు ప్రవేశపెట్టబడ్డాయి. గత ఆర్థిక సంవత్సరాల నుండి ఆర్థిక సంవత్సరం 23 వరకు గణాంకాలు అందుబాటులో ఉన్నాయి. కొత్త సిరీస్ ప్రకారం ఆర్థిక సంవత్సరం 26లో జిడిపి వృద్ధి 7.6% గా అంచనా వేయబడింది, ఆర్థిక సంవత్సరం 27లో 7.2% వృద్ధి సాధ్యమని అంచనా. ముఖ్యంగా వినియోగం, పెట్టుబడులు, తయారీ మరియు సేవల రంగాల్లో బలమైన పనితీరు కనిపిస్తోంది.

వినియోగంలో ఆర్థిక సంవత్సరం 25లో కొంత తగ్గింపు కనిపించినప్పటికీ, ఆర్థిక సంవత్సరం26లో 8% కంటే ఎక్కువ వృద్ధి చూపింది. ఆర్థిక సంవత్సరం 25లో వినియోగదారులు ఆవశ్యక వస్తువులపై ఎక్కువ ఖర్చు పెట్టగా, చౌకగా వస్తువులపై ఖర్చు తగ్గింది. కానీ ఆర్థిక సంవత్సరం 26లో వినియోగం పునరుద్ధరించబడింది, ప్రధానంగా రాయితీలు, ఫెస్టివ్ సీజన్ మరియు మానిటరీ విధాన సౌలభ్యాల కారణంగా. ఈ విధంగా దేశంలోని లోపభాగ మరియు పట్టణ వినియోగం కూడా పెరుగుతుంది.

పెట్టుబడులు ఆర్థిక సంవత్సరం 25లో నిశ్చలంగా ఉండగా, ఆర్థిక సంవత్సరం 26లో కొన్ని త్రైమాసికాల్లో వృద్ధి సాధించింది. ఆర్థిక సంవత్సరం 26లో పెట్టుబడులు 7.1% వృద్ధితో, కేంద్ర ప్రభుత్వ పెట్టుబడులు మరియు ప్రైవేట్ పెట్టుబడుల కృషి వల్ల మెరుగ్గా మారాయి. తయారీ రంగం ఆర్థిక సంవత్సరం 26లో 11.5% వృద్ధితో, కొత్త "డబుల్ డిఫ్లేషన్" పద్ధతి మరియు అప్రతిష్ఠిత అనధికారిక రంగం గణాంకాల సమగ్రీకరణ కారణంగా మెరుగ్గా చూపబడింది.

కొత్త జిడిపి సిరీస్ ప్రకారం వ్యవసాయం, తయారీ మరియు సేవల రంగాల్లో భాగస్వామ్యం కొంత మార్పు చూపింది. వ్యవసాయం భాగం 17%కు పెరిగింది, సేవల రంగం భాగం 53%కు తగ్గింది. ఖర్చు పద్ధతిలో వినియోగం మరియు పెట్టుబడుల శాతం కొద్దిగా తగ్గగా, ప్రభుత్వ ఖర్చు మరియు ఎగుమతుల భాగం పెరిగింది. ఫిస్కల్ లోపం మరియు రుణం గణాంకాలు కూడా కొంత పెరిగాయి, తద్వారా భవిష్యత్తులో ఆర్థిక సవాళ్లను ఎదుర్కోవాల్సివుంటుంది.

## భారతానికి జియోఫైనాన్స్ కొత్త ఇంటెలిజెంట్ యాప్ ప్రారంభం

Jio Finance

జియోఫైనాన్స్ భారత ఆర్థిక రంగానికి స్మార్ట్ మరియు వ్యక్తిగతీకరించిన డిజిటల్ ఫైనాన్స్ అనుభవాన్ని అందించే సరికొత్త యాప్‌ను ప్రారంభించింది. 'ఫిన్స్పైడర్' ఎర్లీ యాక్సెస్ క్యాంపెయిన్ ద్వారా వినియోగదారులు యాప్‌ను ముందుగానే ఉపయోగించి అభిప్రాయాలను పంచుకోవచ్చు మరియు జియోపాయింట్స్ సంపాదించవచ్చు. ఈ ప్రయత్నం భారత ఆర్థిక ప్రపంచంలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతోంది.

యాప్‌లో ఇంటెలిజెంట్ ఫైనాన్స్ మార్కెట్‌ప్లేస్ ద్వారా గృహ రుణాలు, వ్యక్తిగత రుణాలు, క్రెడిట్ కార్డులు, ఇన్సూరెన్స్, మ్యూచువల్ ఫండ్స్, డిజిటల్ గోల్డ్, పన్ను ఫైలింగ్ వంటి విస్తృత ఆర్థిక ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయి. వినియోగదారులు ఈ వేదిక ద్వారా అన్ని సేవలను సులభంగా, ఒకే చోట పొందగలుగుతారు. వ్యక్తిగతీకరించిన సిఫారసులు మరియు డైనమిక్ పర్సనలైజేషన్ ఫీచర్లు వినియోగదారుల ఆర్థిక ప్రొఫైల్ ఆధారంగా ప్రత్యేక నిర్ణయాలను సూచిస్తాయి. నేచురల్ లాంగ్వేజ్ ఇంటర్‌ఫేస్ ద్వారా వినియోగదారులు చాట్ ద్వారా ఫైనాన్షియల్ పరిష్కారాలను వెంటనే పొందగలుగుతారు. యాప్ ప్రతి వ్యక్తికి వ్యక్తిగత డ్యాష్‌బోర్డ్ ద్వారా ఆర్థిక నిర్ణయాలను మరింత సమర్థవంతంగా తీసుకునేలా మారుస్తుంది.

త్వరలో అందుబాటులోకి రానున్న ఫీచర్లలో ఫైనాన్షియల్ ఫిట్‌నెస్ స్కోర్, పర్సనల్ సి.ఎఫ్.ఓ, ఆటోనమస్ ఎగ్జిక్యూషన్ మరియు ఎక్స్‌క్లూజివ్ మెంబర్‌షిప్ ప్రోగ్రామ్ ఉన్నాయి. ఇవి వినియోగదారులకు తమ ఆర్థిక లక్ష్యాలను స్పష్టంగా నిర్వచించడంలో, వ్యవస్థాపితంగా అమలు చేసుకునే లోపల, పూర్తి నియంత్రణ మరియు లాభాలను పొందడంలో సహాయపడతాయి.

## బజాజ్ లైఫ్ ఆపర్చునిటీస్ ఫండ్ ప్రారంభం, వృద్ధి లక్ష్యం

BAJAJ Allianz
LIFE GOALS. DONE.

బజాజ్ లైఫ్ ఇన్సూరెన్స్ భారతదేశంలో కొత్త ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఓ)గా బజాజ్ లైఫ్ ఆపర్చునిటీస్ ఫండ్ను ప్రారంభించింది. ఈ ఫండ్, లార్జ్-క్యాప్ స్థిరమైన స్టాక్‌లను మిడ్-క్యాప్ కంపెనీల అధిక వృద్ధి అవకాశాలతో కలపడం ద్వారా పెట్టుబడిదారులకు వ్యూహాత్మక లాభాలను అందించడానికి రూపొందించబడింది.

ఎన్ఎఫ్ఓ మార్చి 16న ముగుస్తుంది. ఫండ్ డైనమిక్ పెట్టుబడి విధానాన్ని అవలంబిస్తుంది, ఇందులో స్థిరమైన రంగ నాయకులు మరియు అభివృద్ధి చెందుతున్న కంపెనీల మధ్య సమతుల్యతను ఉంచి, నాలుగు-ఇంజిన్ పెట్టుబడి వ్యూహం ద్వారా పెట్టుబడులను నిర్వహిస్తుంది.

ఫండ్‌లో సాధారణంగా 40--50 నమ్మకమైన స్టాక్‌లు ఉంటాయి, కనీసం 60% ఎక్స్‌పోజర్‌తో, లార్జ్-క్యాప్ స్థిరత్వం మరియు మిడ్-క్యాప్ వృద్ధి అవకాశాలను సమతుల్యం చేస్తూ దీర్ఘకాలిక మూలధన పెరుగుదలను లక్ష్యంగా పెట్టుకుంది.

చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ శ్రీ శ్రీనివాస్ రావు రావూరి ప్రకారం, ఫండ్ దీర్ఘకాలిక వృద్ధి కథలో పాలసీదారులను పాల్గొనడానికి, మన్నికైన ఆదాయ దృశ్యమానత, బలమైన పాలన ప్రమాణాలు మరియు విలువ సృష్టించే సామర్థ్యం ఉన్న కంపెనీలను గుర్తించడంపై దృష్టి పెట్టింది.

ప్రస్తుత దృష్టి రంగాలు ఆటోమోటివ్, ఫార్మాస్యూటికల్స్, మరియు కన్స్యూమర్ డ్యూరబుల్స్ వంటి నిర్మాణాత్మక టెయిల్‌విండ్ల ద్వారా మద్దతు పొందుతున్న రంగాలు.

ఈ ఫండ్ పెట్టుబడిదారులకు వృద్ధి మరియు రక్షణ రెండింటినీ కలిపిన భవిష్యత్తు-దృష్టి పరిష్కారంను అందిస్తూ, భారతదేశ దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధికి అనుగుణంగా ఉంటుంది.

## మహీంద్రా ట్రక్కులు & బస్సులు ఫిబ్రవరిలో విజయవంతం




మహీంద్రా & మహీంద్రా లిమిటెడ్ ఫిబ్రవరిలో ట్రక్కులు మరియు బస్సుల వ్యాపారంలో మొత్తం 3018 వాహనాలను విక్రయించింది. ఇది గత సంవత్సరం సమాన సమయంలో 13 శాతానికి సమానం, వృద్ధి సాధించింది. ఈ వ్యాపారం మహీంద్రా ట్రక్కులు ఒ బస్సుల విభాగం మరియు ఎస్ఎంఎల్ మహీంద్రా లిమిటెడ్ ద్వారా నడుస్తోంది.

విభాగాల వారీగా ఫిబ్రవరి అమ్మకాలు ఇలా ఉన్నాయి: మహీంద్రా ట్రక్కులు ఒ బస్సుల విభాగంలో 1515 వాహనాలు, ఎస్ఎంఎల్ మహీంద్రా లిమిటెడ్‌లో 1503 వాహనాలు. కార్గో వాహనాలు మరియు ప్రయాణిక వాహనాలలో వృద్ధి సాధన, మొత్తం వైటిడి ఫిబ్రవరిలో 27197 వాహనాలు అమ్మబడ్డాయి, ఇది 16 శాతం వృద్ధిని సూచిస్తుంది.

విభాగాధిపతి వినోద్ సహాయ్ ప్రకారం, వాణిజ్య వాహన పరిశ్రమ బలమైన ఊపును చూపుతోంది. ప్రభుత్వ పెట్టుబడులు, వాహన ఆధునీకరణ, సరుకు రవాణా వ్యవస్థల స్థిరత్వం పరిశ్రమకు దృఢమైన దిశను అందిస్తున్నాయి. భౌగోళిక రాజకీయ పరిస్థితులు మరియు ఇతర సవాళ్లను పరిశీలిస్తూ వ్యాపార వ్యూహాలను సక్రమంగా అమలు చేస్తున్నామని తెలిపారు.


మహీంద్రా గ్రూప్ 1945లో స్థాపించబడింది. 100 కి పైగా దేశాల్లో 3,24,000 మందికి పైగా ఉద్యోగులను కలిగి ఉంది. వ్యవసాయ పరికరాలు, యుటిలిటీ వాహనాలు, సమాచార సాంకేతికత, ఆర్థిక సేవలలో నాయకత్వ స్థానంలో ఉంది. ఇ.ఎస్.జి. ప్రమాణాలను అనుసరిస్తూ, గ్రామీణ శ్రేయస్సు, పట్టణ జీవన అభివృద్ధి, సమాజాల మరియు వాటాదారుల జీవితాల్లో సానుకూల మార్పును తీసుకురావడంలో దృష్టి పెట్టింది.

## సామ్‌సంగ్ కొత్త బడ్స్ 4 ప్రో విడుదల




సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ కో., లిమిటెడ్ భారతదేశంలో తన అత్యాధునిక గెలాక్సీ బడ్స్ 4 ప్రో మరియు గెలాక్సీ బడ్స్ 4ను ముందస్తు బుకింగ్‌కు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ కొత్త చెవిపోగులు అధిక నాణ్యత గల శ్రవణ అనుభూతిని, దీర్ఘకాల సౌకర్యాన్ని మరియు మెరుగైన శబ్ద నిరోధక వ్యవస్థను అందిస్తాయి. విస్తృత ధ్వని పరిధి, పెద్ద స్పీకర్ భాగాలు, అనుకూల ధ్వని సమతుల్యత మరియు పరిసరాలకు అనుగుణంగా పనిచేసే శబ్ద నియంత్రణ ప్రత్యేకతలతో ఇవి వినియోగదారులకు స్వచ్ఛమైన, సహజమైన శబ్దాన్ని అందిస్తాయి. కొత్త ఆకృతి రూపకల్పన చెవికి బాగా సరిపడే విధంగా రూపొందించబడింది. కృత్రిమ మేధస్సు ఆధారిత సహాయక వ్యవస్థలతో కలిపి ఇవి రోజువారీ జీవనశైలిలో సులభంగా ఉపయోగించుకునే విధంగా రూపొందించబడ్డాయి.

## హైదరాబాద్‌లో సిగ్నేచర్ ప్యాకేజ్డ్ మాంగ్రోవ్‌ల కోసం సంగీత ఉద్యమం



సిగ్నేచర్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ ప్రారంభించిన "రూట్ ఫర్ మాంగ్రోవ్స్" సంగీత శ్రేణి హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ వద్ద ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంగీత ద్వయం విశాల్--షేఖర్ ఉత్సాహభరిత ప్రదర్శనతో ప్రేక్షకులను అలరించారు. జైపూర్, గురుగ్రామ్, హైదరాబాద్ నగరాల్లో నిర్వహించిన ఈ మూడు నగరాల సాంస్కృతిక యాత్ర సంగీతాన్ని పర్యావరణ పరిరక్షణతో అనుసంధానించింది. ప్రతి టికెట్ విక్రయం ద్వారా కొంత మొత్తాన్ని మాంగ్రోవ్ అడవుల పునరుద్ధరణకు కేటాయిస్తూ, ఒడిశాలో దెబ్బతిన్న తీర ప్రాంత భూభాగాల్లో వేలాది మొక్కలు నాటడం, గ్రామాలకు మద్దతు అందించడం వంటి కార్యక్రమాలకు తోడ్పడుతోంది. సంగీతం ద్వారా వాతావరణ మార్పులపై అవగాహన పెంపొందిస్తూ, ప్రజలను సార్థక చర్యల వైపు ప్రేరేపించడం ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యంగా నిలిచింది.

## హెచ్‌సిసిబి పెద్దపల్లి అభివృద్ధికి ప్రాజెక్ట్ షైన్ ఒప్పందం




హిందుస్తాన్ కోకా-కోలా బేవరేజెస్ పెద్దపల్లి జిల్లా పరిపాలనతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుని తన ప్రధాన సామాజిక బాధ్యత కార్యక్రమం "ప్రాజెక్ట్ షైన్" ద్వారా సమగ్ర గ్రామీణాభివృద్ధికి కట్టుబడి ఉందని ప్రకటించింది. ఈ ఒప్పందం కింద ముత్తారం, రామగిరి, మంథని మండలాల్లో తాగునీటి శుద్ధి కేంద్రాలు, పారిశుద్ధ్య సదుపాయాల మెరుగుదల, పాఠశాలలు మరియు గ్రామాల్లో ఆరోగ్య-నీటి సంరక్షణ అవగాహన కార్యక్రమాలు చేపడతారు. చెరువు సుందరీకరణ, పౌర సేవా కేంద్రాల విస్తరణ, యువతకు నైపుణ్యాభివృద్ధి, మహిళల స్వయం సహాయక సంఘాల ద్వారా ఉపాధి అవకాశాల పెంపు వంటి చర్యలు అమలు చేస్తారు. ఇప్పటికే సంగారెడ్డి, వరంగల్, మెదక్, మెద్చల్ జిల్లాల్లో భాగస్వామ్య సంస్థలతో కలిసి పలు కార్యక్రమాలు నిర్వహించిన ఈ సంస్థ, వేలాది మందిపై సానుకూల ప్రభావం చూపిందని వెల్లడించింది. అలాగే రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘంతో కలిసి మహిళా వ్యాపారులను శక్తివంతం చేసే చర్యలు కూడా కొనసాగుతున్నాయి.

## సంతోర్ నుంచి నిజమైన రియల్ చందన్ లేప్ అగర్బత్తి




విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్‌కు చెందిన ప్రముఖ బ్రాండ్ సంతోర్ ఇప్పుడు గృహ సువాసన విభాగంలోకి ప్రవేశిస్తూ నిజమైన చందన లేపంతో తయారైన అగర్బత్తిని విడుదల చేసింది. దశాబ్దాలుగా చందన ఆధారిత ఉత్పత్తులతో పేరు పొందిన సంతోర్, అదే వారసత్వాన్ని అగర్బత్తుల రూపంలో విస్తరించింది. సంప్రదాయంగా ఆలయాలు, ఇళ్లలో ఉపయోగించే అసలైన చందన లేపాన్ని ప్రధాన పదార్థంగా ఉపయోగించి ఈ ఉత్పత్తిని రూపొందించారు. చందన లేపం, చందన-మల్లె, చందన-కేసర్ అనే మూడు రకాల సువాసనల్లో ఇది అందుబాటులోకి వచ్చింది. 125 గ్రాముల జిప్ ప్యాక్‌లు, 20 గ్రాముల పౌచ్‌ల రూపంలో స్థానిక కిరాణా దుకాణాల్లో విక్రయించబడుతుంది. సంప్రదాయం, స్వచ్ఛత మరియు ప్రత్యేక పదార్థాల వినియోగాన్ని ప్రాముఖ్యంగా చూపిస్తూ సంతోర్ కొత్త విభాగంలో అడుగుపెట్టింది.

## రష్మిక-విజయ్‌తో మొహే 'మేడ్ ఫర్ ఈచ్ అదర్'





భారతీయ వివాహ వస్త్రాల ప్రముఖ బ్రాండ్ మెన్యవర్ మొహే తన కొత్త ప్రచారం 'మేడ్ ఫర్ ఈచ్ అదర్' కోసం రష్మిక మందన్న మరియు విజయ్ దేవరకొండ లను బ్రాండ్ అంబాసిడర్లుగా ప్రకటించింది. సరదా వాగ్వాదం, సంగీతం మరియు ప్రేమ భావాల సమ్మేళనంగా రూపొందిన ఈ వివాహ సంగీత ప్రకటనలో ఈ జంట మధ్య ఉన్న సహజ రసాయనం అభిమానులను ఆకట్టుకుంటోంది. మొదట సరదా 'నోక్-జోక్'తో ప్రారంభమైన కథ, తరువాత హృద్యమైన అనుబంధంగా మారుతూ "భిన్నతలే బంధాన్ని బలపరుస్తాయి" అనే సందేశాన్ని అందిస్తుంది. విజయం సంప్రదాయం కలిసిన ఆధునిక దుస్తుల్లో మెరిసిపోతే, రష్మిక అందమైన లెహంగాలో ఆకట్టుకుంటుంది. టెలివిజన్, డిజిటల్, ముద్రిత, సినిమాహాళ్లు, బహిరంగ ప్రకటనలు వంటి అన్ని వేదికలపై ఈ ప్రచారం విస్తృతంగా ప్రాచుర్యం పొందనుంది.

## హెచ్‌సిఎల్‌టెక్ 2026 సర్వీస్‌నౌ భాగస్వామ్య పురస్కారం సాధన

HCLTech | servicenow


ప్రపంచ ప్రఖ్యాత సాంకేతిక సంస్థ హెచ్సిఎల్‌టెక్ 2026 సంవత్సరానికి సర్వీస్‌నౌ భాగస్వామ్య పురస్కారాన్ని అమెరికాస్ విభాగంలో రెండు కేటగిరీల్లో అందుకుంది. కృత్రిమ మేధస్సు ఆధారిత వినియోగదారుల విలువ భాగస్వామి మరియు సేవల ప్రదాత విభాగాల్లో ఈ గౌరవం దక్కింది. సర్వీస్‌నౌ వేదికలో కృత్రిమ మేధస్సును నేరుగా సేవా ప్రక్రియల్లో సమగ్రపరచడం ద్వారా వేగవంతమైన, సమర్థవంతమైన పరిష్కారాలను అందించడంలో హెచ్సిఎల్‌టెక్ ప్రతిభ చాటింది. అనేక భాషల్లో తెలివైన టికెట్ వర్గీకరణ, వేగవంతమైన సేవా పరిష్కారం, మెరుగైన ఉద్యోగి అనుభవం వంటి అంశాల్లో సంస్థ విశేష ఫలితాలు సాధించింది. వినియోగదారుల విజయాలు, సాంకేతిక నవీనత మరియు వ్యాపార ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ పురస్కారాలు ప్రకటించబడ్డాయి.

## యమహా ఎక్స్ఎస్ఆర్ 155కి మెటాలిక్ బ్లాక్ రంగు




ఇండియా యమహా మోటార్ సంస్థ ఎక్స్ఎస్ఆర్ 155 మోటార్ సైకిల్‌ను కొత్త 'మెటాలిక్ బ్లాక్' రంగులో విడుదల చేసింది. ఢిల్లీలో ఎక్స్‌షోరూమ్ ధర రూ. 1,58,990గా నిర్ణయించారు. గోల్డెన్ ముందుభాగ యూఎస్‌డీ ఫోర్క్‌లతో కూడిన ఈ కొత్త వేరియంట్ ఆకర్షణీయమైన, ప్రీమియం రూపాన్ని అందిస్తుంది. దృఢమైన ఇంధన ట్యాంక్, సరళమైన బాడీ రూపకల్పన, పాత శైలిని ప్రతిబింబించే డిజైన్ లక్షణాలతో ఈ మోడల్ ప్రత్యేకంగా నిలుస్తోంది. 155 సీసీ ద్రవ శీతలీకరణ, నాలుగు వాల్వ్ ఇంజిన్ వేరియబుల్ వాల్వ్ యాక్చ్యుయేషన్ సాంకేతికతతో 13.5 కిలోవాట్ శక్తి, 14.2 న్యూటన్ మీటర్ టార్క్‌ను అందిస్తుంది. తేలికపాటి డెల్టాబాక్స్ ఫ్రేమ్, అల్యూమినియం స్వింగ్ ఆర్మ్, ముందుభాగ యూఎస్‌డీ సస్పెన్షన్, వెనుక మోనోక్రాస్ సస్పెన్షన్, ఆరు గేర్ల వ్యవస్థతో సహా సురక్షిత ప్రయాణానికి ద్విచానల్ ఏబీఎస్, ట్రాక్షన్ నియంత్రణ సదుపాయాలు ఉన్నాయి. ఆధునిక పనితీరు మరియు శైలి కలయికతో ఈ మోడల్ యువ రైడర్లను ఆకర్షించనుంది.

## అమెజాన్ హోలీ స్టోర్‌తో ఏఐ షాపింగ్ అనుభవం




అమెజాన్ ఇండియా హోలీ పండుగను పురస్కరించుకుని కృత్రిమ మేధస్సు ఆధారిత హోలీ స్టోర్‌ను ప్రారంభించింది. ఈ వేదికలో ఫ్యాషన్, సౌందర్య సాధనాలు, గృహ అలంకరణ, కిరాణా, ఆటబొమ్మలు, పూజా సామగ్రి, సాంకేతిక పరికరాలు తదితర విభాగాల్లో పండుగకు అవసరమైన అన్ని వస్తువులు ఒకేచోట అందుబాటులో ఉన్నాయి. రుఫస్ అనే మేధస్సు సహాయకుడి ద్వారా వ్యక్తిగత సిఫారసులు, లెన్స్ సౌకర్యంతో చిత్రాన్ని గుర్తించి ఉత్పత్తి శోధన, సమీక్షల ముఖ్యాంశాల సారాంశం వంటి సేవలు వినియోగదారుల కొనుగోలు నిర్ణయాన్ని సులభతరం చేస్తాయి. పర్యావరణానికి అనుకూల రంగులు, స్వీట్లు, అలంకరణ సామగ్రి, దుస్తులు, సౌందర్య ఉత్పత్తులు, స్మార్ట్ పరికరాలు, గృహోపకరణాలపై ప్రత్యేక రాయితీలు అందుబాటులో ఉన్నాయి. తక్షణ అవసరాల కోసం అమెజాన్ నౌ ద్వారా నిమిషాల్లో సరుకుల పంపిణీ సదుపాయం కూడా కొన్ని నగరాల్లో అందిస్తున్నారు. అదనంగా, అమెజాన్ పే ద్వారా చెల్లింపులపై నగదు తిరిగి పొందే ప్రత్యేక ఆఫర్లు వినియోగదారులకు అదనపు లాభాలను అందిస్తున్నాయి.


## ఎంక్యూర్ ఫార్మాస్యూటికల్స్ - రోచె భాగస్వామ్యం

### మూత్రపిండ మరియు మార్పిడి చికిత్సకు పంపిణీ ఒప్పందం

Emcure Roche

పుణే కేంద్రంగా ఉన్న ఎమ్క్యూర్ ఫార్మాస్యూటికల్స్, రోష్ సంస్థతో కలిసి మూత్రపిండ వ్యాధులు మరియు అవయవ మార్పిడి చికిత్సలకు సంబంధించిన ఎంపిక చేసిన ఔషధాల పంపిణీ కోసం ఒప్పందం కుదుర్చుకుంది. ఏప్రిల్ 1, 2026 నుండి అమల్లోకి వచ్చే ఈ ఒప్పందం ద్వారా రోష్‌కు చెందిన సెల్‌సెప్ట్, మిర్సెరా, నియోరెకోర్మోన్ వంటి అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ఔషధాలను భారత్‌లో ఎమ్క్యూర్ పంపిణీ చేయనుంది. దీర్ఘకాల మూత్రపిండ వ్యాధి, రక్తహీనత నియంత్రణ మరియు మార్పిడి అనంతర సంరక్షణలో ఈ ఔషధాలు కీలక పాత్ర పోషిస్తాయి. రక్తహీనత నిర్వహణలో ఇప్పటికే బలమైన స్థానం కలిగిన ఎమ్క్యూర్, ఈ భాగస్వామ్యంతో మరింత విస్తృత రోగులకు నాణ్యమైన చికిత్సలను అందించే దిశగా ముందడుగు వేసింది. వైద్యులకు మెరుగైన చికిత్సా ఎంపికలను అందించడంతో పాటు రోగుల ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచడం ఈ భాగస్వామ్యం ప్రధాన లక్ష్యంగా ఉంది.

## ఎస్బీఐ జనరల్ పంకజ్ త్రిపాఠితో 'చునియే భరోసా, అప్నో సా' ప్రచారం




ఎస్బీఐ జనరల్ ఇన్సూరెన్స్ తన కొత్త సమగ్ర బ్రాండ్ ప్రచారం 'చునియే భరోసా, అప్నో సా'ను ప్రారంభిస్తూ ప్రముఖ నటుడు పంకజ్ త్రిపాఠిను బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రకటించింది. కుటుంబాల ఆరోగ్య భద్రతకు నమ్మకమైన భాగస్వామిగా నిలుస్తామనే సందేశంతో రూపొందిన ఈ ప్రచార చిత్రంలో పంకజ్ త్రిపాఠి కుటుంబానికి ఆధారస్తంభంలా ఉండే వ్యక్తిగా కనిపిస్తారు. ప్రతిరోజు చిన్న చిన్న జాగ్రత్తల ద్వారా ప్రేమ, బాధ్యత, రక్షణను వ్యక్తపరిచే కథనం ద్వారా ఆరోగ్య బీమా ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. పెరుగుతున్న వైద్య ఖర్చులు మరియు ఆరోగ్య అవగాహన నేపథ్యంలో సమగ్ర ఆరోగ్య బీమా అవసరాన్ని ఈ ప్రచారం ఉద్ఘాటిస్తుంది. ముద్రిత మాధ్యమాలు, టెలివిజన్, బహిరంగ ప్రకటనలు, డిజిటల్ వేదికల ద్వారా దేశవ్యాప్తంగా ఈ ప్రచారం విస్తరించనుంది.

## హైసియా వార్షిక సమ్మిట్ & అవార్డ్స్ 2026




బుద్ధిమంతమైన ఇన్నోవేషన్ సమ్మిట్ హైదరాబాద్. హైసియా 33వ వార్షిక సమ్మిట్ ఒ అవార్డ్స్ 2026 మార్చి 5, 2026న హైదరాబాదులోని హెచ్.ఐ.సి.సి. హాల్‌లలో నిర్వహించనుంది. "ప్రతిచోటా మేధస్సు: పరివర్తన యొక్క కొత్త యుగానికి నాయకత్వం వహించడం" అనే థీమ్‌తో, ఈ ఈవెంట్‌లో గ్లోబల్, నేషనల్ లీడర్లు, స్టార్టప్స్, ఉత్పత్తి కంపెనీలు మరియు పరిశోధకులు ఏఐ, డీప్ టెక్నాలజీస్ ద్వారా వ్యాపార మార్పు, ఉత్పత్తి అభివృద్ధి, మరియు ట్యాలెంట్ మోడల్స్ గురించి చర్చిస్తారు. కార్యక్రమంలో వార్షిక పరిశ్రమ అవార్డులు, స్టార్టప్ ఒ ఉత్పత్తి ప్రదర్శన, మరియుజీవిత సాఫల్య పురస్కారం లతో పాటు హ్యాండ్స-ఏఐ లో మాస్టర్‌క్లాసులు, పరిశోధన రౌండ్టేబుల్‌లు కూడా ఉంటాయి. ఈ సదస్సు హైదరాబాద్‌ను గ్లోబల్ టెక్ హబ్‌గా అభివృద్ధి చేయడానికి, ఆవిష్కరణ మరియు పరిశ్రమ మిళితాన్ని ప్రోత్సహించే ప్రాధాన్యత కలిగిన వేదికగా నిలుస్తుంది.

## ఆదిత్య యూనివర్సిటీతో మాక్వారీ యూనివర్సిటీ ఒప్పందం




మాక్వారీ యూనివర్శిటీ, ఆస్ట్రేలియాలోని టాప్ టెన్ యూనివర్శిటీల్లో ఒకటి, ఆదిత్య యూనివర్శిటీ, ఆంధ్రప్రదేశ్ (హైదరాబాద్)తో భాగస్వామ్యం చేసి డ్యూయల్ డిగ్రీ ఇంజనీరింగ్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. 2+2 మోడల్ ప్రకారం, విద్యార్థులు మొదటి రెండు సంవత్సరాలు ఆదిత్య యూనివర్శిటీలో, చివరి రెండు సంవత్సరాలు మాక్వారీ యూనివర్శిటీలో పూర్తి చేస్తారు. విద్యార్థులు ఎలక్ట్రికల్ ఒ ఎలక్ట్రానిక్స్, మెకానికల్, సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్‌లో ఎంచుకోవచ్చు. విజయవంతంగా పూర్తి చేసిన తర్వాత, ఇద్దరు యూనివర్శిటీల నుండి రెండు డిగ్రీలు లభిస్తాయి. ఈ ప్రోగ్రామ్ విద్యార్థులకి అంతర్జాతీయ అనుభవం, సాంకేతిక నైపుణ్యాలు, మరియు గ్లోబల్ కెరీర్-సంసిద్ధతను అందిస్తూ భవిష్యత్ ఇంజనీరింగ్ సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధం చేస్తుంది.

## "ప్రైవేట్ సూట్" లగ్జరీ వాహనం భారత్‌లో మెర్సిడెస్-బెంజ్ వి-క్లాస్ ఉత్పత్తి





మెర్సిడెస్-బెంజ్ భారతీయ లగ్జరీ వ్యక్తిగత మొబిలిటీ విభాగానికి సరికొత్త నిర్వచనం ఇచ్చే ఆల్-న్యూ వి-క్లాస్ ఎక్స్‌ట్రా ఎల్‌డబ్ల్యుబిను ఆవిష్కరించింది. ఈ వాహనం ఎక్స్‌ట్రా లాంగ్ వీల్‌బేస్, 6-సీటర్ లేఅవుట్, ఎయిర్‌మాటిక్ ఎయిర్ సస్పెన్షన్, ఏఎంజి లైన్ ఎక్స్‌టీరియర్, మల్టీబీమ్ ఎల్ఇడి లైట్స్, బర్మెస్టర్ సౌండ్ సిస్టమ్, 360ళీ కెమెరా, మసాజ్ మరియు వెంటిలేటెడ్ సీట్లు, 64-రంగుల యాంబియెంట్ లైటింగ్ మరియు శక్తినిచ్చే సౌకర్యం వంటి ప్రీమియం సదుపాయాలతో స్టాండర్డ్‌గా వస్తుంది. వి-క్లాస్‌ను 'పర్సనల్ లగ్జరీ స్పేస్'గా తీర్చిదిద్ది, ప్రైవేట్ లాంజ్ అనుభవాన్ని అందిస్తుంది. ఇది డీజిల్ వి300డి మరియు పెట్రోల్ వి300 మోడల్స్‌లో అందుబాటులో ఉంటూ రూ. 1.4 కోట్లు ప్రారంభ ధరతో, భారత్‌లో స్థానికంగా ఉత్పత్తి చేయబడుతుంది.

## మోటోవోల్ట్ సిలిగురిలో కొత్త డీలర్‌షిప్




మోటోవోల్ట్ మొబిలిటీ ప్రైవేట్ లిమిటెడ్, భారతదేశంలోని ప్రముఖ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన ప్రొవైడర్, సిలిగురిలో 900 చదరపు అడుగుల కొత్త ఎక్స్‌క్లూజివ్ డీలర్‌షిప్‌ను ప్రారంభించింది. ఈ డీలర్‌షిప్‌లో ఎం7, ఎం7లైట్,యుఆర్బిఎన్,కెఐవిఓ మరియు హమ్ వంటి మోటోవోల్ట్ ప్రధాన ఎలక్ట్రిక్ వాహనాలు ప్రదర్శించబడతాయి. సిలిగురి మరియు పరిసర ప్రాంతాలలో వ్యక్తిగత మరియు వాణిజ్య మొబిలిటీ అవసరాలను తీర్చడానికి ఈ కేంద్రం సమగ్రమైన సేల్స్ మరియు సర్వీస్ అనుభవాన్ని అందిస్తుంది.




# భారత్ ఎల్లప్పుడూ శాంతినే కోరుకుంటోంది

- భారత్- కెనడా దేశ ప్రధానుల సంయుక్త ప్రకటనలో మోడీ
- యురేనియం సరఫరా సహా పలు కీలక రంగాల్లో చరిత్రాత్మక ఒప్పందాలు
- అంతర్జాతీయ సౌరశక్తి కూటమిలో చేరాలని కెనడా నిర్ణయం
- కెనడా నిర్ణయాన్ని స్వాగతించిన భారత ప్రధాని
- ఉగ్రవాదం పీచమణిచేలా రక్షణ రంగం, సముద్ర తీర భద్రతలో పరస్పర సహకారం పెంచుకోవాలని నిర్ణయం
- ఏఐ, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, ఆవిష్కరణల్లో విశ్వవిద్యాలయాల మధ్య కొత్త భాగస్వామ్యం

న్యూఢిల్లీ : భారత్, కెనడా మధ్య సంబంధాల్లో కొత్త అధ్యాయం మొదలైంది. ఇరు దేశాల మధ్య యురేనియం సరఫరా సహా పలు కీలక రంగాల్లో చరిత్రాత్మక ఒప్పందాలు కుదిరాయి. కెనడా ప్రధాని మార్క్ కార్నీతో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అనంతరం రెండు దేశాలు ఉమ్మడి ప్రకటన విడుదల చేశాయి. సివిల్ న్యూక్లియర్ ఎనర్జీ రంగంలో భారత్‌కు దీర్ఘకాలికంగా యురేనియం సరఫరా చేసేందుకు కెనడా అంగీకరించింది. స్మాల్ మాడ్యులర్ రియాక్టర్లు, అడ్వాన్స్‌డ్ రియాక్టర్ల తయారీలోనూ ఇరు దేశాలు కలిసి పనిచేయాలని నిర్ణయించాయి. ఉగ్రవాదం, రాడికలైజేషన్ అనేవి మానవాళికి పెను సవాలుగా మారాయని ఇరు దేశాలు అభిప్రాయపడ్డాయి. వీటిని అరికట్టేందుకు రక్షణ రంగం, సముద్ర తీర భద్రతలో పరస్పర సహకారం పెంచుకోవాలని నిర్ణయించాయి.తదుపరి స్థాయి భాగస్వామ్యంపై చర్చించాం. 2030 నాటికి ఇరు దేశాల మధ్య వాణిజ్యం 50 బిలియన్ డాలర్లకు చేరుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇరు దేశాల మధ్య పూర్తి స్థాయి ఆర్థిక భాగస్వామ్యానికి ప్రాధాన్యం ఇస్తున్నాం. అందుకే సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందాన్ని త్వరలోనే పూర్తి చేసుకుంటాం. సుమారు 100 బిలియన్ల కెనడియన్ పెన్షన్ నిధులను భారత్‌లో పెట్టుబడులు పెట్టారు. ఇరు దేశాల మధ్య బలమైన వృద్ధికి, నమ్మకానికి ఇది సంకేతం. మా సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి అనేక ముఖ్యమై న నిర్ణయాలు తీసుకున్నాము. , ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, ఆవిష్కరణల్లో అనేక విశ్వవిద్యాలయాల మధ్య కొత్త భాగస్వామ్యాలను కుదుర్చుకున్నాయి. కెనడియన్ విశ్వవిద్యాలయాలు భారతదేశంలో క్యాంపస్‌లను ప్రారంభించడంపై కూడా అంగీకరించాం. సాంస్కృతిక మార్పిడిని పెంపొందించడానికి ఇరుపక్షాల మధ్య ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. అని ప్రధానమంత్రి --నరేంద్ర మోదీ అన్నారు.





**సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం-సిఈపిఏ ను త్వరలోనే ఖరారు :** సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం-సిఈపిఏ ను త్వరలోనే ఖరారు చేయాలని ఇరు దేశాలు సంకల్పించాయి. విద్యుత్, టెక్నాలజీ రంగాల్లో సహకరించుకోవాలని రెండు దేశాలు నిర్ణయించాయి. ఈ క్రమంలోనే యురేనియం ఒప్పందంపై భారత్, కెనడా సంతకాలు చేశాయి. పునరుత్పాదక ఇంధన వినియోగంతో పాటు కీలక లోహాల అంశంలో సహకారం కోసం భారత్, కెనడా ఎంవోయూ కుదుర్చుకున్నాయి. అంతర్జాతీయ సౌరశక్తి కూటమిలో చేరాలని కెనడా నిర్ణయించింది. గ్లోబల్ బయోఫ్యూయల్ కూటమిలో చేరాలని కెనడా నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది. కెనడా నిర్ణయాన్ని ప్రధాని మోదీ స్వాగతించారు.

**పశ్చిమాసియా పరిస్థితులపై ప్రధాని మోదీ తీవ్ర ఆందోళన :** పశ్చిమాసియాలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులపై ప్రధాని మోదీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వివాదాలను చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే పరిష్కరించుకోవాలని భారత్ కోరుకుంటోందని చెప్పారు. పశ్చిమాసియాలో ఉన్న భారతీయుల భద్రత కోసం అన్ని దేశాలతో కలిసి పనిచేస్తామని మోదీ స్పష్టం చేశారు.పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం ఆందోళన కలిగిస్తోంది. గల్ఫ్‌లో చిక్కుకున్న భారతీయుల కోసం దేశాలతో సంప్రదింపులు చేస్తున్నాం. మేం ఎల్లప్పుడూ శాంతి, స్థిరత్వాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చాం. రెండు ప్రజాస్వామ్య దేశాలు కలిసి నిలబడినప్పుడు, శాంతి కోసం గొంతుక మరింత బలపడుతుంది. పశ్చిమాసియాలో ప్రస్తుత పరిస్థితి మాకు తీవ్ర ఆందోళన కలిగించే విషయం. చర్చలు, దౌత్యం ద్వారా అన్ని వివాదాల పరిష్కారానికి భారత్ మద్దతు ఇస్తుంది. పశ్చిమాసియాలోని భారతీయ పౌరుల భద్రత కోసం మేం అన్ని దేశాలతో కలిసి పని చేస్తూనే ఉంటాం. భారత్, కెనడా రెండు దేశాల ఉగ్రవాదం, తీవ్రవాదంపై ఒకే రకమైన భావనను కలిగి ఉన్నాయి. ఇవి కేవలం మాకు మాత్రమే కాదు యావత్ ప్రపంచానికి తీవ్రమైన సమస్యలుగా ఉన్నాయి. ఈ క్రమంలోనే ప్రపంచ శాంతి, స్థిరత్వానికి ఇలాంటి సమస్యల పరిష్కారానికి ఉమ్మడి భాగస్వామ్యం అవసరం. అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.

# గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన వేలాదిమంది భారతీయులు

- వారి భద్రతపై ఆందోళనలు- తీసుకొచ్చేందుకు కేంద్రం కసరత్తులు
- గల్ఫ్ దేశాల్లో నిలిచిపోయిన విమాన సర్వీసులతో ఎన్నారైలు ఇబ్బందులు



న్యూఢిల్లీ : ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ సైనిక ఘర్షణ నేపథ్యంలో చాలా పశ్చిమాసియా దేశాలు తమ గగనతలాన్ని మూసివేశాయి. ఈ జాబితాలో ఇరాన్, ఇజ్రాయెల్‌తో పాటు ఇరాక్, సిరియా, ఖతర్, బహ్రెయిన్, కువైట్ ఉన్నాయి. ఇక పాక్షికంగా గగనతలాన్ని మూసివేసిన దేశాల లిస్టులో యూఏఈ, సౌదీ అరేబియా, జోర్డాన్ ఉన్నాయి. ఇరాన్, ఇరాన్ సమర్థిత మిలిటెంట్లు అరబ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలతో పాటు ఎయిర్ పోర్టులు, హోటళ్లపైనా డ్రోన్లు, మిస్సైళ్లతో దాడులు చేస్తున్నారు. దీంతో దుబాయ్, అబుదాబి, దోహా సహా గల్ఫ్ దేశాల్లోని చాలా ఎయిర్‌పోర్టులను మూసివేశారు. 1,000కిపైగా విమాన సర్వీసులను రద్దు చేశారు. దీనివల్ల ప్రతిరోజు సగటున 90వేల మంది ప్రయాణికుల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. ఈ నేపథ్యంలో వేలాది మంది భారతీయులు గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయారు. వీరిలో ఉద్యోగాలు చేస్తున్నవారు, టెక్ నిపుణులు, విద్యార్థులు, పర్యాటకులు ఉన్నారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో యుద్ధం విస్తరిస్తున్న తరుణంలో అక్కడున్న భారతీయుల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది.

**కర్ణాటక ముందడుగు!**

మిడిల్ ఈస్ట్ దేశాల్లోని భారతీయుల భద్రత అంశాన్ని తొలుత కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన రాష్ట్రాల్లో కర్ణాటక ఒకటి. దీనిపై భారత విదేశాంగ శాఖ, పౌర విమానయాన శాఖలకు కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి షాలిని రజనీశ్ వివరణాత్మక నివేదికను అందించారు. ప్రస్తుతం గల్ఫ్ దేశాల్లో ఉన్న పరిస్థితులు, అక్కడి భారతీయుల భద్రతను ప్రశ్నార్థకంగా మారుస్తున్న అంశాన్ని అందులో హైలైట్ చేశారు. కర్ణాటక రాష్ట్ర సర్కారు తన అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థను ఇప్పటికే యాక్టివేట్ చేసిందని కేంద్రానికి తెలిపారు. రాష్ట్ర అత్యవసర కార్యకలాపాల కేంద్రం ద్వారా 24 గంటల హెల్ప్ లైన్‌ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

**ఎయిర్‌లిఫ్ట్ ఆపరేషన్ ప్రారంభించాలి!:** ఇరాన్‌పై అమెరికా - ఇజ్రాయెల్ దాడుల తరువాత మిడిల్ ఈస్ట్‌లో సైనిక ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. దీంతో గల్ఫ్ దేశాల్లో ఉన్న పంజాబీలు, భారతీయుల భద్రత ప్రశ్నార్థకంగా మారుతోంది. చాలా మంది భారతీయులు అక్కడ చిక్కుకుపోయారు. వాళ్లను వీలైనంత త్వరగా భారత్‌కు తీసుకురావాలి. ఈదిశగా చొరవ చూపాలని నేను ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేస్తున్నాను. విమాన మార్గాలను తిరిగి తెరిచిన వెంటనే, భారతీయ పౌరులను సురక్షితంగా ఇండియాకు తీసుకురావడానికి ప్రత్యేక ఎయిర్‌లిఫ్ట్ ఆపరేషన్ ప్రారంభించాలని కోరుతున్నాను అని పంజాబ్‌కు చెందిన శిరోమణి అకాలీదళ్ అధ్యక్షుడు సుఖ్‌బీర్ సింగ్ బాదల్ పేర్కొన్నారు.

**కేంద్రాన్ని సాయం కోరాం : కేరళ :** మిడిల్ ఈస్ట్‌లోని చాలా దేశాల్లో ఎయిర్ పోర్టులను మూసివేశారు. దీంతో అజర్‌బైజాన్ నుంచి షార్జా మీదుగా కువైట్‌కు వెళ్లాల్సిన ఒక విమానం కరాచీ విమానాశ్రయంలో ల్యాండ్ అయింది. ఆ విమానంలో కేరళలోని పాలక్కడ్‌కు చెందిన ఒక కుటుంబం సహా మొత్తం ఎనిమిది మంది భారతీయులు ఉన్నారు. దీనిపై మేం భారత విదేశాంగ శాఖతో సంప్రదింపులు జరిపాం. ఆ విమానంలోని భారతీయులను సురక్షితంగా తిరిగి తీసుకురావాలని కోరాం. కొలంబో మార్గం ద్వారా వారిని కేరళకు చేర్చాలని విన్నవించాం అని కేరళ రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ప్రవాస భారతీయులసంక్షేమవిభాగంఎన్ఓఆర్‌కేఏరూట్స్‌సంస్థ వెల్లడించింది.

**భారత ప్రభుత్వం ఏం చేస్తోంది? :** మిడిల్ ఈస్ట్‌లో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న వేళ యూఏఈ అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌తో భారత ప్రధాని మోదీ మాట్లాడారు. ఈవివరాలతో ఒక ప్రకటనను భారత ప్రధానమంత్రి విడుదల చేశారు. ఈ క్లిష్ట సమయాల్లో యూఏఈకి భారతదేశం సంఘీభావంగా నిలుస్తుందన్నారు. ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ దాడుల వల్ల జరిగిన ప్రాణనష్టానికి మోదీ సంతాపం తెలిపారు. ఈ ఉద్రిక్తతలను తగ్గించడం, ప్రాంతీయ శాంతి, భద్రత, స్థిరత్వానికి మద్దతు ఇస్తామని వెల్లడించారు.

**భారతీయులను తీసుకురావడంపై చర్చలు :** ప్రస్తుతం మిడిల్ ఈస్ట్‌లో పరిస్థితి అస్థిరంగా, ఆందోళనకరంగా ఉంది. ఇలాంటప్పుడు విమాన సర్వీసుల రాకపోకలు ముప్పును కలిగిస్తాయి. అయితే, గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న భారతీయులను సురక్షితంగా తిరిగి తీసుకురావడంపై మేం దృష్టి సారించాం. దీనిపై అత్యున్నత స్థాయిలో చర్చలు జరుగుతున్నాయి. తప్పకుండా ప్రవాస భారతీయులకు ప్రభుత్వం మద్దతును అందిస్తుంది అని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి వెల్లడించారు.

**భారతీయ పౌరులకు సహాయం చేయడానికి చర్యలు : భద్రతా కేబినెట్ కమిటీ :** మిడిల్ ఈస్ట్‌లో సైనిక ఘర్షణ, భారతీయ పౌరుల భద్రతపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన భద్రతా కేబినెట్ కమిటీ (సీసీఎస్) సమీక్షా సమావేశాన్ని నిర్వహించింది. గల్ఫ్ దేశాల్లోని భారతీయుల భద్రతపై ఈ కమిటీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ పరిణామాల వల్ల ప్రభావితం అవుతున్న భారతీయ పౌరులకు సహాయం చేయడానికి అవసరమైన, ఆచరణీయమైన చర్యలు చేపట్టాలని సంబంధిత విభాగాలన్నింటికీ ఆదేశాలు జారీచేసింది. గల్ఫ్ దేశాల మీదుగా రాకపోకలు సాగించే భారతీయ ప్రయాణికులు ఎదుర్కొంటున్న సవాళ్లు, ప్రాంతీయ భద్రత, వాణిజ్య కార్యకలాపాలపై పడే ప్రభావాలపైనా ఈ సమావేశంలో చర్చించారు.

**మేం దుబాయ్‌లో ఇరుక్కుపోయాం :** మేం హాలిడే ట్రిప్ కోసం కుటుంబాలతో కలిసి దుబాయ్‌కు వచ్చాం. మార్చి 1న మేం రాజస్థాన్‌కు తిరిగి వెళ్లాల్సి ఉంది. కానీ అకస్మాత్తుగా విమాన సర్వీసులు రద్దు అయ్యాయి. దీంతో దుబాయ్‌లోని హోటల్‌లో ఉంటున్నాం. ఇక్కడ హోటల్ ఛార్జీలు, అదనపు ట్యాక్సులు భారీ గా ఉన్నాయి. ఆహార ఏర్పాట్లకూ బాగానే ఖర్చు వస్తోంది. ప్రస్తుతం దుబాయ్‌లో అత్యవసర సేవలు మాత్రమే నడుస్తున్నాయి. దాడుల భయంతో మేం హోటల్ బయటికి వెళ్లడం లేదు. మాలాగ విదేశాల్లో ఇరుక్కుపోయిన భారతీయ టూరిస్టులకు భారత ప్రభుత్వం మద్దతును అందించాలి అని రాజస్థాన్‌లోని బరాన్ జిల్లాకు చెందిన వ్యాపారులు నరేంద్ర ఖండేల్వాల్, నావల్ కిశోర్ గార్గ్ ఇంటర్నెట్ కాల్ ద్వారా చెప్పారు.

**వాళ్లు సురక్షితంగా తిరిగి రావాలని ప్రార్థిస్తున్నాం:** మా కుటుంబం దుబాయ్‌లో సురక్షితంగానే ఉంది. కానీ విమానాల రాకపోకలకు సంబంధించిన పరిస్థితి అస్పష్టంగా ఉండటంతో ఆందోళన కలుగుతోంది. ఇక్కడి బంధువులు, శ్రేయోభిలాషులు నిరంతరం వాళ్లతో మాట్లాడుతున్నారు. వారు సురక్షితంగా తిరిగి రావాలని ప్రార్థిస్తున్నారు అని రాజస్థాన్‌లోని బరాన్ జిల్లాకు చెందిన నావల్ కిశోర్ గార్గ్ సోదరుడు పవన్ కుమార్ తెలిపారు.

**దుబాయ్‌లో చిక్కుకున్న 23 మహారాష్ట్ర పౌరులు :** మహారాష్ట్రలోని థాణె నుంచి 23 మంది కలిసి దుబాయ్ టూర్‌కు వచ్చాం. ఈ టూర్‌కు వచ్చిన వారిలో 12 మంది సీనియర్ సిటిజన్లు ఉన్నారు. మార్చి 1నే మేం మహారాష్ట్రకు తిరిగి చేరాల్సి ఉంది. కానీ అకస్మాత్తుగా దుబాయ్‌లో విమాన సర్వీసులు రద్దయ్యాయి. భారతదేశానికి సురక్షితంగా తిరిగి వెళ్లడానికి మాకు సహాయాన్ని అందించాలని భారత విదేశాంగ శాఖను కోరాం. ఈ పరిస్థితుల్లో భారత ప్రభుత్వం మాకు ఆర్థిక, రవాణా సహాయాన్ని చేయాలి అని దుబాయ్‌లో చిక్కుకున్న రమేష్ ధల్వే తెలిపారు.

**80 మందికిపైగా విద్యార్థులు అక్కడే ఇరుక్కుపోయారు :** మేం మహారాష్ట్రలోని పుణెలో నిర్వహించే ఇందిరా స్కూల్ ఆఫ్ బిజినెస్ స్టడీస్‌కు చెందిన 80 మందికిపైగా ఎంబీఏ విద్యార్థులు, నలుగురు ఫ్యాకల్టీ సభ్యులు దుబాయ్ టూరుకు వెళ్లారు. విమాన సర్వీసులు రద్దు కావడంతో వాళ్లంతా దుబాయ్‌లోని హోటల్‌లో ఉంటున్నారు. ఈ సమాచారాన్ని మేం భారత విదేశాంగ శాఖ, పౌర విమానయాన శాఖలకు అందించాం. వారిని భారత్‌కు తీసుకొచ్చే ఏర్పాట్లు చేయమని కోరాం అని ఇందిరా స్కూల్ ఆఫ్ బిజినెస్ స్టడీస్ ఛైర్‌పర్సన్ తరితా శంకర్, డీన్ జనార్దన్ పవార్ తెలిపారు.

**చేతిలో దిర్హంలు లేక అవస్థలు పడుతున్నాం:** నేను పంజాబ్‌లోని బటిండాలో ఉన్న ఒక విద్యాసంస్థలో ప్రిన్సిపల్‌ను. మేం దుబాయ్ టూరుకు వచ్చి ఇరుక్కుపోయాం. అకస్మాత్తుగా విమాన సర్వీసును రద్దు చేశాం. ఇలా జరుగుతుందని మాకు తెలియదు కదా. దుబాయ్ టూర్ ఇక ముగుస్తుందని, మేం దిర్హం కరెన్సీ మొత్తం ఖర్చు చేశాం. ఇప్పుడు మా చేతిలో దిర్హం కరెన్సీ లేదు. దీంతో ఖర్చుల కోసం ఇబ్బంది అవుతోంది. కనీసం మెడిసిన్స్ కొనలేకపోతున్నాం. చాలామంది ప్రయాణికులు అనారోగ్యంతో ఉన్నారు. మాకు సహాయం చేయాలని భారత ప్రభుత్వాన్ని కోరుతున్నాం అని నీరు గార్గ్ తెలిపారు.

# అమెరికాతో చర్చలు జరిపే ప్రసక్తే లేదు

- ఎక్స్‌లో పోస్టులో వెల్లడించిన ఇరాన్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యదర్శి అలీ లరిజానీ
- అమెరికా సైనికులను లక్ష్యంగా చెలరేగుతున్న ఇరాన్ సమర్థిత మిలిటెంట్ గ్రూపులు
- యుద్ధంలో అమెరికాతో కలసి నడుస్తామన్న గల్ఫ్, ఐరోపా దేశాలు

న్యూఢిల్లీ : ఇజ్రాయెల్-అమెరికాతో సైనిక ఘర్షణ వేళ ఇరాన్ కీలక ప్రకటన విడుదల చేసింది. ఇక అమెరికాతో చర్చలు జరిపే ప్రసక్తే లేదని ఇరాన్ ప్రభుత్వ అత్యున్నత స్థాయి భద్రతా వ్యవహారాల అధికారి అలీ లారిజానీ వెల్లడించారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. మరోవైపు సోమవారం ఉదయం నుంచి ఇరాన్ సమర్థిత మిలిటెంట్ గ్రూపులు కూడా అరబ్ దేశాలు, ఇజ్రాయెల్‌తో పాటు అమెరికా సైనిక స్థావరాలపై దాడులు మొదలుపెట్టాయి. డ్రోన్లు, మిస్సైళ్లతో అవి ఎటాక్స్ చేస్తున్నాయి. మిడిల్ ఈస్ట్ ప్రాంతంలోని అమెరికా సైనిక స్థావరాల్లో ఉన్న సైనికులను టార్గెట్‌గా చేసుకొని తమ దాడులను కొనసాగిస్తామనే హెచ్చరికలను ఇరాన్ సమర్థిత మిలిటెంట్ గ్రూపులు జారీ చేశాయి. ఇరాన్‌పైనా అమెరికా - ఇజ్రాయెల్ వైమానిక దాడులు కొనసాగుతున్నాయి. ఈ దాడులకు ప్రతిగా ఇరాన్ సైతం ప్రతిదాడులను చేస్తోంది.

**యుద్ధంలోకి ఎంట్రీ ఇస్తాం : గల్ఫ్, ఐరోపా దేశాలు**

ఈ నేపథ్యంలో గల్ఫ్ దేశాలు కీలక ప్రకటన విడుదల చేశాయి. ఇరాన్ చేస్తున్న దాడులకు తాము కలిసికట్టుగా సరైన సమాధానం ఇస్తామని వెల్లడించాయి. ఈ యుద్ధంలో అమెరికాతో కలిసి పనిచేసేందుకు తాము సిద్ధమని బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ ప్రకటించాయి. ఇరాన్‌ను నిలువరించేందుకు అమెరికాకు తమ వంతు సాయాన్ని అందిస్తామని అవి వెల్లడించాయి. ఇరాన్ పూర్తి నిర్లక్ష్యంగా అన్ని అరబ్ దేశాలపై దాడులు చేస్తోందని ఆ మూడు ఐరోపా దేశాలు ఆరోపించాయి. కువైట్‌లోని అమెరికా సైనిక స్థావరంపై ఇరాన్ జరిపిన దాడిలో ముగ్గురు అమెరికన్ సైనికులు చనిపోయారు. ఈ మరణాలకు ప్రతీకారం తీర్చుకుంటామని ట్రంప్ ప్రతిజ్ఞ చేశారు. ఈవిధంగా సైనిక ఘర్షణతో యావత్ పశ్చిమాసియా ప్రాంతం అట్టుడుకుతోంది. అరబ్, ఐరోపా దేశాలు కూడా ఈ యుద్ధంలోకి ప్రవేశిస్తే, సైనిక ఘర్షణ పరిధి మరింత పెరుగుతోందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.ఇరాక్‌లోని ఇరాన్ సమర్థిత మిలిటెంట్ గ్రూపులు బాగ్దాద్ ఎయిర్‌పోర్టులో ఉన్న అమెరికా సైనికులను లక్ష్యంగా చేసుకొని సోమవారం దాడులు చేశాయి. ఆదివారం రోజు ఇరాక్‌లోని ఇర్బిల్‌లో ఉన్న అమెరికా సైనిక స్థావరంపైనా అవి ఎటాక్స్ చేశాయి.తమ దేశంలోని బ్రిటన్ సైనిక స్థావరంపైనా ఒక డ్రోన్ దాడి జరిగిందని సైప్రస్ దేశం ప్రకటించింది. ఈ దాడి కూడా ఇరాన్ సమర్థిత మిలిటెంట్ గ్రూపులదే అయి ఉంటుందని భావిస్తున్నారు.సోమవారం తెల్లవారుజాము నుంచి లెబనాన్‌లోని హిజ్బుల్లా మిలిటెంట్లు ఇజ్రాయెల్‌పై మిస్సైల్ ఎటాక్స్‌ను మొదలుపె ట్టారు. ఖమేనీని హత్య చేసినందున, దాదాపు ఏడాది తర్వాత తాము తొలిసారిగా ఇజ్రాయెల్‌పై దాడులను మొదలుపెడు తున్నామని మిలిటెంట్ సంస్థ హిజ్బుల్లా ప్రకటించింది. హిజ్బుల్లా సంధించిన రాకెట్లు, మిస్సైళ్లు ఖాళీ ప్రదేశాల్లోనే పడ్డాయని ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. ఒక మిస్సైల్‌ను తాము గాల్లోనే పేల్చేశామని పేర్కొంది. హిజ్బుల్లా దాడులకు ప్రతిగా లెబనాన్‌లోని పలు ప్రాంతాలపై ఇజ్రాయెల్ ప్రతిదాడు లు చేసింది. లెబనాన్ సరిహద్దుల్లో ఉన్న 50 గ్రామాలను ఖాళీ చేసి వెళ్లిపోవాలని, అక్కడి ప్రజలకు ఇజ్రాయెల్ అల్టిమేటం ఇచ్చింది. ఆ ప్రాంతాల్లోని హిజ్బుల్లా మిలిటెంట్ల ఏరివేతకు ముమ్మర సైనిక ఆపరేషన్ నిర్వహిస్తామని ప్రకటించింది.



**ఇరాన్ మిస్సైల్ యూనిట్లపై అమెరికా ఫోకస్ :** ఇరాన్ ప్రధాన బలం మిస్సైళ్లు, డ్రోన్లే. వాటిని తయారు చేసే, నిల్వ చేసే యూనిట్లు లక్ష్యంగా ప్రస్తుతం అమెరికా, ఇజ్రాయెల్ దాడులు చేస్తున్నాయి. ఇరాన్ బాలిస్టిక్ మిస్సైళ్లను తయారు చేసే యూనిట్లపై బీ-2 స్టెల్త్ బాంబర్లతో 2వేల పౌండ్ల బాంబులను వేశామని అమెరికా సైన్యం వెల్లడించింది. తమ దాడుల్లో ఇరాన్‌కు చెందిన 9 యుద్ధ నౌకలు మునిగిపోయాయని తెలిపింది. ఇరాన్ నౌకాదళానికి చెందిన ప్రధాన కార్యాలయం కూడా తీవ్రంగా దెబ్బతిందని పేర్కొంది. ఇరాన్‌లో తాము చేయాల్సింది చాలా ఉందని, ఆ లక్ష్యాలన్నీ నెరవేరే వరకు ఈసారి సైనిక ఘర్షణ కొనసాగుతుందని ట్రంప్ ఇప్పటికే తేల్చి చెప్పారు. అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో ఫిబ్రవరి 28 నుంచి ఇప్పటివరకు ఇరాన్‌లో చనిపోయిన వారి సంఖ్య 200 దాటిందని అంటున్నారు.

# రాజధాని బీరుట్‌పై ఇజ్రాయెల్ క్షిపణులతో దాడి

- ఇజ్రాయెల్పై దాడి చేసినట్లు హెజ్బొల్లా విభాగం ప్రకటించిన కొద్ది గంటలకే చర్యలు



పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు సోమవారం మరింత పెరిగాయి. లెబనాన్‌లో ఇరాన్ మద్దతు ఉన్న హెజ్‌బొల్లా మిలిటెంట్ సంస్థ స్థావరాల లక్ష్యంగా ఇజ్రాయెల్ భీకర దాడులు చేపట్టింది. ఈ దాడుల్లో సుమారు 31 మంది మృతి చెందారు. మరో 149 మంది గాయపడినట్లు లెబనాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. రాజధాని బీరుట్‌లో పలు భవనాలు ధ్వంసమయ్యాయి. ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ మృతికి ప్రతీకారంగా హెజ్‌బొల్లా మిలిటెంట్ సంస్థ ఇజ్రాయెల్ సరిహద్దు దిశగా క్షిపణులను ప్రయోగించింది. దీంతో ఇజ్రాయెల్, లెబనాన్పై ప్రతి దాడులకు దిగింది.

**హెజ్బొల్లా నేతలపై లక్ష్యంగా దాడులు**

లెబనాన్ జరిపిన దాడులకు ప్రతిస్పందనగా ఈ చర్యలు చేపట్టినట్లు ఇజ్రాయెల్ వైమానిక దళం (ఐఏఎఫ్) ఎక్స్లో వరుస పోస్టులు చేసింది. కొద్దిసేపటి క్రితం వైమానిక దళం బీరూట్ ప్రాంతంలో హెజ్బొల్లా ఉగ్ర సంస్థకు చెందిన సీనియర్ ఉగ్రవాదులే లక్ష్యంగా దాడులు చేపట్టాం. అదే సమయంలో, దక్షిణ లెబనాన్‌లో హెజ్బొల్లా చెందిన ఒక కీలక ఉగ్రవాదిని ఐడీఎఫ్ లక్ష్యంగా చేసుకుంది. మరిన్ని వివరాలు త్వరలో వెల్లడిస్తాం అని ఐఏఎఫ్ తెలిపింది. మరో పోస్ట్లో లెబనాన్ నుంచి ఇజ్రాయెల్ భూభాగంలోకి పలు డ్రోన్లు క్షిపణులు దూసుకొచ్చాయని ఐఏఎఫ్ తెలిపింది. వాటిలో కొన్ని నిర్మానుష్య ప్రాంతాల్లో పడ్డాయని పేర్కొంది. కొన్ని సందర్భాల్లో హెచ్చరిక సైరన్లు మోగించలేదని స్పష్టం చేసింది. ఎలాంటి గాయాలు లేదా ఆస్తి నష్టం జరగలేదని తెలిపింది.

**ఉత్తర ఇజ్రాయెల్‌లో సైరన్లు మోగింపు**

మరోవైపు దాడులను ఇజ్రాయెల్ రక్షణ దళం (ఐడీఎఫ్) ధ్రువీకరించింది. లెబనాన్ అంతటా హెజ్బొల్లా లక్ష్యాలపై దాడులు కొనసాగిస్తున్నట్లు ప్రకటించింది. ఇజ్రాయెల్ రాష్ట్రానికి ముప్పు లేదా ఉత్తర ప్రాంత నివాసులకు హాని కలిగించడానికి అనుమతించదని పేర్కొంది. హెజ్‌బొల్లా స్థావరాలపై మరిన్ని దాడులు చేపడతామని ప్రకటించింది. ఇళ్లను ఖాళీ చేసి, సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని లెబనాన్‌లోని బెకా లోయలో ఉన్న 50కి పైగా గ్రామాల ప్రజలకు హెచ్చరించింది. ఉత్తర ఇజ్రాయెల్‌పై దాడులకు ప్రతిస్పందనగా, లెబనాన్ అంతటా హెజ్బొల్లా లక్ష్యాలపై ఐడీఎఫ్ దాడులు కొనసాగిస్తోంది. హెజ్బొల్లా ఇరాన్ పాలన తరపున పనిచేస్తూ, ఇజ్రాయెల్ పౌరులపై కాల్పులు జరిపి లెబనాన్‌ను విధ్వంస దిశగా నడిపిస్తోంది. ఆపరేషన్ రోరింగ్ లయన్లో భాగంగా ఇలాంటి పరిస్థితులకు మా బలగాలు సిద్ధమయ్యాయి. అన్ని దిశలుగా జరిగే యుద్ధ పరిస్థితులకు సన్నద్ధంగా ఉన్నాం అని ఐడీఎఫ్ పోస్టులో పేర్కొంది. లెబనాన్ భూభాగం నుంచి ప్రయోగాలు జరిగిన తరువాత ఉత్తర ఇజ్రాయెల్‌లోని పలు ప్రాంతాల్లో సైరన్లు మోగినట్లు ధృవీకరించింది. పూర్తి వివరాలు పరిశీలనలో ఉన్నాయని వెల్లడించింది.

**హెజ్బొల్లా విభాగం ప్రకటన** ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతికి ప్రతీకారంగా ఇజ్రాయెల్పై హెజ్‌బొల్లా మిలిటెంట్ సంస్థ దాడులకు దిగింది. ఆదివారం రాత్రి ఇజ్రాయెల్ సరిహద్దు దిశగా క్షిపణులను ప్రయోగించినట్లు అల్ మనార్ నెట్వర్క్ తెలిపింది. సోమవారం తెల్లవారుజామున ఈ విషయాన్ని వెల్లడించింది. హెజ్‌బొల్లా విభాగం ఈ ప్రకటన చేసిన కొన్ని గంటల్లోనే దక్షిణ బీరుట్‌లోని అనేక గ్రామాలు సహా హెజ్‌బొల్లా స్థావరాలపై ఐడీఎఫ్ విరుచుకుపడింది. ఇంకా ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతునే ఉన్నాయి.

# అమెరికా, ఇజ్రాయెల్ దాడులు

**ఇరాన్‌లో 555 మంది మృతి**

**- ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు**



ఇరాన్ : ఇరాన్‌పై అమెరికా- ఇజ్రాయెల్ సంయుక్తంగా కొనసాగిస్తున్న దాడులతో భారీ ప్రాణనష్టం సంభవిస్తోంది. ఇప్పటి వరకు 555 మంది ప్రాణాలు కోల్పోయారు. వందలాది మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ మేరకు ఇరాన్ రెడ్ క్రెసెంట్ సొసైటీ సోమవారం వెల్లడించింది. గాయపడిన వారిని సమీప ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపింది. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి దేశంలోని 131 నగరాలు వైమానిక దాడులకు గురయ్యాయని రెడ్ క్రెసెంట్ చెప్పింది. అనేకచోట్ల నివాస భవనాలు, ప్రభుత్వ కార్యాలయాలు, మౌలిక వసతులు దెబ్బతిన్నాయి. ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అనేక కుటుంబాలు సురక్షిత ప్రాంతాలకు తరలిపోతున్నాయి. రక్షణ సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు సహాయక చర్యలను ముమ్మరం చేశారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటకు తీసే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

**కువైట్‌లోని అమెరికా ఎంబసీపై ఇరాన్ డ్రోన్ దాడి..! :** న్యూఢిల్లీ : ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడులతో పశ్చిమాసియా అల్లకల్లోలంగా మారింది. తమ సుప్రీం లీడర్ ఖమేనీ హత్యకు ప్రతీకారంగా ఇరాన్ దాడులు చేపట్టింది. దీంతో పరిస్థితులు మరింత దిగజారాయి. కువైట్‌లోని అమెరికా ఎంబసీపై ఇరాన్ డ్రోన్ దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ ప్రాంతంలో పొగ దట్టంగా అలముకుంది. అంబులెన్స్‌లు, అగ్నిమాపక యంత్రాలు అక్కడికి చేరుకున్నట్లు పలు అంతర్జాతీయ కథనాలు వెల్లడించాయి.

**దుబాయ్, దోహాల్లో పేలుళ్లు..** మరోవైపు, ఇరాన్ డ్రోన్ దాడులతో బహ్రెయిన్ రాజధాని మనామాతో పాటు దుబాయ్, దోహా, అబుదాబిలోని పలు ప్రాంతాల్లో సోమవారం ఉదయం పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. ఇరాక్‌లోని ఎయిర్‌పోర్టు సమీపంలో రెండు డ్రోన్లను ఆ దేశ గగనతల రక్షణ వ్యవస్థలు కూల్చేశాయి. సైప్రస్‌లోని బ్రిటన్ నౌకాదళ స్థావరంపై డ్రోన్ దాడి జరిగింది. ఈ దాడిలో స్వల్ప నష్టమే జరిగిందని సైప్రస్ ప్రభుత్వం వెల్లడించింది. ఇక, ఇజ్రాయెల్‌లో సైరన్ల మోత మోగుతోంది. ఇరాన్ నుంచి వచ్చే క్షిపణులను తమ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ అడ్డుకుంటోందని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ వెల్లడించాయి.

**పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు..**

# నెతన్యాహుకు మోదీ ఫోన్



న్యూఢిల్లీ : పశ్చిమాసియాలో ఉద్రిక్తతలపై భారత ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తోంది. ప్రస్తుత పరిస్థితులపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తో ప్రధాని నరేంద్రమోదీ ఫోన్‌లో మాట్లాడారు. "పౌరుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరాం. అలాగే ఘర్షణలను సాధ్యమైనంత త్వరగా ముగించాల్సిన అవసరాన్ని పునరుద్ఘాటించాం" అని తమ సంభాషణ గురించి మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ఇదిలాఉంటే.. ఆదివారం రాత్రి భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ భేటీకి మోదీ అధ్యక్షత వహించారు. దేశ భద్రత, వ్యూహాత్మక అంశాలపై నిర్ణయం తీసుకునే అత్యున్నత కమిటీ ఇది. పశ్చిమాసియాలో ఘర్షణల వల్ల తలెత్తిన పరిణామాలపై ఆ సందర్భంగా చర్చించారు. అమెరికా-ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రతీకార దాడులు చేస్తోంది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ () పైకి కూడా క్షిపణులు, డ్రోన్లు ప్రయోగించింది. దాంతో ఆ దేశంలో పలువురు భారతీయులు చిక్కుకుపోయారు. ఈ నేపథ్యంలో యూఈఏ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌తో మోదీ ఫోన్‌లో మాట్లాడారు. ఇరాన్ దాడుల్ని ఖండించారు. యూఏఈకి అండగా ఉంటామని సంఘీభావం ప్రకటించారు. అలాగే తమ పౌరులను జాగ్రత్తగా చూసుకుంటున్నందుకు షేక్ మహమ్మద్‌కు కృతజ్ఞత తెలిపారు.

## హార్ముజ్ మూసివేతతో స్తంభించిన చమురు రవాణా

**ఇరాన్ వెసర్స్ అమెరికా- ఇజ్రాయెల్ యుద్ధం కొనసాగితే రేట్లు మరింత పైకి**


న్యూఢిల్లీ : ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా యుద్ధం ప్రభావంతో ముడి చమురు ధరలు దాదాపు 10 శాతం పెరిగాయి. ఒక బ్యారెల్ ముడి చమురు ధర రూ.7,169 (78.52 డాలర్ల)కి చేరింది. ఈ సైనిక ఘర్షణ పరిమిత స్థాయిలోనే కొనసాగినా, త్వరలోనే బ్యారెల్ ముడి చమురు ధర రూ.9,100 - రూ.10,500 రేంజుకు పెరగొచ్చని మార్కెట్ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఒకవేళ సముద్ర మార్గంలో ఆయిల్ ట్యాంకర్ల రాకపోకలకు అవాంతరం వాటిల్లే స్థాయికి సైనిక ఘర్షణ తీవ్రతరమైతే, బ్యారెల్ ముడి చమురు ధర రూ.11,000 - రూ.13,000 రేంజుకు పెరుగుతుందని అంటున్నారు. ఈ యుద్ధంలోకి మరిన్ని దేశాలు దిగి, దీర్ఘకాలం పాటు సైనిక ఘర్షణ కొనసాగే పరిస్థితులు ఏర్పడితే బ్యారెల్ ముడి చమురు రేటు రూ.14వేలు దాటే ముప్పు ఉంటుందని విశ్లేషిస్తున్నారు.

**హార్ముజ్ జలసంధి మూసివేత ఎఫెక్ట్ :** ఇరాన్‌పై అమెరికా - ఇజ్రాయెల్ దాడులు, ప్రతిఘటిస్తూ ఇరాన్ చేస్తున్న ఎటాక్స్‌తో మిడిల్ ఈస్ట్ ప్రాంతం అట్టుడుకుతోంది. చాలా అరబ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపైనా ఇరాన్ మిస్సైళ్లు, డ్రోన్లతో విరుచుకుపడుతోంది. ఈనేపథ్యంలో ఆయా అరబ్ దేశాల నుంచి సముద్ర మార్గంలో ముడి చమురు సప్లైలకు విఘాతం కలుగుతోంది. కీలకమైన హార్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేసింది. ఈ జలసంధి మీదుగా వెళ్లేందుకు యత్నించిన రెండు ముడి చమురు ట్యాంకర్లపై ఇరాన్ సైన్యం దాడి కూడా చేసింది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి రోజు సప్లై అయ్యే ముడి చమురులో 20 శాతం హార్ముజ్ జలసంధి మీదుగానే వెళుతుంది. ఈ ఇరుకైన జలసంధి ఇరాన్ పరిధిలో ఉంది. సౌదీ అరేబియా, కువైట్, ఇరాక్, ఖతర్, బహ్రెయిన్, యూఏఈ దేశాల నుంచి ముడి చమురు సప్లై కోసం ఈ జలసంధి కీలకమైంది. ప్రస్తుతం హార్ముజ్ మీదుగా ఆసియా దేశాలకు ముడి చమురును అరబ్ దేశాలు రవాణా చేయలేని పరిస్థితి ఏర్పడింది. అందుకే ఇప్పుడు ముడి చమురు ధరలు పెరిగాయి. ఇరాన్‌తో అమెరికా-ఇజ్రాయెల్ సైనిక ఘర్షణ కొనసాగినన్ని నాళ్లు క్రూడ్ ఆయిల్ రేట్లు పైపైకే వెళ్తాయని మార్కెట్ వర్గాలు అంటున్నాయి.

**ప్రజలపై పెరగనున్న భారం :** గత శుక్రవారం (ఫిబ్రవరి 27) నాటికి ఒక బ్యారెల్ ముడి చమురు ధర రూ.6,121 (67 డాలర్లు) మాత్రమే ఉంది. రెండు రోజుల్లోనే అది 7.3 శాతం పెరిగి రూ.7,169కి చేరింది. ఈ పెరిగిన ధరల ప్రభావం వాహనదారులపై పడనుంది. ప్రత్యేకించి సరుకు రవాణా రంగంపై ఎక్కువ ఎఫెక్ట్ ఉంటుంది. సరుకు రవాణా ఛార్జీలు పెరిగితే, నిత్యావసరాల రేట్లు కూడా పెరిగిపోతాయి. చివరకు ఈ ధరాభారాన్ని సామాన్య ప్రజలే భరించాల్సి వస్తుంది. వెరసి, దేశంలో మళ్లీ ద్రవ్యోల్బణం పెరిగిపోతుంది.

**రంగంలోకి ఒపెక్ కీలక ప్రకటన :** ఇరాన్ సైతం ప్రతిరోజూ 1.6 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురును ఎగుమతి చేస్తుంటుంది. ఇందులో సింహభాగం చైనాకే చేరుతుంటుంది. ప్రస్తుతం యుద్ధంలో ఉన్నందున ఇరాన్ నుంచి చైనాకు చమురు సప్లై స్తంభించింది. ఈ పరిస్థితుల్లో చమురు అవసరాల కోసం అరబ్ దేశాల వైపు చైనా చూస్తోంది. తమకు చమురు కావాలంటూ భారీ ఆర్డర్లు ఇస్తోంది. ఈనేపథ్యంలో ముడి చమురును సప్లై చేసే ఒపెక్ కూటమిలోని 8 దేశాలు ఆదివారం రోజు (మార్చి 1న) కీలకమైన ప్రకటన చేశాయి. ప్రపంచ మార్కెట్ చమురు అవసరాలను తీర్చేందుకు తాము ఏప్రిల్ నెలలో ప్రతిరోజు 2.06 లక్షల బ్యారెళ్ల ముడి చమురును ఉత్పత్తి చేస్తామని వెల్లడించాయి. ఒపెక్ కూటమిలో సౌదీ అరేబియా, రష్యా, ఇరాక్, యూఏఈ, కువైట్, కజకిస్తాన్, అల్జీరియా, ఒమన్ ఉన్నాయి.

**ఒపెక్ ఉత్పత్తిని పెంచనుండటం సానుకూల అంశం :** "ఒపెక్ దేశాలు ముడి చమురు ఉత్పత్తిని పెంచనుండటం సానుకూల అంశం. అవి ఉత్పత్తిని పెంచాక, ప్రత్యామ్నాయ మార్గాల్లో అన్ని దేశాలకు ఆయిల్‌ను సప్లై చేస్తాయి. దీనివల్ల మళ్లీ చమురు రేట్లు తగ్గిపోతాయి. ఇది ప్రజలకు ఉపశమనం కలిగించే అంశం".




### గల్ఫ్‌లో చిక్కుకున్న ప్రవాసాంధ్రులను

# సురక్షితంగా రప్పించాలి



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : మధ్య ప్రాశ్చ్య దేశాల్లో నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో అక్కడ చిక్కుకున్న ప్రవాస ఆంధ్రులను సురక్షితంగా స్వదేశానికి తీసుకురావాలని మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వేలాది మంది గల్ఫ్ దేశాల్లో ఉపాధి కోసం పనిచేస్తున్నారని, ప్రస్తుతం అక్కడ ఉద్రిక్త పరిస్థితుల కారణంగా భద్రతా సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. పలు విమానాశ్రయాల్లో ఆంక్షలు, విమాన సర్వీసుల రద్దుతో చాలా మంది ప్రవాసాంధ్రులు అక్కడే చిక్కుకుపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ప్రవాసాంధ్రుల పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని ప్రత్యేక ఏర్పాట్ల ద్వారా వారిని రాష్ట్రానికి తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే గల్ఫ్ దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలతో సంప్రదింపులు జరిపి భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు.

అదేవిధంగా అక్కడి పరిస్థితులపై కుటుంబ సభ్యులకు నిరంతరం సమాచారం అందించేలా రాష్ట్రంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, హెల్ప్‌లైన్ నంబర్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రవాసాంధ్రుల భద్రత రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్న వైఎస్ జగన్, సంక్షోభ సమయంలో రాజకీయాలకు అతీతంగా స్పందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# పశ్చిమాసియా ఉద్రిక్తతలు!

- పశ్చిమాసియా యుద్ధం ప్రభావం
- గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న రాష్ట్ర ప్రజలు
- విమాన సర్వీసుల రద్దు, అనిశ్చితి వాతావరణం...
- సౌదీ, దుబాయ్, ఖతార్, కువైట్‌లలో వేలాది మంది ఆందోళన
- ఆందోళన వద్దని భరోసా ఇచ్చిన ప్రభుత్వం

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : శ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధ వాతావరణం గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న రాష్ట్ర ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా సౌదీ అరేబియా,దుబాయ్, ఖతార్, కువైట్ తదితర దేశాల్లో వేలాది మంది తెలుగు ప్రజలు ఉపాధి కోసం నివసిస్తున్నారు. యుద్ధ ఉద్రిక్తతల నేపథ్యంలో కొన్ని దేశాల్లో భద్రతా హెచ్చరికలు జారీ కావడం, పలు అంతర్జాతీయ విమాన సర్వీసులు రద్దు కావడం వల్ల స్వదేశానికి రావాలనుకున్న వారు అక్కడే చిక్కుకుపోయారు. కొందరు వీసా గడువు ముగిసే దశలో ఉండగా, మరికొందరు ఉద్యోగ ఒప్పందాలు పూర్తవడంతో తిరుగు ప్రయాణానికి సిద్ధమయ్యారు. అయితే విమాన రాకపోకల్లో అంతరాయం కలగడంతో వారు తీవ్ర ఆందోళనలో ఉన్నారు.

ఆర్థిక ఇబ్బందులు, కుటుంబాల్లో ఆందోళన

**ఉపాధి, వీసా సమస్యలు :** గల్ఫ్ దేశాల్లో ఉన్న రాష్ట్ర ప్రజల్లో చాలామంది కాంట్రాక్ట్ ఉద్యోగులు, కార్మికులు, చిన్న వ్యాపారులు. కొందరి ఉద్యోగ ఒప్పందాలు ముగిసినా తిరుగు ప్రయాణం సాధ్యపడటం లేదు. మరికొందరి వీసా గడువు సమీపించడంతో ఆందోళన నెలకొంది. విమానాల లభ్యత లేకపోవడం, టికెట్ల ధరలు పెరగడం వంటి సమస్యలు మరింత భారంగా మారాయి.

కుటుంబాల్లో ఆందోళన వాతావరణం

రాష్ట్రంలోని పల్లెలు, పట్టణాల్లో గల్ఫ్ దేశాల్లో ఉన్న వారి కుటుంబాలు టీవీ వార్తలు, సోషల్ మీడియా సమాచారం చూస్తూ ఆందోళన చెందుతున్నాయి. ప్రతిరోజూ ఫోన్ కాల్స్, వీడియో కాల్స్ ద్వారా సమాచారం తెలుసుకుంటున్నా భయాందోళనలు తగ్గడం లేదు. కొన్ని ప్రాంతాల్లో పనులు తగ్గిపోవడంతో ఆదాయం నిలిచిపోయిందనే సమాచారం కూడా వస్తోంది.

**ప్రభుత్వ చర్యలు :** విదేశాంగ శాఖ ద్వారా భారత రాయబార కార్యాలయాలతో సంప్రదింపులు కొనసాగుతున్నాయని అధికారులు చెబుతున్నారు. అవసరమైతే ప్రత్యేక విమానాల ఏర్పాటుపై చర్యలు తీసుకునే అవకాశముందని సమాచారం. ఇప్పటికే హెల్ప్‌లైన్ నంబర్లు విడుదల చేసి, సమస్యల్లో ఉన్నవారు సంప్రదించాలని సూచించారు.

**నిపుణుల అభిప్రాయం**

పశ్చిమాసియా ప్రాంతంలో ఉద్రిక్తతలు మరింత పెరిగితే వాణిజ్య, ఉపాధి రంగాలపై ప్రభావం పడే అవకాశముందని నిపుణులు చెబుతున్నారు. పరిస్థితులు చక్కబడే వరకు అక్కడ ఉన్న వారు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. పశ్చిమాసియా యుద్ధం ప్రభావం గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న రాష్ట్ర ప్రజల జీవితాలపై ప్రత్యక్షంగా పడుతోంది. ప్రభుత్వ సహాయం, సమయోచిత చర్యలతో వారి భద్రత, స్వదేశ ప్రయాణం సులభతరం కావాలని కుటుంబ సభ్యులు కోరుకుంటున్నారు.

**సీఎం చంద్రబాబు నాయుడు కీలక ఆదేశాలు :** పశ్చిమాసియాలో తలెత్తిన యుద్ధం నేపథ్యంలో అక్కడ చిక్కుకున్న రాష్ట్ర ప్రజలను సురక్షితంగా తీసుకురావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. దీనిపై ఆర్టీజీఎస్ అధికారులు, ఏపీఎన్ఆర్టీ ప్రతినిధులతో క్యాంపు కార్యాలయంలో సమీక్షించారు. సౌదీ అరేబియా, దుబాయ్, ఖతార్, కువైట్ తదితర దేశాల్లోని రాష్ట్ర ప్రజలను తిరిగి రాష్ట్రానికి రప్పించేందుకు కేంద్రంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. యుద్ధం, విమాన సర్వీసుల రద్దు కారణంగా అక్కడ చిక్కుకుపోయిన వారిని సంప్రదించి, తక్షణ సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని సీఎం నిర్దేశించారు. సహాయక చర్యల విషయంలో ఏపీ ఎన్ఆర్టీ, ఆర్టీజీఎస్ కలిసి పనిచేయాలని, నిరంతరం పరిస్థితిని పర్యవేక్షించాలని అధికారులకు సీఎం చెప్పారు. కేంద్రం ద్వారా ఆయా దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరపాలని సూచించారు. వివిధ ప్రాంతాల్లో చిక్కుకుపోయిన రాష్ట్ర ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని, రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

**హెల్ప్ లైన్ నెంబర్ 0863-2340678 :** గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న రాష్ట్ర ప్రజల రక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీ ఎన్ఆర్టీతో కలిసి చర్యలు చేపట్టింది. వారికి సహాయం కోసం 0863-2340678 హెల్ప్ లైన్ నెంబర్, 85000 27678 వాట్సప్ నెంబర్‌ను 24 గంటలు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఏపీ ఎన్ఆర్టీ కో ఆర్డినేటర్ల ద్వారా తాత్కాలిక వసతి కల్పిస్తున్నారు. ప్రవాసాంధ్రులు సంప్రదించిన వెంటనే ఏపీ ఎన్నార్టీ వారికి తక్షణం సహాయ, సహకారాలు అందించేలా ఏర్పాట్లు చేశారు.



**హెల్ప్ లైన్ నెంబర్లతో పాటు గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన ఏపీ ప్రజలు ఆందోళనకు గురికావొద్దు : మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

ఇరాన్, ఇజ్రాయెల్ ప్రాంతాల్లో ఉన్న భారతీయుల భద్రతపై కేంద్ర ప్రభుత్వం, భారత విదేశాంగ శాఖ నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని కావున గల్ఫ్ దేశాల్లో ఉన్న ఏపీ ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర ఎన్ఆర్ఐ సాధికారిత వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఇరాన్ - ఇజ్రాయెల్ దేశాల మధ్య నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ఆయన ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు. ఆయా దేశాల్లో ఉంటున్న విద్యార్థులు, ఉద్యోగులు, పర్యాటకులు సహా ఇతర రాష్ట్ర పౌరులు ఎవరూ కూడా ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు. సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు సంయమనం పాటించాలని, త్వరలోనే విమాన సర్వీసులు ప్రారంభం అవుతాయని తెలిపారు. ఇండియన్ ఎంబసీలో ఆయా దేశాల్లో ఉన్న రాష్ట్ర పౌరులు అందరూ నమోదు చేసుకోవాలని సూచించారు. ఆయా దేశాల్లో ఉన్న ఏపీ ప్రజలు సరైన సమాచారం తెలుసుకుని ఎప్పటికప్పుడు ఇండియన్ ఎంబసీలకు అందుబాటులో ఉండాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. గగనతలంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల కారణంగా విమానాల రవాణా ఆలస్యం అవుతోందని, త్వరలోనే విమానయాన సేవలు పునరుద్ధరిస్తారని మంత్రి ఆశాభావం వ్యక్తం చేసారు. పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే వరకు, ఉద్రిక్త పరిస్థితులు ఉన్న ప్రాంతాలకు దూరంగా ఉండేందుకు ప్రయత్నం చేయాలని రాష్ట్ర పౌరులను మంత్రి కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఇస్తున్న ఆదేశాలు, సూచనల మేరకు, ఎప్పటికప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర విదేశాంగ శాఖతో సంప్రదింపులు జరుపుతోందని మంత్రి తెలిపారు. ప్రభావిత దేశాల్లో ఉన్న రాష్ట్ర పౌరులు అందరినీ కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు.

### పీజీ వైద్య సీట్ల కేటాయింపులో

# ఏపీ ప్రభుత్వం ఘోర వైఫల్యం

**2026-27 విద్యా సంవత్సరానికైనా మేల్కొని సీట్లు సాధించాలని డిమాండ్**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి నేషనల్ మెడికల్ కమిషన్ విడుదల చేసిన పీజీ వైద్య సీట్ల కేటాయింపులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై వైఎస్ఆర్‌సీపీ డాక్టర్స్ వింగ్ చైర్మన్ డాక్టర్ అంబటి నాగ రాధాకృష్ణ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దక్షిణాది రాష్ట్రాలతో పోల్చితే ఏపీ అత్యంత కనిష్ట స్థాయిలో సీట్లను సాధించి, రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చిందని ఆయన మండిపడ్డారు. కర్ణాటక 1,328, తమిళనాడు 905, తెలంగాణ 531 కొత్త పీజీ సీట్లను సాధిస్తే, ఏపీ కేవలం 482 సీట్లతో సరిపెట్టుకోవడం ఈ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారి హయాంలో కేవలం మూడేళ్లలోనే 953 కొత్త పీజీ సీట్లు సాధించి, రాష్ట్ర వైద్య విద్యా రంగాన్ని ఉన్నత స్థితికి తీసుకెళ్లారని, నేడు ఆ ఘనతను ఈ ప్రభుత్వం నాశనం చేసిందని ధ్వజమెత్తారు. బయోమెట్రిక్ హాజరు (ూాజుదీూూ) సక్రమంగా నిర్వహించకపోవడం, ఆసుపత్రుల్లో రోగుల సంఖ్య తగ్గిపోవడం, నిబంధనల ప్రకారం డాక్యుమెంటేషన్ సమర్పించకపోవడం వల్లే 'లెటర్స్ ఆఫ్ డిసప్రూవల్' వచ్చాయని ఆరోపించారు. అయితే, 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి కొత్త పీజీ కోర్సులను ప్రారంభించడానికి ఉన్న కళాశాలల్లో సీట్ల పెంపునకు ఇటీవల (ఫిబ్రవరి 27, 2026) నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ దరఖాస్తుల ప్రక్రియ మార్చి 31, 2026తో ముగియనుంది. కనీసం ఇప్పటికైనా ప్రభుత్వం గాఢనిద్ర నుండి మేల్కొని, యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి, గడువులోపు గరిష్ట సంఖ్యలో సీట్లు సాధించాలని డాక్టర్స్ వింగ్ డిమాండ్ చేస్తోంది. గత తప్పిదాలను సరిదిద్దుకుని, వైద్య విద్యార్థుల భవిష్యత్తును కాపాడే దిశగా ప్రభుత్వం వెంటనే స్పందించాలని, లేనిపక్షంలో సీట్ల కేటాయింపులో జరిగిన వైఫల్యాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన కోరారు.

# 5న విచారణకు రావాల్సిందే

- విచారణ అధికారి ముందు హాజరు కావాల్సిందే
- సీనియర్ ఐపీఎస్ సునీల్ నాయక్ పిటిషన్ పై హైకోర్టు ఆదేశాలు
- తక్షణ ఉపశమనం కలిగిస్తూనే కొన్ని షరతులను విధించిన ధర్మాసనం

అమరావతి : సీనియర్ ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో కీలక విచారణ జరిగింది. ఈ కేసులో కోర్టు కొన్ని కీలక మధ్యంతర ఉత్తర్వులను జారీ చేస్తూ విచారణను వేగవంతం చేసింది. విచారణకు హాజరుకావాల్సిందే అని స్పష్టం చేసింది.. సునీల్ నాయక్ పిటిషన్‌ను పరిశీలించిన ధర్మాసనం, ఆయనకు తక్షణ ఉపశమనం కలిగిస్తూనే కొన్ని షరతులను విధించింది. ఈ నెల 5వ తేదీ నుండి 9వ తేదీ లోపల విచారణ అధికారి ముందు తప్పనిసరిగా హాజరుకావాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఇక, కేసు దర్యాప్తుకు పూర్తిగా సహకరించాలని, విచారణాధికారి అడిగే ప్రశ్నలకు సమాధానమివ్వాలని సూచించింది.

ప్రస్తుతం బీహార్ రాష్ట్రంలో ఫైర్ సర్వీసెస్ డీఐజీ గా విధులు నిర్వహిస్తున్న సునీల్ నాయక్, ఆంధ్రప్రదేశ్‌లో నమోదైన ఒక కేసులో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ కేసులో అరెస్టు భయం ఉండటంతో ఆయన ముందస్తు బెయిల్ కోసం ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. గతంలో జరిగిన కొన్ని పరిణామాలపై లోతైన విచారణ జరపాలని పోలీసులు భావిస్తున్న తరుణంలో, కోర్టు ఇచ్చిన ఈ గడువు కీలకంగా మారింది. అయితే, హైకోర్టు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వుల ప్రకారం, నిర్ణీత గడువులోగా సునీల్ నాయక్ విచారణకు హాజరవుతారా లేదా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఆయన ఇచ్చే స్టేట్‌మెంట్‌ను బట్టి ఈ కేసు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తుది తీర్పు ఆధారపడి ఉంటుంది.




# షర్మిల ఒంటరి పోరాటం ఇంకెన్నాళ్లు?



అమరావతిః ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలి హోదాలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాజకీయ వారసురాలిగా ఏపీ ఎన్నికల బరిలోకి దిగిన షర్మిల ఆ పార్టీ తరుపున ఒంటరి పోరాటం చేస్తున్నారు. ఏపీ కాంగ్రెస్ కి కర్త, కర్మ, క్రియ తానే అన్నట్టుగా పార్టీ కార్యకర్త నుంచి పార్టీ నాయకురాలు, పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు కూడా తానే అయ్యి కాంగ్రెస్ జెండా పట్టుకుంటున్నారు. 2024 ఎన్నికల ప్రచార సమయంలో కాంగ్రెస్ పార్టీ మాజీ సీనియర్ నాయకులు రఘువీరా రెడ్డి, శైలజానాథ్ లు కూడా షర్మిలకు తోడుగా అడుగులు కలిపారు. అలాగే వైసీపీ మాజీ మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణ రెడ్డి సైతం నేను అంటూ షర్మిల వెంట నడిచేందుకు అన్న జగన్ కు బై చెప్పి కాంగ్రెస్ లో చేరారు. కానీ ఆ చేరిక పాల మీద పొంగు మాదిరి ఇలా వచ్చి అలా వెళ్ళిపోయింది. ఇక శైలజానాథ్ సైతం షర్మిలకు బై చెప్పి జగన్ కి జై కొట్టారు. అలాగే రఘువీర రెడ్డి కూడా ఎన్నికల ఫలితాలకు ముందు నుంచే పార్టీ కార్యక్రమాలకు దూరమయ్యారు. ఇలా షర్మిల ఏపీలో కాంగ్రెస్ పార్టీలో నాటి నుంచి నేటి వరకు ఒంటరి ప్రయాణం చేస్తున్నారు. అయితే ఆ ఒంటరి ప్రయాణానికి తోడుగా నిలిచేందుకు ఏపీలో రాజకీయంగా ముందుకెళ్లేందుకు పొలిటికల్ గా మునిగిపోయిన కాంగ్రెస్ నావలోకి ప్రవేశించేందుకు ఏ ఒక్కరు రాజకీయ నాయకుడు కూడా ఆసక్తి చూపడం లేదు. ఒకానొక సందర్భంలో షర్మిల కుమారుడు రాజారెడ్డి అమ్మకు తోడుగా పార్టీ కార్యక్రమాలలో మెరిశారు. దీనితో త్వరలో షర్మిల రాజకీయ వారసుడిగా తనయుడు రాజారెడ్డి పొలిటికల్ ఎంట్రీ అంటూ మీడియాలో వార్తలు చెక్కర్లు కొట్టాయి. అందుకు అనుగుణంగానే షర్మిల్ కూడా అవసరమైన సమయంలో రాజారెడ్డి పొలిటికల్ ఎంట్రీ ఇస్తాడు అంటూ ప్రకటించారు. అయితే ఇప్పటికే ఏపీలో టీడీపీ జం వైసీపీ గా సాగుతున్న రాజకీయ పోరులోకి మూడో ప్రత్యామ్నాయంగా జనసేన వచ్చి చేరింది. ఇక కూటమి పొత్తులో భాగంగా బీజేపీ కూడా పొలిటికల్ గా యాక్టీవ్ గా ఉంది. ఈ సందర్భంలో రాజకీయంగా ఏపీలో ఇక మరోపార్టీ ఉనికి కి కూడా స్థానం లేకుండా పోయింది. అయినా కాంగ్రెస్ అధిష్టానం కూడా స్థానికంగా పార్టీ బలోపేతానికి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. అలాగే పార్టీలో యువరక్తాన్ని ప్రోత్సహించే దిశగా ఎటువంటి ప్రణాళికలు చేపట్టడం లేదు. పేరుకు మాత్రమే పార్టీ అన్నట్టుగా కాంగ్రెస్ అధినాయకత్వం సైతం ఏపీలో కాంగ్రెస్ ని గాలికొదిలేసింది. ఇటువంటి పరిస్థితులలో షర్మిల తన ఒంటరి ప్రయాణంతో రాజకీయంగా కాంగ్రెస్ కి ఊపిరి పొయ్యగలదా.? ఇతర పార్టీల మాదిరి ప్రజా సమస్యల పై పోరాటం చేసి ప్రజా మద్దతు కూడగట్టగలదా.

### క్యూలైన్లలో భక్తులు సంయమనం పాటించాలి : టీటీడీ విజ్ఞప్తి

తిరుమల, 2026 మార్చి 02: తిరుమల లోని ఔటర్ రింగ్ రోడ్డులో కృష్ణ తేజ అతిథి భవనం సమీపంలోని క్యూలైన్లలో వేచి ఉండే సమయంలో ఇరువురు భక్తులు పరస్పర ఘర్షణ కు దిగిన సంఘటన సోమవారం నాడు చోటు చేసుకుంది.

అక్కడ విధులు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బంది మరియు శ్రీవారి సేవకులు వెంటనే అప్రమత్తం కావడంతో ఘర్షణను నిలువరించారు.

శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తులు ఈ విధంగా పరస్పర ఘర్షణకు దిగడం సమంజసం కాదని, ఓర్పుతో, సహనంతో వ్యవహరిస్తూ తోటి భక్తులతో స్నేహ పూర్వకంగా ఉండాలని ,అదేవిధంగా క్యూలైన్ నియమాలను తప్పనిసరిగా పాటించి స్వామివారిని దర్శించుకోవాల్సిందిగా టిటిడి విజ్ఞప్తి చేస్తోంది.

# గల్ఫ్ దేశాల్లో 10 లక్షల మంది తెలుగువారు

- బాధితులకు ఏపీ ఎన్నార్టీఎస్ సహాయం
- రక్షించేందుకు చర్యలు చేపట్టిన ప్రభుత్వం
- బాధితులకు ఏపీ ఎన్నార్టీఎస్ కో ఆర్డినేటర్ల ద్వారా సహాయం
- హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించుకోవాలని సూచన

అమరావతి : గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న తెలుగు వారిని రక్షించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. బాధితులకు 120 మంది ఏపీ ఎన్నార్టీఎస్ ) కో ఆర్డినేటర్ల ద్వారా సహాయం అందిస్తున్నారు. ప్రస్తుతం మస్కట్ నుంచి ఇండియాకు విమానాలు రాకపోకలు ప్రారంభమయ్యాయని అధికారులు చెబుతున్నారు. 10 లక్షల మంది తెలుగు వాళ్లు ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లారని ఏపీఎన్నార్టీఎస్ ప్రతినిధులు తెలిపారు. దుబాయ్, కువైట్, సౌదీ, బహ్రెయిన్లకు వెళ్లిన పర్యాటకులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు గల్ఫ్ పరిస్థితులను అడిగి తెలుసుకుంటుందని అన్నారు.

గల్ఫ్ దేశాల్లో 10 లక్షల మంది తెలుగువారు - బాధితులకు ఏపీ ఎన్నార్టీఎస్ సహాయం గల్ఫ్లో చిక్కుకున్న తెలుగు వారికి అండగా ఉంటామని ఏపీఎన్నార్టీఎస్ అధ్యక్షులు వేమూరి రవికుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించుకోవాలని సూచించారు. గల్ఫ్ దేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు తమ వివరాలను ఏపీ ఎన్ఆర్టీఎస్ 24/7 హెల్ప్‌లైన్ 0863-2340678, వాట్సాప్ ౦91 85000 27678 నంబర్లకు తెలియజేయవచ్చని, ఈమెయిల్: హెల్ప్‌లైన్ ఎట్ ఏపిఎన్ ఆర్ టి ఎస్.కాం ద్వారా సంప్రదించి సహాయం పొందాలని సూచించారు.వారితో మాట్లాడటం కొంచెం కష్టంగా ఉంది: గల్ఫ్ ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉండటంతో రాష్ట్రం నుంచి చాలా మంది అక్కడికి వెళ్తున్నారని రవి కుమార్ తెలిపారు. మరి కొంతమంది పర్యటనల కోసం వెళ్లి అక్కడ ఇరుక్కుపోయారని వీరు ఎక్కువగా భయపడుతున్నారని చెప్పారు. ఏపీ ఎన్ఆర్టీ హెల్ప్లైన్ నంబర్లకు ఎప్పుడైనా చేయొచ్చని ప్రస్తుతం ఇరాన్లో ఉన్నవారితో మాట్లాడటం కొంచెం కష్టంగా ఉందని తెలిపారు. మిగతా దేశాలలో ఉన్నవారితో చాలా మందితో మాట్లడి జాగ్రత్తలు చెప్పడం జరిగిందని తెలిపారు. మాకు రోజుకి 700 నుంచి 800 ఫోన్లు వస్తున్నాయని ఇంకా వెబ్సైట్లో కో ఆర్డినేటర్ల వివరాలు ఉంటాయని వారికి ఏ సమయంలోనైనా సంప్రదించొచ్చని వేమూరి రవికుమార్ తెలిపారు.

"గల్ఫ్ దేశాల్లో సుమారు 10 లక్షల మంది వరకు ఏపీ వాసులు ఉన్నారు. అక్కడ ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉండటంతో రాష్ట్రం నుంచి చాలా మంది అక్కడకి వెళ్తున్నారు. మరి కొంతమంది పర్యటనల కోసం వెళ్లి అక్కడ ఇరుక్కుపోయారు. వీరు ఎక్కువగా భయపడుతున్నారు. ఏపీ ఎన్ఆర్టీ హెల్ప్లైన్ నంబర్లకు ఎప్పుడైనా చేయొచ్చు. ప్రస్తుతం ఇరాన్లో ఉన్నవారితో మాట్లాడటం కొంచెం కష్టంగా ఉంది. మిగతా దేశాలలో ఉన్నవారితో చాలా మందితో మాట్లడి జాగ్రత్తలు చెప్పడం జరిగింది. మాకు రోజుకి 700 నుంచి 800 ఫోన్లు వస్తున్నాయి. ఈ హెల్ప్‌లైన్ ఎట్ ఏపిఎన్ ఆర్ టి ఎస్.కాం వెబ్సైట్లో కో ఆర్డినేటర్ల వివరాలు ఉంటాయి."- వేమూరి రవి, ఏపీ ఎన్ఆర్టీ అధ్యక్షుడు తెలుగువారి భద్రతపై స్పీకర్ ఆరా: గల్ఫ్ దేశాల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో బహ్రెయిన్‌లో నివసిస్తున్న తెలుగువారి భద్రతపై స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆరా తీశారు. బహ్రెయిన్‌లోని అమెరికన్ నావల్ బేస్‌పై ఇరాన్ దాడులు చేస్తున్న తరుణంలో అక్కడ ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రానికి చెందిన సుమారు 50 వేల మంది వరకు అక్కడ వివిధ ఉద్యోగాలు చేస్తున్నారు. ముఖ్యంగా నర్సీపట్నం పరిసర ప్రాంతాలకు చెందిన వారు అనేకమంది ఉపాధి నిమిత్తం బహ్రెయిన్‌లో స్థిరపడ్డారు. ఈ విపత్కర పరిస్థితుల మధ్య నాతవరంకు చెందిన ఎన్నారై శెట్టి సతీష్‌కు స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్వయంగా ఫోన్ చేసి, అక్కడి తెలుగువారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.బహ్రెయిన్‌లో ఉన్న తెలుగువారంతా అప్రమత్తంగా ఉండాలని, స్థానిక ప్రభుత్వ సూచనలు తప్పనిసరిగా పాటిస్తూ సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకోవాలని స్పీకర్ సూచించారు. ఎటువంటి ఆపద వచ్చినా ఏపీఎన్ఆర్టీ (ూాచీ=) ద్వారా రాష్ట్ర ప్రభుత్వ సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన భరోసా కల్పించారు. అవసరమైతే అక్కడి తెలుగువారిని సురక్షితంగా స్వదేశానికి తీసుకురావడానికి కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో మాట్లాడి తక్షణ సహాయక చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కష్టకాలంలో తమ బాగోగులు తెలుసుకుని, అండగా నిలుస్తూ తమలో మనోధైర్యాన్ని నింపిన స్పీకర్ అయ్యన్నపాత్రుడుకి ఎన్నారైలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# 46,113 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు

**రెండు నెలల్లో అందుబాటులోకి తెచ్చేందుకు ప్రణాళిక**



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ఏపీలోని రైతులకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. మొత్తం 46,113 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేసింది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల కోసం నిరీక్షిస్తున్న రైతులకు ఊరట దక్కింది. అంతేకాదు.. ఈ నెలాఖరులోగా పెండింగ్ కనెక్షన్లకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వం విద్యుత్ శాఖను ఆదేశించింది. పెండింగ్ వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు అనుమతి మంజూరు విషక్షంలో నిర్లక్ష్యానికి తావివ్వొద్దని, త్వరగా క్లియర్ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు పెండింగ్‌లో ఉన్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే సమయానికి సుమారు 50వేల కొత్త దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వాటితో కలిపి డిస్కంలు సుమారు 1.12లక్షల కొత్త కనెక్షన్లు ఇచ్చాయి. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల సంఖ్య 22.30లక్షలకు చేరింది. 2025 జనవరి నుంచి డిస్కంల పరిధిలో అందిన దరఖాస్తులు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయి. నిబంధనల ప్రకారం.. రైతుల నుంచి దరఖాస్తు వచ్చిన రెండు నెలల్లోనే కనెక్షన్ ఇవ్వాల్సి ఉంటుంది. కానీ, సిబ్బంది కొరత, ఇతర సమస్యల కారణంగా కొత్త కనెక్షన్ల మంజూరు ప్రక్రియకు బ్రేక్ పడింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పెండింగ్ లో ఉన్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను రెండు నెలల్లో అందుబాటులోకి తేవాలని డిస్కంలను ప్రభుత్వం ఆదేశించింది. దీంతో అందుకు అవసరమైన సామాగ్రిని విద్యుత్ సంస్థలు సమకూర్చుకుంటున్నాయి. ప్రస్తుతం డిస్కంల వద్ద 25 కేవీఏ ట్రాన్స్ ఫార్మర్లు ఈపీడీసీఎల్‌లో 7,382, సీపీడీసీఎల్‌లో 266, ఎస్‌పీడీసీఎల్‌లో 88 ఉన్నాయి.

### 2026 సైనిక్ స్కూల్ ఫలితాల్లో విశ్వం విద్యార్థుల ప్రభంజనం


**ఆంధ్రప్రదేశ్ -- తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకుతో విజయకేతనం**

ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో మేజర్ న్యూస్ మార్చి02 : 2026 విద్యా సంవత్సరానికి గాను 2026 జనవరి 18న దేశవ్యాప్తంగా నిర్వహించిన ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ పరీక్ష ఫలితాలలో తిరుపతికి చెందిన విశ్వం విద్యాసంస్థల విద్యార్థులు ఘనవిజయం సాధించారు. విశ్వం విద్యార్థిని కే. గీతిక 300 మార్కులకు గాను 285 మార్కులు సాధించి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకును సాధించి సంచలన ఫలితాన్ని నమోదు చేశారు అని,సి.కార్తీక్ శ్రీహన్ రెడ్డి,పి.నిశాంత్,కే.సాయి కృష్ణ,ఎం. నిహంత్,టి.తేజ అమర్లింగేశ్వర్,పి.నితీష్ రెడ్డి, మాథ్యూస్ కెవిన్,ఎస్.గౌతం, కే.జిగ్నేశ్వర్,వి.కిరణ్ కుమార్, మొహిద్దిన్ బాబా, డి.జస్వంత్ రెడ్డి,ఎస్.హరి చరణ్,శ్రీకర్ లు 250 పైగా మార్కులను సాధించి విజయకేతనం నమోదు చేశారు.ఈ సందర్భంగా విశ్వం విద్యాసంస్థల అధినేత, కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డా॥ ఎన్. విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకుతో పాటు అనేక మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని తెలిపారు.జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకులు అత్యుత్తమ్మ మార్కులు సాధించడం విశ్వం విద్యాసంస్థల విద్యా ప్రమాణాలకు నిదర్శనమని పేర్కొన్నారు.

# ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ రద్దు..

- నేడు విజయవాడ కనకదుర్గ ఆలయం మూత
- పాక్షిక చంద్ర గ్రహణం సందర్భంగా ఆధికారుల ప్రత్యేక చర్యలు

విజయవాడ, మార్చి 02: పాల్గుణ పౌర్ణమి రోజు కేతుగ్రస్త పాక్షిక చంద్ర గ్రహణం సందర్భంగా ఇంద్రకీలాద్రిపై శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానం అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. మార్చి 3వ తేదీ మంగళవారం ఉదయం 10.00 గంటలకు దుర్గమ్మ ప్రధాన ఆలయంతోపాటు ఉపాలయాల కవాట బంధనం చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే చంద్రగ్రహణం కారణంగా.. పౌర్ణమి వేళ ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ రద్దు చేసినట్లు తెలిపారు. అదే విధంగా శాంతి కళ్యాణం, చండీ హోమం, సాయంత్రం పంచ హారతులతోపాటు పల్లకీ సేవ సహా ఆర్జిత సేవలు రద్దు చేసినట్లు వివరించారు.



మార్చి 4వ తేదీ అంటే.. బుధవారం తెల్లవారుజామున 3:00 గంటలకు కవాట ఉద్ఘాటన చేస్తామని వివరించారు. అనంతరం సుప్రభాతం, స్నపనాభిషేకం ఆ తర్వాత అర్చన, మహానివేదన, హారతి నిర్వహణ ఉంటుందని చెప్పారు. ఆ రోజు ఉదయం 8.00 గంటల నుంచి సర్వదర్శనం ప్రారంభిస్తామన్నారు. ఇక సుప్రభాతం, వస్త్రం సేవ, ఖడ్గమాలార్చన, నవగ్రహ శాంతి హోమం, గణపతి హోమం రద్దు చేసినట్లు పేర్కొన్నారు.

బుధవారం ఉదయం 7:30 గంటలకు జరిగే ఆర్జిత సేవలు.. గంట తర్వాత అంటే.. ఉదయం 8:30 గంటల నుంచి ప్రారంభమవుతాయని వివరించారు. చంద్రగ్రహణం సందర్భంగా చేస్తున్న ప్రత్యేక ఏర్పాట్లకు సహకరించాలని భక్తులకు దేవస్థానం ఉన్నతాధికారులు విజ్ఞప్తి చేశారు.

అలాగే గ్రహణానికి సంబంధించిన సమయాన్ని ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు వివరించారు.

గ్రహణ స్పర్శ కాలం: మధ్యాహ్నం 3:20 గంటలకు ప్రారంభం
గ్రహణ మోక్ష కాలం: సాయంత్రం 6:48 గంటలకు అవుతుంది.
గ్రహణ కాలం మొత్తం: 3 గంటల 28 నిమిషాల

# కిలో రెండు రూపాయలు... అయినా కొనే దిక్కు లేదు

- రైతు కళ్లలో తిరుగుతున్న కన్నీటి సుడిగుండం
- పండించిన పాపానికి పారేయలేక, అమ్ముకోలేక అన్నదాత ఆక్రందన

అమరావతిః అతడు ఆశలతో విత్తనం వేశాడు.. చెమటను నీరుగా పోసి మొక్కను పెంచాడు. కంటికి రెప్పలా కాపాడుకున్న పంట చేతికొచ్చిన వేళ.. ఆ రైతు కళ్లల్లో ఆనందం ఉండాలి. కానీ, నేడు ఆ రైతు కళ్లలో కన్నీరు సుడిగుండం అవుతోంది. ఎర్రగా పండిన టమాటా పండును చూస్తుంటే అతడికి రక్తం మరిగినట్లు అనిపిస్తోంది. కారణం.. మార్కెట్లో ఆ పంటకు దక్కుతున్న వెల. కిలో రూ. 2.. అవును, అక్షరాలా రెండు రూపాయలు! టీ కప్పు ఖరీదులో నాలుగో వంతు కూడా రాని ఈ ధర చూసి, పండించిన పాపానికి పారేయలేక, అమ్ముకోలేక అన్నదాత ఆక్రందన వర్ణనాతీతం. కేవలం నెల రోజుల కిందట పరిస్థితి వేరు. కిలో టమాటా రూ. 40 పలికినప్పుడు, ఈసారి అప్పులు తీరుతాయని రైతు ఆశపడ్డాడు. కానీ, ప్రకృతి వైచిత్రి అప్పుడూ ఇప్పుడూ రైతును వంచించింది. నవంబరు, డిసెంబరులో వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులంతా ఒకేసారి నార్లు పోశారు. తీరా పంట కోతకు వచ్చేసరికి మార్కెట్లోకి దిగుబడి వరదలా వచ్చి పడింది. ఎకరాకు 15 టన్నులు వస్తుందనుకుంటే, ఈసారి ఏకంగా 20 టన్నుల దిగుబడి వచ్చింది. కానీ, ఆ 'అధిక దిగుబడే' ఇప్పుడు రైతు మెడకు ఉరితాడుగా మారింది.

**ఖర్చు రూ. 50 వేలు.. ఆదాయం రూ. 35 వేలు!**

ఉమ్మడి విజయనగరం జిల్లాలోనే అతి పెద్ద మార్కెట్ గా ఉన్న రామభద్రపురం మార్కెట్‌కు బొబ్బిలి పరిసర ప్రాంతాల నుంచి రైతులు ఎంతో ఆశతో వస్తున్నారు. ఎకరా సాగుకు మందులు, ఎరువులు, కూలీల ఖర్చు కలిపి సుమారు రూ. 50 వేలు అవుతోంది. కానీ, ప్రస్తుత ధరల ప్రకారం చూస్తే మొత్తం పంటను విక్రయించినా రూ. 35 వేలు కూడా రావడం లేదు. అంటే ప్రతి ఎకరాపై రైతుకు సుమారు రూ. 15 వేల నుంచి రూ. 20 వేల నికర నష్టం వాటిల్లుతోంది. ఇది కేవలం పెట్టుబడి ఖర్చు మాత్రమే.. రైతు శ్రమను లెక్కిస్తే ఆ నష్టం లెక్కలేనంత.

మార్కెట్ వరకు తీసుకురావడానికి అయ్యే రవాణా ఖర్చులు, బుట్టల ఖర్చు, లోడింగ్ ఛార్జీలు కలిపితే కిలోకు రెండు రూపాయలు కూడా మిగలడం లేదు. దీంతో చేసేదేమీ లేక చాలామంది రైతులు పంటను కోయడమే మానేశారు. "కోయడానికి కూలీల ఖర్చు కూడా వచ్చేలా లేదు, అందుకే పొలంలోనే వదిలేస్తున్నాం" అని పండుగా మారిన టమాటాను కుప్పలుగా పోస్తూ ఓ రైతు వాపోయాడు. రామభద్రపురం మార్కెట్లో రోజంతా నిరీక్షించినా అడిగే నాథుడు లేకపోవడంతో, ఎర్రటి ఎండలో రైతు గుండె రగులుతోంది.

**పాలకుల చొరవ అవసరం :** ఒకేసారి దిగుబడి రావడం వల్ల ధర పతనం అయ్యిందని ఉద్యానశాఖ అధికారులు విశ్లేషిస్తున్నప్పటికీ, ఈ సంక్షోభం నుంచి రైతును గట్టెక్కించే మార్గాలేవీ కనిపించడం లేదు. శీతల గిడ్డంగుల (జశీశ్రీస ాశీతీఘస్త్రవ) కొరత, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల లేమి రైతుల పాలిట శాపంగా మారుతున్నాయి. ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోకపోతే.. రేపు టమాటా సాగు వైపు చూడటానికి కూడా రైతు భయపడే పరిస్థితి నెలకొంది..

# ప్రకృతి రంగులతోనే

# ఆనందాల హోలీ



భారత సంస్కృతిలో రంగుల సందడి

జాగ్రత్తలు పాటించకుంటే కళ్లు, చర్మంపై రంగుల ప్రభావం

: హోళీ అంటే కేవలం పండుగ కాదు, అది ఒక ఫీలింగ్! ఒక వైబ్! ఒక కలర్ బ్లాస్ట్. చెడుపై మంచి గెలిచిందనే సింబల్‌గా మొదలైన ఈ పండుగ దానితో పాటు ఇప్పుడు ఫ్రెండ్షిప్, ఫన్కు సింబల్గా మారిపోయింది. ఒక రోజైనా ఆల్ టెన్షన్స్ ఆఫ్ - హ్యాపీనెస్ ఆన్ మోడ్లోకి వెళ్లిపోతారు. అయితే ఈ సంబురంలోనే ప్రమాదం సైతం పొంచి ఉంది. ఆ ప్రమాదం ఏంటి ? పండుగ నేపథ్యం ఏంటి? ఇప్పుడు తెలుసుకుందాం.

ప్రకృతి ప్రసాదించిన సహజ వనరులు, మారుతున్న వాతావరణ పరిస్థితులలో మనలో ఆనందాన్ని తెచ్చే హోళీకి ప్రపంచ గుర్తింపు. చలినుంచి ఎండలకు వసంత కాలం ఆరంభమౌతుంది. అనారోగ్యం నుంచి ఉపసమనం పొందేందుకు వసంత కేలి, వెనుకటి రోజుల్లో వేప, మోదుగ,బంతి, గులాబి, బిల్వా, మందారం వంటి ఔషద గుణాలున్న చెట్ల ఆకులు, పూల పొడులు, పసుపు, కుంకుమ, కలిపి చల్లుకునేవారని శాస్త్రవేత్తలు సూచించారు. ప్రతి సంవత్సరం ఫాల్గున శుద్ధ పౌర్ణమి రోజు హోలీ పండుగ జరుపుకుంటాం. పురాణ కథలతో పాటు హోలీ పండుగ వెనుక మరో పరమార్థం ఉంది. హోలీ పండుగను వసంత ఋతువు గమనంగా ఫాల్గుణ మాసం పౌర్ణమి రోజున జరుపుకుంటారు. ఇది చలికాలం వెళ్ళి ఎండాకాలం రంభానికి నాంది ప్రస్తావన వంటిది. ఇలా ఒక ఋతువు వెళ్ళి మరో ఋతువు వచ్చే సమయంలో ముఖ్యంగా శీతాకాలం 'చలి' వెళ్లిపోయి ఎండాకాలం 'వేడి' వచ్చే సమయంలోఉష్ణోగ్రతల తేడావల్ల చర్మం చిటుతుంది. రంగులుఆ చిట్లటంవల్లకలిగేచికాకును తగ్గిస్తాయి

**శరీర్ాన్ని చల్లబర్చి**

మానవ శరీరాన్ని చల్లబర్చి ఆరోగ్యాన్ని కాపాడుకో వచ్చు ఈ రంగు భావోద్వేగాల మీద ప్రభావం చూపుతుంది. పరిశోధనలు, నవ్వుతూ, కేరింతలు స్నేహితులతో ఆడుకోవడం హాపీహార్మోన్స్ విడుదలౌతాయన్నారు. వత్తిడి తగ్గి, మానసిక ప్రశాంతతనిస్తోందన్నారు. కృత్రిమ రంగుల వల్ల కళ్లు, జుట్టు, చర్మ వ్యాధులు సోకే ప్రమాదం . హోళీ ఆడే ముందుగానే ఒళ్లుకు కొబ్బరి నూనె, లేదా ఆలివ్ నూనె పూసుకోవాలి. అతి సున్నితమైన కళ్లు, చెవులు, గోళ్ల దగ్గర, జుట్టుకు పూసుకోవాలన్నారు. ఏడాదికోసారి వచ్చే పండుగ, వేసవిలో.. సరదాగా , సంతోషంగా బంధాలను గుర్తు చేస్తోందని నిపుణులు చెపుతున్న మాట

**సత్యయుగం నుంచి**

ఈ పండుగని సత్యయుగం నుంచి జరుపుకుంటున్నట్లుగా హిందూ పురాణాలతో వివరించండింది. హోలీ అంటే అగ్ని. అగ్నిచే పునీతమైనది అని అర్థం చెబుతారు. హోలీని హోలికా పౌర్ణిమగా కూడా పిలుస్తారు. ఇంకా హోలీ, కాముని పున్నమి. డోలికోత్సవముగా దేశ వ్యాప్తంగా ఆనందోత్సహాల మధ్య జరుపుకుంటారు. హోలీ పండుగ జరుపుకోవడానికి గల కారణాలు విభిన్న గాథలు ప్రచారంలో ఉన్నాయి. ఉత్తర భారతంలో ప్రధాన



ఆహార ధాన్యమైన గోధుమలు కోతకు వచ్చే తరుణం. ఆ కోతల కోలాహలమే హోలీ అయిందని కొందరి అభిప్రాయం. దేశమంతా మార్చి 3న హోలీ వేడుకలు. పండుగను శ్రీకృష్ణుడు పెరిగి ప్రాంతాలై బృందావనంలో 16 రోజుల పాటు ఘనంగా జరుపుకుంటారు. శ్రీ కృష్ణుడు గోపికలతో తన చేష్టల దావరా పండుగగా ప్రసిద్ధికెక్కేలా చేశాడని నమ్ముతారు.

**రకరకాల పూవులు**

పూర్వం రోజుల్లో ఈ పండుగనాడు రకరకాల పూవులను ఒకరిపై ఒకరు చల్లకుంటూ వారి సంతోషాన్ని పంచుకొనే వారుట. కాని రానురాను పూవుల స్థానంలో రకరకాల రంగులు వచ్చాయి. ఈ రంగులను నీళ్లలో కలిపి ఒకరిపై ఒకరు రంగులను ఇలా చల్లుకోవడం వల్ల ప్రేమతో పాటు సౌభాగ్యాలు వెల్లివిరుస్తాయని భావిస్తారు. వంగ దేశంలో డోలోత్సవాన్ని జరుపుకుంటారు. శ్రీకృష్ణునితో కలిసి గోపికలు ఆనాడు బృందావనంలో పూవులతో రంగులతో ఈ ఉత్సవాన్ని జరుపుకున్నట్లుగా భావించి ఈ హోలీ పండుగనాడు శ్రీకృష్ణుడిని రాధను ఊయలలో పెట్టి ఢోలోత్సవాన్ని చేస్తారు.

**ఏనుగులతో హోలీ (జైపూర్)** ప్రతి సంవత్సరం ఇక్కడ హోలీని ఏనుగుల పండుగగా నిర్వహిస్తారు. ఏనుగులను అందంగా రంగురంగులతో వస్తాయి. ఆభరణాలతో అలంకరిస్తారు. ఏనుగులకు అందాల పోటీలను నిర్వహిస్తారు. జానపద నృత్యాలు చేస్తారు. ఒక పక్క ఏనుగులు మరో పక్క స్థానికులు, విదేశీయులు ఉండి టగ్ ఆఫ్ వార్ ను ఆడుతారు. ఓ సరదా ఉత్సవంగా ఈ పండుగను జరుపుకుంటారు. అయితే యానిమల్ రైట్స్ గ్రూప్ వారు అభ్యంతరం చెప్పడంతో 2012 నుంచి ఈ ఉత్సవాలను ఏనుగులలో కొంత తగ్గింది. మ్యూజికల్ హోలీ (ఢిల్లీ) ఢిల్లీలో హోలి పండుగ రౌడీల వ్యవహారంగా ఉంటుంది. ముఖ్యంగా పహార్గంజ్ సమీపంలో ఆ రోజు పిల్లలు పెద్దలు ఎవరు బయట అడుగుపెట్టినా రంగులతో ముంచెత్తుతారు. ఇక్కడ 40మందికి పైగా భారతీయులు ఇంటర్నేషనల్ ప్రదర్శన కారులు నాలుగు భాగాలుగా విడపోయి హానికరం కాని రంగులన పంచిపెడుతూ ఉంటారు. అలాగే లస్సీ స్వీట్ ఫుడ్ ను కూడా అందిస్తారు.

**కశ్మీర్ సైనికుల పహార్ాలో** తుపాకుల చప్పుళ్ళతో ఉద్రిక్తంగా ఉండే అందాల కశ్మీర్ లో సైనికులతో సహా అందరూ హోలీ రంగు నీటిని ఒకరి మీద మరొకరు చల్లుకుంటారు. ఈ వేడుకలను చూడడానికి పర్యాటకులు కూడా అధికంగా వస్తారు. ఈ వేడుకలకు వెళ్లే వారి కోసం ఆయా ప్రాంతాలలోని టూరిజం వారు ప్రత్యేక సదుపాయాలను కూడా అందిస్తున్నారు. మీరు కూడా ఈ సంవత్సరం కాకపోతే వచ్చే సంవత్సరం హోలీకి అయినా పిల్లలతో సరధాగా ట్రిప్ కు ప్లాన్ చేసుకోండి.



**హోలీ ఎలా జరుపుకోవ్ాలి:** హోలీ రోజున సహజ రంగులు చల్లుకుంటే మనసుకి ఆనందంగా ఉంటుంది. హోలిక దహనం తర్వాత శీతాకాలం ముగిసి వేసవి కాలం మొదలవుతుంది. ఈ సమయంలో రంగులు వాడటం వల్ల చర్మంపై బ్యాక్టీరియా తగ్గుతాయి. ఇక హోలీ సమయంలో వాతావరణంలో మార్పులు వస్తాయి. దీంతో మనం త్వరగా అలసిపోతాం. నీరసంగా ఉంటాం. అలాంటప్పుడు బయటకి వచ్చి అందరితో కలిసి రంగులు ఆడుకుంటే ఆ నీరసం పోతుంది. బద్ధకం తగ్గి ఉత్సాహంగా ఉంటుందని చెబుతుంటారు. భారత్ ఆద్యంతం హోలీ ఆనంద తరంగాలు పంచుతుంది. చిన్న, పెద్ద అనే తేడా లేకుండా అందరూ రంగుల్లో మునిగిపోయే అపురూపమైన పండుగ ఇది.

**మనసుల మధ్య దూర్ాలను చెర్‌పేలా :**హోలీ అంటే రంగుల హరివిల్లు. ఉదయం నుంచే స్నేహితులు, కుటుంబ సభ్యులు పరస్పరం రంగులు రాసుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసుకుంటారు. నీటి బెలూన్లు, పిచ్కారీలతో పిల్లల సందడి వేరేలా ఉంటుంది. కొందరు పూలతో చేసిన సహజ రంగులను ఉపయోగిస్తారు. పూలు, పసుపు, కుంకుమ వంటి సహజ వనరులతో తయారైన రంగులు చర్మానికి హానికరం కావు. ప్రేమతో రాసిన రంగు మనసులను దగ్గర చేస్తుందనే నమ్మకంతో ఈ పండుగను జరుపుతారు. మనసుల మధ్య దూరాలను చెరిపేసేందుకు సమాజం పండుగను నడిపిస్తుంది అనేది జన నానుడి.

**పిల్లల చర్మంపై ఈ ప్రభావం :**

ఆధునిక కాలంలో రసాయనాలతో తయారైన రంగులు ఆరోగ్యానికి హానికరం అవుతున్నాయి. తక్కువ ధరకు లభించే ఈ రంగుల్లో సీసం, క్రోమియం వంటి హానికర లోహాలు ఉండే అవకాశం ఉంది. ఇవి చర్మ అలర్జీలు, కంటి సమస్యలు, శ్వాసకోశ ఇబ్బందులకు దారితీస్తాయి. పిల్లల సున్నితమైన చర్మంపై ఈ ప్రభావం మరింత తీవ్రమవుతుంది. ఆనందం కోసం వేసుకునే రంగు ఆరోగ్యాన్ని పాడు చేయవద్దని వైద్యులు సూచిస్తున్నారు.

**సహజ రంగులనే వినియోగిద్దాం :** సురక్షిత హోలీ కోసం సహజ రంగులనే ఉపయోగించడం మంచిదని వైద్యులు చెబుతున్నారు. ఇంట్లోనే పసుపు, కుంకుమ, చందనం, పూల పొడి వంటివాటితో రంగులు తయారు చేసుకోవచ్చు. చర్మానికి నూనె రాసుకోవడం, కళ్లకు గాగుల్స్, జుట్టుకు కవర్ ఉపయోగిస్తే రక్షణ ఉంటుందని చెబుతున్నారు. పర్యావరణ హితంగా పండుగ జరుపుకోవాలని సూచిస్తున్నారు. హోలీ మన సంస్కృతి, మన ఆనందం, మన ఆరోగ్యం దాంతో పాటు ప్రకృతిని కాపాడే బాధ్యత కూడా అని గుర్తించి జాగ్రత్తగా పండుగ జరుపుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

**హోలీ పండగను దేశవ్యాప్తంగా** పిల్లల నుంచి పెద్దలదాకా అంతా కలిసి సంతోషంగా జరుపుకుంటారు. ఈ పండగ రోజున రంగులు చల్లుకోవడం ఆనవాయితీ. దీనికోసం ప్రతి ఒక్కరూ సహజమైన రంగులను వాడాలి. రసాయనలతో కూడిన వాటిని వినియోగించరాదు. ఈ తరహా రంగుల వల్ల చర్మ సంబంధ వ్యాధులు, స్కిన్ క్యాన్సర్ వంటివి వచ్చే ప్రమాదముంది. శ్వాస సంబంధ వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. దీనితో పాటు ఈ రంగులు కళ్లో పడితే దృష్టి సమస్యలు కూడా రావచ్చు. దీనిని దృష్టిలో ఉంచుకుని కళ్లలో పడిన వెంటనే నీటితో శుభ్రంగా కడుక్కోవాలి. అప్పటికీ సమస్యగా అనిపిస్తే ఆసుపత్రికి వెళ్లాలి. అని వైద్యనిపుణులు చెపుతున్నారు.

## దేవాలయాలలో హోలీ



మన దేశంలోని ఇతర రాష్ట్రాలలో దేవాలయాలలోనూ హోలీ పంగుగను నిర్వహిస్తారు. అలాగే కొనిన ప్రాంతాల్లో హోలీని అత్యంత వేడుకగా భిన్నంగా జరుపుకుంటారు. మన తెలుగు రాష్ట్రాల్లో జరుపుకునే హోలీ పండుగకు పూర్తి భిన్నంగా వేడుకలుజరుపుకునే ప్రదేశాలు ఉన్నాయి.

**సంప్రదాయ వేడుకలు:** (మధుర-బృందావన్) కృష్ణుడు పుట్టిన మధురలోనూ చిన్న తనమంత గడిపిన బృందావనం లోనూ హోలీ పండుగ 40 రోజులు ముందు వసంత పంచమి నుంచి వేడుకలు జరుపుతారు. బృందావనంలోని బంకే బిహారీ ఆలయంలో వారం రోజులు ముందుగా మధురకు ఊరేగింపుగా తీసుకు వెళతారు. ఇది విశ్రామ్ ఘాట్ నుంచి ప్రారంభమవుతుంది. హోలీ గేట్ సమీపంలో పూర్తి అవుతుంది. హోలీ రోజు 7గంటలకు మధురలోని ద్వారకాదీష్ టెంపుల్ లో రంగులు వేయడంతో వేడుకలు ప్రారంభ మవుతాయి. పాటలు పాడుతూ భజనలు చేస్తారు. ఆ తర్వాత విశ్రామ్ ఘాట్ దగ్గర రంగులు జల్లుకుంటారు.

ఏనుగులతో హోలీ (జైపూర్) ప్రతి సంవత్సరం ఇక్కడ హోలీని ఏనుగుల పండుగగా నిర్వహిస్తారు. ఏనుగులను అందంగా రంగురంగులతో వస్తాయి. ఆభరణాలతో అలంకరిస్తారు. ఏనుగులకు అందాల పోటీలను నిర్వహిస్తారు. జానపద నృత్యాలు చేస్తారు. ఒక పక్క ఏనుగులు మరో పక్క స్థానికులు, విదేశీయులు ఉండి టగ్ ఆఫ్ వార్ ను ఆడుతారు. ఓ సరదా ఉత్సవంగా ఈ పండుగను జరుపుకుంటారు. అయితే యానిమల్ రైట్స్ గ్రూప్ వారు అభ్యంతరం చెప్పడంతో 2012 నుంచి ఈ ఉత్సవాలను ఏనుగులలో కొంత తగ్గింది. మ్యూజికల్ హోలీ (ఢిల్లీ) ఢిల్లీలో హోలి పండుగ రౌడీల వ్యవహారంగా ఉంటుంది. ముఖ్యంగా పహార్గంజ్ సమీపంలో ఆ రోజు పిల్లలు పెద్దలు ఎవరు బయట అడుగుపెట్టినా రంగులతో ముంచెత్తుతారు. ఇక్కడ 40మందికి పైగా భారతీయులు ఇంటర్నేషనల్ ప్రదర్శన కారులు నాలుగు భాగాలుగా విడిపోయి హానికరం కాని రంగులన పంచిపెడుతూ ఉంటారు. అలాగే లస్సీ స్వీట్ ఫుడ్ ను కూడా అందిస్తారు.

## మన దేశంలోని ఇతర రాష్ట్రాలలో

**లాఠ్ మర్ హోలీ (హర్యాన్ా) :** హర్యాణాలో దాదాపు ఇలాగే హోలీని జరుపుకుంటారు. దాని పేరు 'కరోర్ మార్' హోలీ క్కడ వదినలు, మరదళ్లు బావ లేదా మరిదిని బాగ కొడతారు. ఇది ఇక్కడి ప్రత్యేకత సంవత్సరమంతా వారు తమ మీద వేసిన జోకులను సెటైర్లకూ టీజింగులకు ఆ రోజు కసి తీర్చు కుంటారన్న మాట. ఇది కేవలం కుటుంబమంతా తమ విభేదాలను మర్చిపోయి కలిసిమెలిసి జీవించడానికి చేసుకునే పండుగ అని, ఇది అనాదిగా వస్తున్న సంప్రదాయమని వారు చెబుతారు. ఇక్కడ ఇంకో విశేషం ఏమిటం టే లాల్ మార్ హోలీలా ఇక్కడ మగవారుడోలు తెచ్చుకోరు ఆడవారు కూడా కేవలం దెబ్బలు తగలకుండా కొట్టాలి అనుకోరు చేతికి ఏది దొరికితే దాంతో కొడతారు. మంగవారు కూడా అలాగే ఏది దొరికితే దాన్ని అడ్డుపెట్టుకోవచ్చు స్తంభాలు గోడలు తలుపులు, బీరువాలు ఇలా ఏదో ఒక ప్రదేశాన్ని చాటుగా చేసుకొని తప్పించుకోవచ్చు. లేదా ఆడవారి చేతితో తన్నులు తిన్నవచ్చు.

**సాంస్కృతిక హోలీ (శాంతినికేతన్-వెస్ట్ బెంగాల్)** : జసంత్ ఉత్సవ్ (స్ప్రింగ్ ఫెస్టివల్)ను బెంగాలీ ప్రముఖ కవి రవీంద్రనాథ్ ఠాగూర్ శాంతినికేతన్ లో మొదలు పెట్టారు దానికి ప్రభావితులైన విశ్వవిఖ్యాత యూనివర్సిటీ విద్యార్థులు అప్పటి నుంచి పూలతోనూ రంగులతోనూ హోలీని




జరుపుకోవడం మొదలు పెట్టారు. సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు. రవీంద్రుని పాటలు పాడుతూ డాన్సులు చేస్తారు. బసంత్ ఉత్సవ్ బెంగాలీ చరిత్ర సంస్కృతిలో ఒక భాగంగా వెలుగొందుతోంది. ఇక్కడ జరిపే ఈ ఉత్సవ వేడుకలు అనేక మందిని దేశీ టూరిస్టులకు కూడా ఆకర్షించింది.

**జానపద హోలీ (పురూలియా, వెస్ట్ బెంగాల్):** వెస్ట్ బెంగాల్ లో బసంత్ ఉత్సవ్ ను మూడు రోజులు చేస్తారు. జానపద పండుగగా వేడుకలు జరుపుకుంటారు. స్థానిక ప్రజలు రకరకాల జానపద పాటలు పాడుతూ డాన్సులు చేస్తారు. ఇందులో చేసే నృత్యం దర్చురీఝుమూరే. నటువా నృత్యం ప్రధానమైనవి. పశ్చిమ బెంగాల్ ప్రాంతానికి ప్రత్యేకమైన బేల్ సంగీతకారులు పాటలు ఉంటాయి. గ్రామస్తులు తమను తాము నిలబెట్టుకోవడానికి సహాయపడే మార్గంగా ఈ వేడుకను నిర్వహిస్తారు. ఈ ప్రాంతానికి వెళ్ళడానికి కలకత్తాలో రైలు ఎక్కితే 5-6గంటలు పడుతుంది. రోడుడ రవాణా వాహనాలు కూడా ఉంటాయి. ఈ ఉత్సవాలను చూడడానికి పర్యాటకులు కూడా వస్తారు. వారు మూడు రోజులు ఉండడానికి టెంట్లను ఫోర్టబుల్ మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తారు. ఇక్కడ ఉత్సవాలు జరుగుతాయి.

**యోధుల హోలీ (వ్ారియర్ హోలీ ఆనంద్ పూర్ సాహెబ్ పంజాబ్)**

ఇక్కడ సిక్కుల గురువు గోబింద్ సింగ్ 1701 సంవత్సరంలో హోలీ ఉత్సవాలను నిర్వహించారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం జరుపుకుంటున్న ఈ ఉత్సవాలను 'హోలా మొహల్లా' అని పిలుస్తారు. అయితే ఈ ఉత్సవాలు మిగిలిన ప్రదేశాలకు భిన్నంగా జరుగుతాయి. ఒకరిపై ఒకరు రంగులు వేసుకోరు. ఇక్కడ ప్రజలు చురుకుదనం శారీరక దారుడ్య ప్రదర్శనలు జరుగుతాయి. కుస్తీ యుద్ధకళలు, కతితపోరాటాలు, సైనిక వ్యాయామాలు తలపాగ చుట్టుకునే విన్యాసాలు నిర్వహిస్తారు.

**ర్ాయల్ హోలీ (ఉదయ్ పూర్) :** దుష్ట సంహారానికి చిహ్నంగా ఇక్కడ హోలీకా దహన్ డారుతో జరుపుకుంటారు. సంప్రదాయంగా వస్తున్న ఈ పండుగ రోజు మంటలు వేస్తారు. ఈ వేడుకల్లో ఉదయ్ పూర్ మేహార్ రాచరిక కుటుంబ సభ్యులు పాల్గొంటారు. ఈ ఉత్సవాలను రాజభవనం నుండి మానేక్ చెక్ వరకు సిటీ ప్యాలెస్లోనూ నిర్వహిస్తారు. దీనిలో రాయల్ బ్యాండ్ వాయిస్తారు. గుర్రాలు కూడా పాల్గొంటాయి. తరువాత సంప్రదాయ ప్రకారం పవిత్రమైన అగ్నిని వెలిగిసాతరు. హోలిక దిష్టిబొమ్మను దహనం చేస్తారు.

**ఒరిస్సా...** ఒరిస్సాలోని జగన్నాథ పూరీ ఆలయాలలో కృష్ణుడు రాధా విగ్రహాలు ఉంచి ప్రత్యేక పూజలు చేసి ఆ తర్వాత వేడుకలు ప్రారంభిస్తారు.

**గుజర్ాత్...** గుజరాత్ లో పండుగను అత్యంత ఆనందోత్సహాల మధ్య జరుపుకుంటారు. చెడు మీద మంచి సాధించిన విజయానికి గుర్తుగా మంటలు వేసి దాని చుట్టూ చేరి నృత్యాలు చేస్తూ పాటలు పాడుతూ ఆనందిస్తారు. అందరూ పెద్ద మైదానం లాంటి ప్రదేశం వద్ద గుమిగూడి సామూహికంగా కూడా మంటలు వేసాతరు. ఈ మంటల్లో ఇంటోల ఉన్న పాత చెక్క సామాన్లు తీసుకువచ్చి వేస్తారు.

**మహార్ాష్ట్ర...**మహారాష్ట్రలో హోలిక దిష్టిబొమ్మను దహనం చేస్తారు. హోలీ వేడుకకు ఒక వారం ముందు యువకులు ఇంటింటికి తిరిగిపాత చెక్క సామాన్లు సేకరిస్తారు. ఉదయం వేసిన మంటలు సాయంత్రం దాకా మండుతూనే ఉంటాయి. అతిపెద్ద ఎత్తున మంటలకు ప్రత్యేకంగా చేసిన స్వీట్లను నైవేద్యంగా పెడతారు.

**మణిపూర్..** మణిపూర్ లో ఓ ఆచారం ఉంది. మగ పిల్లలు ఆడ పిల్లలకు డబ్బు లు ఇస్తేనే ఆడపిల్లలు వారి మీద రంగులు చల్లుతారు. రాత్రి సమయంలో చిన్న పెద్ద అందరూ కలిసి ఒకచోట చేరి మంటల చుట్టూ తిరుగుతూ నృత్యం చేస్తారు. ఇక్కడ వారం రోజుల పాటు ఉత్సవాలు నిర్వహిస్తారు. చివరి రోజు కృష్ణుడి ఆలయం వరకు ఊరేగింపు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేస్తారు. దేశమంతా ప్రతి సంవత్సరం ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి రోజు హోలీ పండుగ జరుపుకుంటారు.

కొలనుపాక కుమారస్వామి - 9963720669

# విమర్శలకు సంజు శాంసన్ మాస్ రివెంజ్

● 50 బంతుల్లో 97 పరుగులతో సంజు శాంసన్ ఒంటరి పోరాటం
● ఆ పోరాటం వెనుక ఎమోషనల్ మూమెంట్
● విజయం తర్వాత తన మనసులోని మాటలను పంచుకున్న సంజు శాంసన్



టీ20 వరల్డ్ కప్లో నిన్న జరిగిన డూ ఆర్ డై మ్యాచ్లో టీమిండియా అద్భుత విజయం సాధించి సెమీ ఫైనల్కు దూసుకెళ్లింది. ఈ గెలుపులో స్టార్ బ్యాటర్ సంజు శాంసన్ పోషించిన పాత్ర వెలకట్టలేనిది. గత కొంతకాలంగా సరైన ఫామ్ లేక విమర్శలు ఎదుర్కొంటున్న తరుణంలో, అత్యంత ఒత్తిడి ఉన్న మ్యాచ్లో ఆడిన ఇన్నింగ్స్ అందరినీ ఆశ్చర్యపరిచింది. వెస్టిండీస్ విసిరిన భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో వికెట్లు పడుతున్నా సంజు ఏమాత్రం బెదరకుండా ఆఖరి వరకు నిలబడి మ్యాచ్ను ముగించారు. ఈ విజయం తర్వాత సంజు తన మనసులోని మాటలను పంచుకుంటూ, కష్టకాలంలో తాను తీసుకున్న నిర్ణయాలు ఈరోజు ఫలితాన్ని ఇచ్చాయని చెప్పారు. ఆ ఆసక్తికరమైన విశేషాలు ఇప్పుడు వివరంగా చూద్దాం.

**సోషల్ మీడియాకు దూరం.. :** వెస్టిండీస్పై మ్యాచ్ గెలిచిన తర్వాత సంజు శాంసన్ మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా తనపై వస్తున్న విమర్శలను ఏమాత్రం పట్టించుకోలేదని చెప్పారు. ఫామ్ లేమితో ఇబ్బంది పడుతున్న సమయంలో సెల్ఫ్ బిలీఫ్ కోల్పోకుండా ఉండటానికి తన ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి, సోషల్ మీడియాకు పూర్తిగా దూరంగా ఉన్నట్లు వెల్లడించారు. "ఎవరో చెప్పే మాటలు వినడం కంటే, నా అంతరాత్మ చెప్పే మాటలు వినాలని నిర్ణయించుకున్నాను" అని సంజు పేర్కొన్నారు. తన టెక్నిక్ లో చిన్న మార్పులు చేసుకుంటూ, తన బేస్పై వర్క్ చేయడం వల్లే ఈ కీలక మ్యాచ్లో రాణించగలిగానని వివరించారు.

**ఒంటరి పోరాటం.. వికెట్లు పడుతున్నా చెదరని గురి**
ఈ మ్యాచ్లో 196 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో భారత్ తడబడింది. సూర్యకుమార్ యాదవ్ (18), తిలక్ వర్మ (27) కొంత సహకారం అందించినప్పటికీ, వికెట్లు వరుసగా పడటంతో మ్యాచ్ ఉత్కంఠగా మారింది. అయితే ఓపెనర్ గా వచ్చిన సంజు శాంసన్ మాత్రం ఒకవైపు పట్టుదలతో బ్యాటింగ్ చేస్తూ 12 ఫోర్లు, 4 సిక్సర్లతో 97 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచారు. ఈడెన్ గార్డెన్స్లో మంచు కురిసే సమయంలో బ్యాటింగ్ సులభం అవుతుందని అనుకున్నామని, కానీ వికెట్లు పడటం వల్ల ఛేజింగ్ కష్టమైందని సంజు అంగీకరించారు. తన అనుభవాన్ని రంగరించి జట్టును గెలిపించడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు.

**10 రోజుల విరామం ఇచ్చిన బలం :** వెస్టిండీస్ మ్యాచ్ కంటే ముందు తన ఫామ్ పై వస్తున్న విమర్శలను సంజు చాలా లోతుగా ఆలోచించారు. న్యూజిలాండ్ సిరీస్లో విఫలమైనప్పుడు వరల్డ్ కప్ జట్టులో ఉండాలనే తన కోరిక నెరవేరుతుందో లేదో అని భయపడ్డట్లు ఆయన తెలిపారు. అయితే ఆ తర్వాత దొరికిన 10 రోజుల విరామంలో ఎక్కడా మ్యాచులు ఆడకుండా తన టెక్నిక్లో ఉన్న లోపాలను సరిదిద్దుకున్నట్లు వెల్లడించారు. "సంజు.. ఇంకేం కావాలి? ఎందుకు ఇది వర్కవుట్ అవ్వడం లేదు?" అని తనలో తాను ప్రశ్నించుకున్నానని, ఆ ఆత్మశోధనే తన బేస్ను మార్చుకోవడానికి ఉపయోగపడిందని చెప్పారు.

**ఈరోజు అది నిజమైంది :** తన కెరీర్ లో ఈ ఇన్నింగ్స్ ఎంతో ప్రత్యేకమైనదని సంజు శాంసన్ ఎమోషనల్ అయ్యారు. దేశంలో కోట్లాది మంది క్రికెటర్లు ఇలాంటి ఒక రోజు కోసం కలలు కంటారని, తాను కూడా చిన్నప్పుడు తిరువనంతపురంలో ఉన్నప్పుడు ఇలాంటి మ్యాచులు గెలవాలని అనుకున్నానని చెప్పారు. "నేను ఆ కలను కనడానికి ధైర్యం చేశాను, ఈరోజు అది నిజమైంది" అని సంజు గర్వంగా చెప్పుకొచ్చారు.
నెగిటివ్ ఆలోచనలు వచ్చినప్పుడు వాటిని పాజిటివ్ గా మార్చుకోవడం నేర్చుకున్నానని, ఆ మార్పు వల్లే ఈరోజు భారత్ ను సెమీస్ కు చేర్చే ఇన్నింగ్స్ ఆడగలిగానని సంతోషం వ్యక్తం చేశారు. కేరళ నుంచి వచ్చి దేశాన్ని గెలిపించడం ఒక గొప్ప అనుభూతిని ఇస్తోందని అన్నారు.

**ఒత్తిడిలో షాట్ సెలక్షన్.. అనుభవం నేర్పిన పాఠం**
భారీ లక్ష్య ఛేదనలో రిస్క్ తీసుకోకుండా బౌండరీలపై దృష్టి పెట్టానని సంజు శాంసన్ వివరించారు. వికెట్లు పడుతున్న సమయంలో మ్యాచ్ ను ఆఖరి వరకు తీసుకెళ్లడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. "సాధారణంగా ఇలా చేయాలని అనుకుంటాం కానీ ప్రతిసారీ అది సాధ్యం కాదు, ఈసారి కుదిరినందుకు కృతజ్ఞతతో ఉన్నాను" అని సంజు చెప్పారు. జట్టులో లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ల సంఖ్య పెరగడం వల్ల దక్షిణాఫ్రికా మ్యాచ్ తర్వాత తనను ఓపెనర్ గా పంపించారని, ఆ అవకాశాన్ని అందిపుచ్చుకోవడం సంతృప్తిని ఇచ్చిందని వెల్లడించారు. జట్టు అవసరాలకు తగ్గట్టుగా తన బ్యాటింగ్ శైలిని మార్చుకోవడం తన బాధ్యతగా భావించానని సంజు వివరించారు.

**సెమీస్ పోరుకు సిద్ధం.. :** వెస్టిండీస్ పై సాధించిన ఈ విజయంతో భారత్ అధికారికంగా సెమీ ఫైనల్ కు చేరుకుంది. గ్రూప్ 1 లో కీలక మ్యాచులు గెలిచి టాప్ లో నిలిచిన భారత్, ఇప్పుడు సెమీస్ లో ఇంగ్లాండ్ ను ఎదుర్కోబోతోంది. ఈ కీలక పోరు మార్చి 5న ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరగనుంది. సంజు శాంసన్ ఫామ్ లోకి రావడం టీమ్ ఇండియాకు పెద్ద ప్లస్ పాయింట్ అని చెప్పవచ్చు. ఒత్తిడి ఉండే ఇలాంటి మ్యాచుల్లో సంజు వంటి ఆటగాళ్లు రాణించడం జట్టులో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది. చాలా మంది నుంచి తనకు సూచనలు వచ్చాయని, తన సహజమైన శైలిని మాత్రం వదులుకోలేదని సంజు స్పష్టం చేశారు. తన టెక్నిక్ సెటప్ లో అతిగా మార్పులు చేయకుండా కేవలం మానసికంగా బలంగా ఉండడం వల్ల ఈ విజయం సాధ్యమైందని చెప్పారు. ఏదేమైనా సంజు శాంసన్ లోని ఈ విశ్వాసం రాబోయే కీలక మ్యాచుల్లో టీమ్ ఇండియాకు ఎంతగానో ఉపయోగపడనుంది. ఇక నెక్స్ట్ మ్యాచ్ లో ఎలాంటి ఆటను చూపిస్తాడో చూడాలి.

## గురువుకు తగ్గ శిష్యుడు..

### గంభీర్ ఆటను గుర్తు చేసిన సంజూ!






టీ20 వరల్డ్ కప్ 2026లో కోల్కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన మ్యాచ్ లో వెస్టిండీస్ నిర్దేశించిన 196 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో సంజూ 50 బంతుల్లో 12 ఫోర్లు, 4 సిక్సర్లతో 97 పరుగులతో అజేయంగా రాణించాడు. ఒత్తిడిలోనూ చాలా కూల్ గా ఆడుతూ జట్టును విజయపథం వైపు నడిపించాడు. సంజూ శాంసన్ ఆడిన అజేయ 97 పరుగుల ఇన్నింగ్స్ భారత జట్టుకు సెమీఫైనల్ టికెట్ మాత్రమే కాదు.. అతనిపై ఉన్న నమ్మకాన్ని మరోసారి నిలబెట్టుకున్నాడు. 2020 ఐపీఎల్ సీజన్లో రాజస్థాన్ రాయల్స్ తరఫున సంజూ బాగా ఆడినప్పుడు గౌతమ్ గంభీర్ అతడిని భారత్ లో అత్యుత్తమ యువ వికెట్కీపర్ కమ్ బ్యాటర్ గా అభివర్ణించాడు. ముఖ్యంగా "సంజూ భారత్ తరఫున ఆడకపోతే అది సంజూకి కాదు.. దేశానికే నష్టం" అని అప్పట్లో గంభీర్ చెప్పిన మాటలు ఇప్పుడు నిజమయ్యాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలా నిరంతర అవకాశాలు ఇస్తే ప్రపంచ స్థాయి బ్యాటర్గా ఎదుగుతాడని కోచ్ గంభీర్ అప్పట్లోనే విశ్వాసం వ్యక్తం చేశారు.
అప్పట్లో జట్టులో స్థానం దక్కకపోవడం, స్థిరత్వం లేకపోవడం వంటి అంశాలపై చర్చలు జరిగినా గంభీర్ మాత్రం సంజూ ప్రతిభపై పూర్తి నమ్మకం ఉంచాడు. ఇప్పుడు అదే గంభీర్ భారత జట్టు హెడ్ కోచ్గా ఉండగా.. సంజూ కీలక సమయంలో మంచి ఇన్నింగ్స్ ను ఆడాడు. టోర్నమెంట్ ఆరంభంలో సంజూను జట్టులోంచి తప్పించాలని పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ఫామ్ లో లేదని విమర్శలు భారీగా వచ్చాయి.
అయితే ఈ విషయాలపై తాజాగా గంభీర్ స్పందిస్తూ.. "సంజూలో ఎంత సామర్థ్యం ఉందో మాకు తెలుసు. అతని ఖాతాలో మూడు టీ20 సెంచరీలు ఉన్నాయి. ప్రతి ఆటగాడికి "బ్యాడ్ టైం" వస్తుంది. అప్పుడు అతడికి మద్దతు అవసరం" అని అన్నారు. ఇది ఇలా ఉంటే.. సంజూ శతకానికి కేవలం మూడు పరుగుల దూరంలో నిలిచిపోయినా ఈ ఇన్నింగ్స్ ప్రత్యేకంగా గుర్తు ఉండిపోనుంది. అయితే కొందరు ఈ ఇన్నింగ్స్ ను 2011 వరల్డ్ కప్ ఫైనల్ లో గంభీర్ చేసిన 97 పరుగుల ఇన్నింగ్స్ ను గుర్తుచేసుకున్నారు. ఆ రోజు గంభీర్ కూడా కరెక్ట్ గా 97 పరుగులు చేసి భారత్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఇప్పుడు ఆయన శిష్యుడైన సంజూ కూడా అదే స్కోరుతో జట్టును గెలుపు దిశగా నడిపించడం అభిమానులను ఆకట్టుకుంది.

## టీ20 ప్రపంచ కప్లో కెనడా ఆడడం సంతోషం కలిగించింది



ప్రధాని నరేంద్ర మోదీ, కెనడా ప్రధాని మార్క్ కార్నీ సోమవారం న్యూఢిల్లీలో జరిగిన 'ఇండియా–కెనడా సీఈవోల ఫోరమ్'లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఇరు దేశాల సంబంధాలను క్రికెట్తో పోల్చుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2023లో ఖలిస్తానీ వేర్పాటువాద కార్యకలాపాల కారణంగా దెబ్బతిన్న ద్వైపాక్షిక సంబంధాలను పునరుద్ధరించుకునే దిశగా ఇరువురు నేతలు చర్చలు జరిపారు.
ఈ సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "మీలో చాలామంది క్రికెట్ను గమనిస్తూనే ఉంటారు. భారత్ వేదికగా జరుగుతున్న టీ20 వరల్డ్ కప్లో కెనడా జట్టు ఆడటం మనందరికీ ఎంతో సంతోషాన్నిచ్చింది. టీ20 క్రికెట్లో వేగవంతమైన నిర్ణయాలు, భయంలేని స్ట్రోక్స్, మ్యాచ్ విన్నింగ్ పార్ట్నర్షిప్లు ఎలా ఉంటాయో.. అలాగే భారత్, కెనడా కూడా కలిసి భవిష్యత్తును తీర్చిదిద్దుకుంటాయి" అని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో భారత్ అభివృద్ధి ప్రయాణంలో భాగం కావాలని ఆయన పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. మరోవైపు, భారత్లో జరిగిన 2026 ఐసీసీ మెన్స్ టీ20 వరల్డ్ కప్లో కెనడా ప్రదర్శన అంతంతమాత్రంగానే సాగింది. గ్రూప్–డిలో దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, ఆఫ్ఘనిస్తాన్, యూఏఈ వంటి జట్లతో పోటీపడిన కెనడా.. ఆడిన నాలుగు మ్యాచ్లలోనూ ఓటమిపాలై గ్రూప్ దశలోనే నిష్క్రమించింది. యూఏఈతో జరిగిన మ్యాచ్లో చివరి ఓవర్ వరకు పోరాడినా 5 వికెట్ల తేడాతో ఓడిపోయింది. బ్యాటింగ్లో అప్పుడప్పుడు మెరుపులు మెరిపించినా, నిలకడలేమి కారణంగా సూపర్–8 రేసులోకి రాలేకపోయింది.

## వరల్డ్ కప్ 2026లో అదృష్టం వల్లే విజయాలు

● టీమిండియా ప్రదర్శనపై అక్తర్ సంచలన వ్యాఖ్యలు
● వరల్డ్ కప్ గెలిచే అర్హత భారత్కు లేదు

టీ20 వరల్డ్ కప్ 2026లో భారత్ సెమీ ఫైనల్ చేరిన విషయం తెలిసిందే. సూపర్–8లో ఆదివారం వెస్టిండీస్తో జరిగిన డూ ఆర్ డై మ్యాచ్లో అద్భుత విజయాన్ని అందుకుని గ్రూప్–1 నుంచి రెండో స్థానంలో నిలిచి సెమీస్కు అర్హత సాధించింది. అయితే ఈ మెగా టోర్నీలో టీమిండియా ప్రదర్శనపై పాకిస్తాన్ మాజీ ఫాస్ట్ బౌలర్ షోయబ్ అక్తర్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. టోర్నీలో భారత్ అదృష్టం వల్లే విజయాలు సాధిస్తోందని, ఓ ఛాంపియన్ జట్టులా ఆడలేదని అభిప్రాయపడ్డాడు. ఒక్కో మ్యాచ్లో ఒక్కో ఆటగాడి మెరుపు ఇన్నింగ్స్ల వల్లే మ్యాచ్లు గెలుస్తోందని, జట్టుగా ఆధిపత్యం చూపడం లేదని అక్తర్ అంటున్నాడు. 'గ్రూప్ దశను పరిశీలిస్తే.. భారత్ పూర్తి స్థాయిలో ఏ మ్యాచ్నూ ఆధిపత్యం చెలాయించలేదు. అమెరికా మ్యాచ్లో సూర్యకుమార్ యాదవ్ ఇన్నింగ్స్తో పాటు ప్రత్యర్థి డ్రాప్ క్యాచ్లు మ్యాచ్ను భారత్ వైపు తిప్పాయి. పాకిస్థాన్ మ్యాచ్లో ఇషాన్ కిషన్ కీలక ఇన్నింగ్స్ మ్యాచ్ ఫలితాన్ని మార్చింది. వెస్టిండీస్ మ్యాచ్లో సంజు శాంసన్ వ్యక్తిగత ప్రతిభే భారత్కు విజయం అందించింది. దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్లో అయితే భారత్ పూర్తిగా వెనుకబడిపోయింది. ఆ మ్యాచ్ ఏకపక్షంగా జరిగింది. నా అభిప్రాయం ప్రకారం ఈ వరల్డ్ కప్ గెలిచే అర్హత దక్షిణాఫ్రికాకే ఉంది. టోర్నీలో అద్భుత క్రికెట్ ఆడుతూ ఆధిపత్యం చెలాయిస్తున్నారు. నిజమైన ఛాంపియన్ జట్టులా సఫారీ టీమ్ కనిపిస్తోంది. భారత్ జట్టు ప్రదర్శనలో ఇంకా మెరుగుపడాల్సి ఉంది' అని అక్తర్ సూచించాడు.

# టీ20 వరల్డ్ కప్ సెమీస్ హోరాహోరీ షురూ

● భారత్ వర్సెస్ ఇంగ్లాండ్..
వర్షం పడితే గెలుపెవరిది?



టీ20 వరల్డ్ కప్ 2026 రసవత్తరమైన ముగింపు దశకు చేరుకుంది. ఉత్కంఠభరితంగా సాగిన సూపర్ 8 సమరం ముగియడంతో, సెమీఫైనల్కు చేరిన ఆ నాలుగు జట్లు ఏవో తేలిపోయాయి. భారత్, ఇంగ్లాండ్, సౌతాఫ్రికా, న్యూజిలాండ్ జట్లు తమ అద్భుత ప్రదర్శనతో సెమీస్ బెర్తులను ఖరారు చేసుకున్నాయి. ఇక అసలైన యుద్ధం మొదలుకానుంది. మొదటి సెమీఫైనల్లో సౌతాఫ్రికా–న్యూజిలాండ్ తలపడనుండగా, రెండో సెమీఫైనల్లో చిరకాల ప్రత్యర్థులు భారత్–ఇంగ్లాండ్ అమీతుమీ తేల్చుకోనున్నాయి. వేదికల విషయంలో నెలకొన్న సందిగ్ధతకు కూడా తెరపడింది. పాకిస్థాన్ టోర్నీ నుంచి నిష్క్రమించడంతో ఐసీసీ వేదికలను అధికారికంగా ప్రకటించింది.
మొదటి సెమీఫైనల్ పోరు మార్చి 4, బుధవారం నాడు కోల్కతాలోని ప్రఖ్యాత ఈడెన్ గార్డెన్స్ మైదానంలో జరగనుంది. సౌతాఫ్రికా, న్యూజిలాండ్ జట్ల మధ్య ఈ మ్యాచ్ సాగనుంది. సాయంత్రం 6:30 గంటలకు టాస్ పడనుండగా, రాత్రి 7 గంటలకు ఆట ప్రారంభమవుతుంది. లీగ్ దశలో న్యూజిలాండ్ను సౌతాఫ్రికా ఓడించినప్పటికీ, నాకౌట్ మ్యాచుల్లో కివీస్ ఎప్పుడూ ప్రమాదకరమే. అందుకే ఈ మ్యాచ్లో ఇరు జట్ల మధ్య హోరాహోరీ పోరు ఖాయమని క్రికెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈడెన్ గార్డెన్స్ పిచ్ స్పిన్నర్లకు అనుకూలించే అవకాశం ఉండటంతో వ్యూహప్రతివ్యూహాలు ఆసక్తికరంగా మారనున్నాయి.
ఇక అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న రెండో సెమీఫైనల్ మార్చి 5, గురువారం నాడు ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరగనుంది. టీమిండియా తన చిరకాల ప్రత్యర్థి ఇంగ్లాండ్ను ఎదుర్కోబోతోంది. 2022 టీ20 వరల్డ్ కప్ సెమీఫైనల్లో ఇంగ్లాండ్ చేతిలో ఎదురైన ఘోర పరాభవానికి ప్రతీకారం తీర్చుకోవడానికి రోహిత్ సేనకు ఇది సరైన అవకాశం. సొంత గడ్డపై, వాంఖడే వంటి బ్యాటింగ్కు అనుకూలించే పిచ్పై భారత్ ఫేవరెట్గా కనిపిస్తున్నప్పటికీ, ఇంగ్లాండ్ హిట్టర్లను తక్కువ అంచనా వేయలేము. సాయంత్రం 6:30 గంటలకు టాస్, 7 గంటలకు మ్యాచ్ మొదలవుతుంది.
ముఖ్యంగా ఈ కీలక మ్యాచులకు వర్షం ముప్పు పొంచి ఉంటే పరిస్థితి ఏంటి? అనే ప్రశ్నకు ఐసీసీ స్పష్టమైన సమాధానం ఇచ్చింది. సెమీఫైనల్, ఫైనల్ మ్యాచుల కోసం ప్రత్యేకంగా రిజర్వ్ డేను కేటాయించింది. నిర్ణీత రోజున వరుణుడు అడ్డుపడి, కనీసం ఐదు ఓవర్ల ఆట కూడా సాధ్యపడకపోతే, మరుసటి రోజున మ్యాచ్ను నిర్వహిస్తారు. అయితే రిజర్వ్ డే వరకు వెళ్లకుండా అదే రోజున వీలైనంత వరకు ఆటను పూర్తి చేయడానికి అంపైర్లు ప్రయత్నిస్తారు. ఒకవేళ రిజర్వ్ డే నాడు కూడా ఫలితం తేలకపోతే సూపర్ 8 పాయింట్ల ఆధారంగా ఫైనలిస్టులను నిర్ణయిస్తారు.
ప్రస్తుతం భారత జట్టు ఫుల్ ఫామ్లో ఉండటం, స్టార్ ప్లేయర్లు రాణిస్తుండటంతో కప్పు కొట్టడం ఖాయమని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు డిఫెండింగ్ ఛాంపియన్ల తరహాలో ఇంగ్లాండ్ కూడా బలంగా ఉంది. ఈ క్రమంలో ముంబై, కోల్కతా స్టేడియాలు హౌస్ఫుల్ కావడం ఖాయం. కోట్లాది మంది కళ్లు ఇప్పుడు ఈ రెండు సెమీఫైనల్ మ్యాచులపైనే ఉన్నాయి. మరి ఫైనల్ మెట్లు ఎక్కి కప్పు వైపు అడుగులు వేసే ఆ రెండు జట్లు ఏవో తెలియాలంటే మరో రెండు రోజులు వేచి చూడాల్సిందే.

# అభిషేక్ త్వరగా అవుటవ్వడమే మంచిదైంది..



టీ20 వరల్డ్ కప్ 2026లో టీమిండియా సెమీఫైనల్కు దూసుకెళ్లినప్పటికీ, జట్టులోని కొందరు యువ ఆటగాళ్ల ఫామ్ ఇంకా ఆందోళనకరంగానే ఉంది. ముఖ్యంగా ఐపీఎల్లో సిక్సర్ల వర్షం కురిపించి, భారీ అంచనాలతో బరిలోకి దిగిన అభిషేక్ శర్మకు ఈ మెగా టోర్నీ ఒక పీడకలలా మారింది. జింబాబ్వేపై మెరుపు హాఫ్ సెంచరీతో ఆకట్టుకున్నప్పటికీ, ఆ తర్వాత జరిగిన మ్యాచ్ల్లో వరుసగా విఫలమవుతూ వస్తున్నాడు. వెస్టిండీస్తో జరిగిన కీలకమైన సూపర్ 8 పోరులో కేవలం 10 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్ చేరాడు. బ్యాటింగ్లోనే కాదు, ఫీల్డింగ్లో కూడా అభిషేక్ రెండు ఈజీ క్యాచ్లను చేజార్చి జట్టును ఇబ్బందుల్లోకి నెట్టాడు. అయితే అతడి వైఫల్యంపై టీమిండియా మాజీ కోచ్ అభిషేక్ నాయర్ చేసిన విశ్లేషణ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అభిషేక్ శర్మ త్వరగా అవుట్ అవ్వడం టీమిండియాకే మేలు చేసిందని నాయర్ అనడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది.
సాధారణంగా ఏ కోచ్ అయినా తన ఆటగాడు అవుట్ అయితే బాధపడతాడు, కానీ నాయర్ మాత్రం అభిషేక్ శర్మ అవుట్ అవ్వడాన్ని సానుకూల కోణంలో చూశారు. టీ20 క్రికెట్ అనేది కేవలం ఎక్కువ పరుగులు చేయడం మాత్రమే కాదు, తక్కువ బంతుల్లో ఎక్కువ ఇంపాక్ట్ చూపించడం అని ఆయన అభిప్రాయపడ్డారు. వెస్టిండీస్తో మ్యాచ్లో అభిషేక్ శర్మ 11 బంతులు ఆడి కేవలం 10 పరుగులు మాత్రమే చేశాడు. ఆ సమయంలో అతడు క్లీన్ హిట్టింగ్ చేయలేక స్ట్రగుల్ అవుతున్నట్లు కనిపించింది. ఒకవేళ అభిషేక్ అలాగే క్రీజులో ఉండి మరిన్ని బంతులు వృధా చేసి ఉంటే, రన్ రేట్ తగ్గిపోయేదని నాయర్ పేర్కొన్నారు. టీ20 ఫార్మాట్లో బ్యాటర్ ఫామ్లో లేనప్పుడు లేదా బంతిని సరిగ్గా టైమ్ చేయలేనప్పుడు, త్వరగా అవుట్ అయిపోవడమే మంచిదని, దీనివల్ల తర్వాతి వచ్చే బ్యాటర్లకు ఎక్కువ సమయం దొరుకుతుందని ఆయన వివరించారు.
అభిషేక్ నాయర్ తన వాదనను సమర్థిస్తూ షాయ్ హోప్ ఉదాహరణను కూడా ప్రస్తావించారు. వెస్టిండీస్ బ్యాటర్ షాయ్ హోప్ పవర్ప్లే అంతా ఆడి ఆ తర్వాత అవుట్ అయ్యాడని, అది ఆ జట్టుకు నష్టం కలిగించిందని గుర్తు చేశారు. అదే రీతిలో అభిషేక్ శర్మ కూడా 9 బంతుల్లో 9 పరుగులు చేస్తున్నప్పుడు మరింత సమయం తీసుకోవాలని చూడకుండా, షాట్లు ఆడబోయి అవుట్ అవ్వడం సరైన నిర్ణయమేనని నాయర్ అన్నారు. దీనివల్ల సంజు శాంసన్, తిలక్ వర్మ వంటి ఆటగాళ్లకు ఇన్నింగ్స్ నిర్మించడానికి తగినంత సమయం లభించిందని ఆయన విశ్లేషించారు. టీమిండియా గెలవాలంటే రన్ రేట్ పడిపోకుండా చూసుకోవడం ముఖ్యం కాబట్టి, అభిషేక్ శర్మ తన వికెట్ త్యాగం చేయడం జట్టుకే లాభం చేకూర్చిందని ఆయన చమత్కరించారు.
ఈ మ్యాచ్లో అభిషేక్ శర్మ విఫలమైనప్పటికీ, టీమిండియాను సంజు శాంసన్ అద్భుతమైన ఇన్నింగ్స్తో ఆదుకున్నాడు. 196 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో సంజు కేవలం 50 బంతుల్లోనే 97 పరుగులు చేసి నాటౌట్గా నిలిచాడు. అతడికి తోడుగా తిలక్ వర్మ 27 పరుగుల కీలక సహకారం అందించగా, చివర్లో శివమ్ దూబే మెరుపులు మెరిపించాడు. ఒకవేళ ఓపెనర్ అభిషేక్ శర్మ ఎక్కువ బంతులు ఆడి స్లోగా పరుగులు చేసి ఉంటే, లక్ష్యం మరింత కష్టమయ్యేదని అభిమానులు కూడా ఇప్పుడు నాయర్ మాటలతో ఏకీభవిస్తున్నారు.
అయితే సెమీఫైనల్ వంటి పెద్ద మ్యాచుల్లో అభిషేక్ శర్మ తన సహజసిద్ధమైన దూకుడును ప్రదర్శించి, కనీసం పవర్ప్లేలో మెరుపులు మెరిపించాలని మేనేజ్మెంట్ కోరుకుంటోంది. ముఖ్యంగా అభిషేక్ శర్మ ఫీల్డింగ్ లోపాలు జట్టుకు ఆందోళన కలిగిస్తున్నాయి. వెస్టిండీస్ ఇన్నింగ్స్ సమయంలో రెండు లాలీపాప్ వంటి క్యాచ్లను జారవిడచడం చూస్తుంటే, అతడు మానసిక ఒత్తిడికి లోనవుతున్నట్లు కనిపిస్తోంది. గిల్, సంజు శాంసన్ వంటి సీనియర్ ప్లేయర్లు ఒకవైపు రాణిస్తుంటే, యువ ఆటగాడైన అభిషేక్ పై ఒత్తిడి పెరగడం సహజమే. అయితే సెమీఫైనల్లో ఇంగ్లాండ్ వంటి బలమైన ప్రత్యర్థితో తలపడేటప్పుడు ఫీల్డింగ్ మిస్టేక్స్ చేస్తే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. కోచ్ గంభీర్ కూడా ఫీల్డింగ్ విషయంలో రాజీ పడకూడదని ఆటగాళ్లను హెచ్చరించిన నేపథ్యంలో, సెమీస్ నాటికి అభిషేక్ తన లోపాలను సరిదిద్దుకుంటాడని భావిస్తున్నారు. మొత్తానికి 2026 టీ20 వరల్డ్ కప్ సెమీఫైనల్ పోరుకు సర్వం సిద్ధమైంది. మార్చి 5న ముంబైలోని వాంఖడే స్టేడియంలో భారత్–ఇంగ్లాండ్ తలపడనున్నాయి. అభిషేక్ శర్మ తనను తాను నిరూపించుకోవడానికి ఇదొక సువర్ణావకాశం. ఒకవేళ ఇక్కడ కూడా విఫలమైతే, టీమిండియాలో అతడి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉంది. నాయర్ అన్నట్లు వికెట్ త్యాగం చేయడం అప్పుడప్పుడు జట్టుకు మేలు చేయవచ్చు కానీ, ఒక ఓపెనర్గా జట్టుకు అదిరిపోయే ఆరంభం ఇవ్వడమే అతడి అసలు బాధ్యత. మరి వాంఖడే గడ్డపై ఈ యంగ్ సెన్సేషన్ పుంజుకుంటాడా? లేక తన పేలవ ప్రదర్శనను కొనసాగిస్తాడా? అనేది తెలియాలంటే మరో మూడు రోజులు వేచి చూడాల్సిందే.



# అభిషేక్ విఫలమవడానికి కారణం?

పొట్టి ప్రపంచకప్ సూపర్–8లో భాగంగా చావోరేవో తేల్చుకోవాల్సిన పరిస్థితిలో టీమ్ఇండియా ( ఆదివారం వెస్టిండీస్తో తలపడింది. అయితే అత్యంత కీలకమైన ఈ మ్యాచ్లో అభిషేక్ శర్మ విఫలమయ్యాడు. 11 బంతుల్లో కేవలం 10 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఈ టోర్నమెంట్లో వరుసగా విఫలమవడం గమనార్హం. సూపర్ 8లో జింబాబ్వేతో జరిగిన మ్యాచ్లో మాత్రం హాఫ్సెంచరీ సాధించాడు. గ్రూప్స్టేజిలో ఆడిన మూడు మ్యాచుల్లో వరుసగా మూడు సార్లు డకౌటయ్యాడు.
భారత జట్టు మార్చి 5న ఇంగ్లాండ్తో సెమీఫైనల్ మ్యాచ్ ఆడనుంది. ఈ నేపథ్యంలో అభిషేక్ శర్మ ఫామ్ లేమి చర్చనీయాంశంగా మారుతోంది. ఈ మెగాటోర్నీలో ఇప్పటి వరకు ఆరు మ్యాచుల్లో 80 పరుగులు మాత్రమే చేశాడు. ఈ నేపథ్యంలో టీమ్ఇండియా మాజీ క్రికెటర్ అనిల్ కుంబ్లే కీలకమైన వ్యాఖ్యలు చేశాడు. అభిషేక్ శర్మలో ఆత్మవిశ్వాసం లోపించిందన్నాడు. అందుకే అతడు పరుగులు రాబట్టలేకపోతున్నాడని అభిప్రాయపడ్డాడు. 'అభిషేక్ శర్మ ఆత్మవిశ్వాసంతో కనిపించడం లేదు. వెస్టిండీస్తో మ్యాచ్ గెలిచాం. సెమీఫైనల్లో ఇంగ్లాండ్తో పోరు ఛాలెంజింగ్గానే ఉండనుంది. వారి జట్టులో విల్ జాక్స్ ఉన్నాడు. అతడు పవర్ప్లేలో బౌలింగ్ చేస్తున్నాడు. అతడి బౌలింగ్లో ఆడటం కాస్త కష్టమే. అయితే ఫామ్లో లేనప్పటికీ జట్టు నుంచి తప్పించొద్దు' అని సూచించాడు.

'భారత్ గెలిచింది కాబట్టి..'
వెస్టిండీస్తో భారత విజయం అభిషేక్ శర్మకు రక్షణ కవచంలా పనిచేసిందని దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్ డుప్లెసిస్ అభిప్రాయపడ్డాడు. 'మంచి విషయం ఏంటంటే.. ప్రస్తుతం వారు గెలిచారు. జట్టు విజయాలు సాధిస్తున్నప్పుడు.. ఫామ్లో లేని వ్యక్తి కూడా టీమ్తోనే ఉంటాడు. కాని పరాజయం పాలైనప్పుడే అందరూ విమర్శిస్తారు. ఆ వ్యక్తి ఓటమికి బాధ్యతను తీసుకోవాల్సి వస్తుంది. అయితే అతడు సెమీఫైనల్స్లో రాణిస్తాడనే ఆశిస్తున్నాను' అని అన్నాడు.

# సినిమా



# ప్రభాస్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ అభిమానులకు గుడ్ న్యూస్! డార్లింగ్ లీడ్ రోల్ లో భారీ అంచనాల మధ్య తెరకెక్కబోతున్న సలార్ 2పై ఎట్టకేలకు అధికారిక అప్డేట్ వచ్చింది. ఆ సినిమా ఫస్ట్ పార్ట్ బ్లాక్ బస్టర్ హిట్ అవ్వడంతో సీక్వెల్ పై ప్రేక్షకుల్లో ఓ రేంజ్ లో ఆసక్తి నెలకొంది. దీంతో ఇప్పుడు సలార్ 2 నిర్మాత కీలక అప్‌డేట్ ఇవ్వగా.. సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. సలార్ ప్రొడ్యూసర్ విజయ్ కిరగందూర్ తాజా అప్డేట్ ఇచ్చారు. అభిమానుల నుంచి రోజూ సీక్వెల్ పై ప్రశ్నలు వస్తున్నాయని, అందుకే ప్రత్యేకంగా స్పందిస్తున్నామని తెలిపారు. సలార్ 2ను భారీ స్థాయిలో నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని, షూటింగ్ త్వరలోనే ప్రారంభమవుతుందని స్పష్టం చేశారు. ఈసారి స్టోరీ, యాక్షన్ ఎపిసోడ్లు, విజువల్స్ అన్నీ మరింత గ్రాండ్ గా ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు. అయితే సలార్: పార్ట్ 1 సీజ్ ఫైర్ బాక్సాఫీస్ వద్ద భారీ వసూళు సాధించింది. మాస్ యాక్షన్, ఎమోషన్స్, ప్రభాస్ స్క్రీన్ ప్రెజెన్స్ సినిమాను కల్ట్ రేంజ్ లో తీసుకెళ్లాయి. థియేటర్లలోనే కాదు, ఓటీటీలో కూడా ఆ సినిమా అత్యధిక వ్యూస్ సాధించి ప్రభాస్ కెరీర్‌లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించింది. దీంతో రెండో పార్ట్ పై ఫ్యాన్స్ అంచనాలు మరింత పెరిగాయి. ఆ సినిమాకు దర్శకత్వం వహించిన ప్రశాంత్ నీల్ తన మేకింగ్ స్టైల్ తో ఇప్పటికే భారీ యాక్షన్ చిత్రాలకు బ్రాండ్ గా మారారు. ఆయన తెరకెక్కించే ప్రతి ప్రాజెక్ట్ కూడా భారీ స్థాయిలోనే ఉంటుందని ప్రేక్షకులు, అభిమానులు ఫిక్స్ అయిపోయారు. ఇప్పుడు సలార్ 2 విషయంలో కూడా అదే రేంజ్ లో యాక్షన్, డ్రామా, ఎమోషన్ మిక్స్ ఉంటుందని టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం ప్రభాస్ చేతిలో వరుస సినిమాలు ఉన్నాయి. ఒకవైపు స్పిరిట్, మరోవైపు ఫౌజీ వంటి ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. అలాగే కల్కి 2898 ఏడీ సీక్వెల్ పనులు కూడా కొనసాగుతున్నాయి. ఆ కమిట్మెంట్ల కారణంగా సలార్ 2 ఆలస్యమైందనే ప్రచారం జరిగింది. అయితే అన్ని ప్రాజెక్టులు పూర్తయ్యాక సలార్ సీక్వెల్ పై పూర్తి ఫోకస్ పెట్టనున్నట్లు సమాచారం. ఇక దర్శకుడు ప్రశాంత్ నీల్ కూడా భారీ చిత్రం డ్రాగన్ తో బిజీగా ఉన్నారు. దీంతో ఇద్దరి షెడ్యూల్స్ సెట్ అయిన వెంటనే సలార్ 2 సెట్స్ మీదకు వెళ్లే అవకాశం ఉంది. వచ్చే ఏడాది నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలయ్యే ఛాన్స్ ఉందని తెలుస్తోంది.

### సూర్య, వెంకీ అట్లూరి కలయికలో

## విశ్వనాథ్ & సన్స్



సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న సూర్య46 చిత్రానికి విశ్వనాథ్ ? సన్స్ అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ పేరు విన్న తక్షణమే ఒక క్లాసీ, స్వచ్ఛమైన కుటుంబ కథా చిత్రాన్ని చూడబోతున్నామని స్పష్టమవుతోంది. సూర్య ఒక చిన్నారితో కలిసి కనిపించిన ఫస్ట్ లుక్ పోస్టర్లు.. మధుర జ్ఞాపకాలను గుర్తు చేస్తూ, సూర్యలోని పాతకాలపు మాధుర్యాన్ని మళ్లీ తెరపై చూపిస్తూ ప్రేక్షకులకు అందమైన అనుభూతిని కలిగిస్తున్నాయి. భారీ స్థాయి కుటుంబ కథా చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో మమిత బైజు, రాధిక శరత్‌కుమార్, రవీనా టాండన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. సార్/వాతి, లక్కీ భాస్కర్ వంటి వరుస విజయాలతో దూసుకుపోతున్న బ్లాక్‌బస్టర్ దర్శకుడు వెంకీ అట్లూరి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. గొప్ప కథకుడిగా, భావోద్వేగాలతో కూడిన రచనకు పేరుగాంచిన ఆయన, ఈ సినిమాతో మరో చిరస్మరణీయ అనుభూతిని అందించనున్నారు. విజయవంతంగా చిత్రీకరణ పూర్తి చేసుకున్న విశ్వనాథ్ ? సన్స్, జూలైలో ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటికే ఈ సినిమాపై అభిమానుల్లో, ప్రేక్షకుల్లో భారీ అంచనాలు, ఉత్సాహం నెలకొనగా.. వాటిని రెట్టింపు చేసేలా త్వరలోనే టీజర్ విడుదల కానుంది. ప్రేక్షకులను గొప్ప సినీ అనుభూతిని అందించడం కోసం అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండగా, ఛాయాగ్రాహకుడిగా నిమిష్ రవి వ్యవహరిస్తున్నారు. ఎడిటింగ్ బాధ్యతలను నవీన్ నూలి నిర్వహిస్తున్నారు. కళా దర్శకుడిగా బంగ్లాన్ వ్యవహరిస్తున్నారు.

### వరల్డ్ వైడ్‌గా

# ఆర్ కే దీక్ష



ఆర్ కె ఫిలిమ్స్, సిగ్ధ క్రియేషన్స్ బ్యానర్‌లో డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ దర్శక నిర్మాతగా డి ఎస్ రెడ్డి సమర్పణలో ఢీ, జోడి ఫేమ్ అక్సఖాన్, అలేఖ్య రెడ్డి హీరోయిన్స్ గా, కిరణ్ హీరోగా నటిస్తున్న చిత్రం ఆర్ కే దీక్ష. ఈ చిత్రంలో తులసి, అనూష,కీర్తన, ప్రవల్లిక, రోహిత్ శర్మ ఇతర కీలక పాత్రలు పోషించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఆర్ కే దీక్ష సినిమాను ఏప్రిల్ మొదటి వారంలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నారు. ఈ సందర్భంగా దర్శకనిర్మాత డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ – మా ఆర్ కే దీక్ష సినిమా అన్ని కార్యక్రమాలు పూర్తయ్యాయి. సెన్సార్ పనులు జరుగుతున్నాయి. ఏప్రిల్ మొదటి వారంలో మా చిత్రాన్ని రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం. సిటీలోనే వంద స్క్రీన్స్ లో మా మూవీని రిలీజ్ చేయాలని అనుకుంటున్నాం. దీక్ష, పట్టుదల ఉంటే ఎవరైనా జీవితంలో ఏదైనా సాధించగలరు అని చెప్పే మంచి సందేశంతో మా మూవీని రూపొందిస్తున్నాం. అక్సాఖాన్ డ్యాన్సర్ క్యారెక్టర్ లో కనిపించనుంది. ఆమె ప్రియుడిగా సైకో క్యారెక్టర్ లో జమ్మూ కాశ్మీర్ కు చెందిన రోహిత్ శర్మ నటిస్తున్నారు. ఆయన ఈ సినిమాతో టాలీవుడ్ లో మంచి పేరు తెచ్చుకుంటారు.

# వరలక్ష్మి శరత్ కుమార్ 'పోలీస్ కంప్లైంట్'



సౌత్ ఇండియన్ టాలెంటెడ్ నటి వరలక్ష్మి శరత్ కుమార్, వెర్సటైల్ యాక్టర్ నవీన్ చంద్ర ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'పోలీస్ కంప్లైంట్'. ఎంఎస్‌కే ప్రమిద శ్రీ ఫిలిమ్స్ బ్యానర్‌పై, బాలకృష్ణ మహారాణా నిర్మిస్తున్న ఈ సినిమాలో వరలక్ష్మి శరత్ కుమార్ – నవీన్ చంద్ర జంటపై చిత్రీకరించిన బ్యూటిఫుల్ మెలోడియస్ సాంగ్ ప్రేమ ఓ ప్రేమ అనే పల్లవితో మొదలైన ప్రేమ గీతాన్ని సీనియర్ జర్నలిస్టు ప్రభు లాంచ్ చేశారు. ఈ పాట అన్విక ఆడియోస్ ద్వారా రిలీజ్ అయింది. ప్రేమ ఓ ప్రేమ పాటకు సంగీతం సుధాకర్ మారియో సమకూర్చారు. ఈ పాట యూత్‌కు బాగా నచ్చుతుందని, ట్రెండింగ్‌గా నిలిచిపోతుందని, సూపర్ హిట్ లవ్ సాంగ్స్‌ల్లో ఈ పాట కూడా చోటు దక్కించుకుంటుందని దర్శకుడు సంజీవ్ మేగోటి నమ్మకాన్ని వ్యక్తం చేశారు. హారర్ థ్రిల్లర్, అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా తెరకెక్కించినట్టు తెలిపారు. యాక్షన్, కామెడీ, రొమాన్స్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందించారు. ఇటీవల సెన్సార్ కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈ చిత్రాన్ని త్వరలోనే విడుదల చేయనున్నారు.

# 'జబ్ ఖులి కితాబ్' ట్రైలర్



హిందీ జీ5 తాజాగా 'జబ్ ఖులి కితాబ్' ట్రైలర్‌ను రిలీజ్ చేసింది. ప్రేక్షకులకు ఓ అందమైన, పరిణతి చెందిన ప్రేమను చూపించే ప్రయత్నం చేసింది. సౌరభ్ శుక్లా రచన, దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో పంకజ్ కపూర్, డింపుల్ కపాడియా ప్రధాన పాత్రల్ని పోషించారు. ఐదు దశాబ్దాల పాటు కొనసాగిన వివాహబంధం, భావోద్వేగ సంక్లిష్టతలు, వృద్ధాప్యంలో విడాకులు ఎందుకు కోరుకుంటున్నారు? అనే కాన్సెప్ట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ట్రైలర్‌లో ఎంతగా నవ్వించారో.. అంతే స్థాయిలో ఆలోచనల్ని రేకెత్తించారు. ఈ ట్రైలర్‌ను చూస్తే.. గోపాల్ (పంకజ్ కపూర్), అనసూయ (డింపుల్ కపాడియా) ప్రపంచం ఏంటో అర్థం అవుతుంది. ఈ జంట 50 సంవత్సరాల తమ వివాహ బంధానికి ఫుల్ స్టాప్ పెట్టాలని, విడాకులు తీసుకోవాలని అనుకుంటారు. గోపాల్ విడాకులు కావాలని కోరితే.. అనసూయ మాత్రం విడాకులకు అంగీకరించదు. ఇక వారి పిల్లలు, మనవళ్లు, మనవరాళ్లతో కుటుంబం ఎంతో నిండుగా ఉంటుంది. చావు బతుకుల్లో బెడ్డు మీద ఉండే తన భార్య కోసం గోపాల్ ఎంతో ఆరాట పడుతుంటాడు. కానీ విడాకులు ఎందుకు అడుగుతున్నాడు? దీని వెనుకున్న కథ ఏంటి? అనే ఉత్సుకతను కలిగించేలా ట్రైలర్‌ను కట్ చేశారు. పంకజ్ కపూర్ మాట్లాడుతూ .. "జబ్ ఖులి కితాబ్' చిత్రం సౌరభ్ శుక్లా దర్శకత్వం, రచన వల్ల ప్రత్యేకంగా నిలిచింది. పరిణతి చెందిన ప్రేమను చెప్పాలని అనుకోవడం గొప్ప విషయం. ఎంతో నిజాయితీ, సున్నితత్వంతో ఈ మూవీని ఆయన చేశారు. సౌరభ్ రిఫ్రెషింగ్ మాత్రమే కాకుండా, లోతుగా వాస్తవికమైన కథనాన్ని రూపొందించారు. ప్రేమ వయస్సుతో మసకబారదని ఈ సినిమాతో చెప్పే ప్రయత్నం చేశారు. ప్రేమ కాలానికి తగ్గట్టుగా పరిణామం చెందుతుంది.

### డ్యాన్సర్ శ్రేష్టి వర్మ కొరియోగ్రఫీలో

# 'ధర్మస్థల నియోజకవర్గం'



మూవింగ్ డ్రీమ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పతాకంపై సుమన్, సాయి కుమార్, నటరాజ్, వరుణ్ సందేశ్, వితికా షేరు ప్రధాన పాత్రలలో నటిస్తున్న చిత్రంతో ప్రముఖ డ్యాన్సర్ అండ్ కొరియో గ్రాఫర్ శ్రేష్టి వర్మ ఓ ఐటెం సాంగ్ తో ఎంట్రీ ఇస్తున్నారు. జై జ్ఞాన ప్రభ తోట దర్శకత్వంలో మేరు భాస్కర్ నిర్మిస్తోన్న పొలిటికల్ ఎంటర్‌టైనర్ చిత్రం 'ధర్మస్థల నియోజకవర్గం'. ఇటీవలే షూటింగ్ కంప్లీట్ చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్న ఈ చిత్రానికి సంబంధించి మ్యూజికల్ ప్రమోషన్స్‌ను మేకర్స్ ప్రారంభించారు. 'న్యాయం చేయరా దేవుడా..' అంటూ వర్మ డ్యాన్స్ నెంబర్‌తో ప్రేక్షకులను పలకరించనున్నారు. ఈ వారంలోనే ఈ సాంగ్‌ని మేకర్స్ విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు జై జ్ఞాన ప్రభ తోట మాట్లాడుతూ.. ఒక డిఫరెంట్ పొలిటికల్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్‌గా 'ధర్మస్థల నియోజకవర్గం' చిత్రాన్ని రూపొందిస్తున్నాం. ఈ చిత్రంలో సీనియర్ నటులైన సాయికుమార్, సుమన్‌లతో పాటు యంగ్ హీరోస్ కూడా నటిస్తున్నారు. ఇండియన్ స్క్రీన్‌పై ఇప్పటి వరకు లేని విధంగా.. డ్యాన్సర్ అండ్ కొరియోగ్రాఫర్ శ్రేష్టి వర్మ ఈ చిత్రంలో ఓ ఐటెం సాంగ్ తో ఎంట్రీ ఇస్తున్నారు. ఆమె ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణ కానున్నారు. 'న్యాయం చేయరా దేవుడా..' లిరికల్ సాంగ్‌తో మ్యూజిక్ ప్రమోషన్స్‌ని మొదలు పెట్టబోతున్నాం. ఈ సాంగ్‌లో శ్రేష్టి వర్మ స్టెప్స్ అందరినీ కనువిందు చేయనున్నాయి' అని తెలిపారు.

# సువర్ణ టెక్స్‌టైల్స్ టీజర్

శివకుమార్ రామచంద్రవరపు, డిబోరా డోరిస్ ఫెల్, రాజశేఖర్ అనింగి, విక్రమాదిత్య డాంబర్ ప్రధాన పాత్ర దారులుగా ప్రశాంత్ నామిని రచన దర్శకత్వంలో తెరకెక్కుతున్న సువర్ణ టెక్స్టైల్స్ ఈ చిత్రం టీజర్ ను ఇటీవలే విడుదల చేశారు. యూత్ ఫుల్ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ఎ.వై.వి.ప్రొడక్షన్స్, సనాతన క్రియేషన్స్ బ్యానర్స్ పై నిర్మాత అనిల్ ఈరుగుదిండ్ల నిర్మిస్తున్నారు. ఆదివారం ప్రసాద్ ల్యాబ్ లో దర్శకుడు వేణు ఉడుగుల ఈ చిత్రం టీజర్ ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా... హీరో శివకుమార్ మాట్లాడుతూ... ప్రస్తుతం ఎన్టీఆర్ తో కలిసి ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న డ్రాగన్ లో చేస్తున్నా... కచ్చితంగా 2 వేల కోట్లు కలెక్ట్ చేస్తాడు.. చూసారుగా తారక్ గారు ఎలా సన్నబడి ఎడారి లో కళ్లజోడు పెట్టుకొని నడుస్తుంటే తారక్ నెక్స్ట్ లెవెల్ లో ఉంటాడు.. ఈ సినిమా విషయానికి వస్తే.. హైటెక్ సిటీ వీధుల్లో నైటీ వేసుకుని పరిగెత్తించాడు. మంచి జీల్ ఉన్న దర్శకుడు ప్రశాంత్ నామిని. ఎంతో ప్యాషన్ తో సినిమా తీశాడు. కచ్చితంగా నచ్చుతుంది.



# బ్లూ వెలుగుల్లో రకుల్

రకుల్ ప్రీత్ సింగ్.. సాధారణంగా ప్రతి ఒక్కరి జీవితంలో ఏదో ఒక అద్భుతమైన క్షణం జరిగే ఉంటుంది. అయితే ఇప్పుడు తన జీవితంలో ఆ మధురమైన క్షణం వచ్చింది అంటూ రకుల్ ప్రీత్ సింగ్ తన ఇన్స్టాగ్రామ్ ద్వారా షేర్ చేసుకున్న ఫోటోలు అభిమానులను ఆనందానికి గురి చేస్తున్నాయి. అసలు విషయంలోకి వెళ్తే.. ఇటీవల ఈమె నటించిన దేదే ప్యార్ దే 2 సినిమాకి గాను బెస్ట్ పెర్ఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు అందుకోవడం గమనార్హం. ఈ నేపథ్యంలోనే తాజాగా జీ సినీ అవార్డ్స్ 2026 వేడుకల్లో భాగంగా రకుల్ ప్రీత్ సింగ్ అవార్డు అందుకున్న క్షణాలకు సంబంధించిన ఫోటోలను తన ఇన్స్టాగ్రామ్ వేదికగా పంచుకుంది. ఇందులో బ్లూ గ్లిటర్తో డిజైన్ చేసిన ఒక అందమైన డ్రెస్ ధరించి తన అందాలతో వేడుకకే స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది ఈ ముద్దుగుమ్మ. ఫ్రంట్ డీప్ వీ నెక్ తో డిజైన్ చేసిన ఈ డ్రెస్ ఈమె అందాలను రెట్టింపు చేసింది. అసలే వైట్ స్కిన్ టోన్ దీనికి తగ్గట్టు బ్లూ డ్రెస్ ఇక ఈమె అందాలను ఏ విధంగా మార్చేసిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మొత్తానికైతే బ్లూ డ్రెస్ లో జీ సినీ అవార్డ్స్ వేడుకల్లో స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది రకుల్ ప్రీత్ సింగ్. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ఇకపోతే రకుల్ ప్రీత్ సింగ్ ఈ విషయాన్ని అభిమానులతో పంచుకుంటూనే మరొకవైపు ఇలా క్యాప్షన్ జోడించింది. చాలా సంవత్సరాల తర్వాత మొదటిసారి జీ సినీ అవార్డును అందుకోవడం ..అందులోనూ దేదే ప్యార్ దే 2 చిత్రానికి బెస్ట్ పెర్ఫార్మర్ ఆఫ్ ది ఇయర్ విభాగంలో అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉంది. ముఖ్యంగా కొన్ని ప్రయాణాలు ఎప్పుడు మీతోనే ఉంటాయి. అది ప్రేమ, నవ్వు ఇలా ఎప్పటికీ గుర్తించుకునే జ్ఞాపకాలతో ఆ ప్రయాణం నిండి ఉంటుంది.నాకు మద్దతుగా నిలిచిన అజయ్ దేవగన్, యాక్టర్ మాధవన్, చిత్ర బృందానికి నేను ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా నన్ను నమ్మి ఆదరిస్తున్న అభిమానులకు ఎప్పటికీ రుణపడి ఉంటాను అంటూ రకుల్ ప్రీత్ సింగ్ క్యాప్షన్ జోడించింది.

### థియేటర్ ఎక్స్‌పీరియన్స్ చేసే పర్‌ఫెక్ట్ సినిమా

# సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని

**'మిస్సమ్మ', 'అదిరందయ్యా చంద్రం', 'టాటా బిర్లా మధ్యలో లైలా' లాంటి క్లాసిక్ ఎంటర్‌టైనర్స్ తర్వాత శివాజీ, లయ జంటగా నటించిన సినిమా 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'. లిటిల్ హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి లాంటి విజయాల తర్వాత ఈటీవీ విన్‌తో కలిసి ప్రముఖ నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటి సమర్పిస్తున్న సినిమా ఇది. తాజాగా విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేసింది. క్రైమ్-కామెడీ ఫ్యామిలీ థ్రిల్లర్‌గా వస్తున్న సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని సినిమాను శ్రీ శివాజీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హీరో శివాజీ స్వయంగా నిర్మిస్తుండగా.. సుధీర్ శ్రీరామ్ తెరకెక్కించారు ఆ విశేషాలివి...**

**మీ నేపథ్యం ఏమిటి?**

మా నేపథ్యం కడప. నాన్న పోస్ట్‌మాస్టర్. నాకు చిన్నప్పటి నుండి సినిమాలంటే ఇష్టం. సినిమా సెలబ్రిటిలా నాకు ఓ గుర్తింపు రావాలని కోరిక ఉండేది. హ్యాపీడేస్ సినిమా చూసి ఇంజనీరింగ్ పూర్తి చేశాను. 2015 నుంచి సినీ పరిశ్రమలోకి ఉన్నాను. కొన్ని సినిమాలకు దర్శకత్వ శాఖలో పనిచేశాను. అడవిశేష్ నటించిన ఎవరు సినిమాకు దర్శకత్వ శాఖలో పనిచేశాను. ఆ చిత్ర దర్శకుడు రామ్‌జీ నాకు గురువు, ఆయన నాకు గాడ్‌ఫాదర్ లాంటి వాడు. ఆయన వల్లే నేను ఈ రోజు దర్శకుడి మీ ముందుకు వచ్చాను.

**సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని చిత్రానికి శివాజీ గారిని హీరో ఎంచుకోవడానికి రీజన్?**

90స్ సినిమాలో శివాజీ గారిని చూడగానే మా నాన్న గుర్తొచ్చారు. సినిమా కథలు చెప్పే సమయంలో ఆయనకు ఎందుకు కథ చెప్పకూడదు? అనిపించి సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని కథతో శివాజీ గారిని అప్రోచ్ అయ్యాను. కథ వినగానే ఆయన ఈ కథను నేనే ప్రొడ్యూస్ చేస్తాను అన్నారు. ఆ మాట వినగానే ఎంతో హ్యాపీగా అనిపించింది. ఈ కథను శివాజీ గారు ఈటీవీ వాళ్లకు కూడా చెప్పమన్నారు. నితిన్ గారు, సాయికృష్ణ గారు కథ వినగానే వాళ్లు కూడా ఓకే చేశారు. ఫైనల్‌గా బాపినీడు గారు కూడా ఓకే చేశారు అప్పటి నుంచి ఈ సినిమా జర్నీ ప్రారంభమైంది. శివాజీ వల్ల ఈ సినిమా స్పీడ్‌గా పూర్తిచేశాను.

**ఈ సినిమా ఎలాంటి కథాంశంతో ఉంటుంది?**

ఈ కథ క్రైమ్ కామెడీ. దర్శకుడు నెల్సన్ తెరకెక్కించే సినిమా తరహాలో ఉంటుంది. కో..కో.కోకిల, డాక్టర్ సినిమాలా డార్క్ కామెడీ ఉంటూ థ్రిల్లింగ్ నేపథ్యం ఉంటుంది. ఈ రోజు విడుదల చేసిన ట్రయిలర్ చూస్తే అందరికి అర్థమవుతుంది. సెటిల్‌గా ఉంటే డార్క్ కామెడీ నాకు ఇష్టం. నా శైలికి దగ్గరగా ఉండే జోనర్ ఇది. డెఫినెట్‌గా ఫ్యామిలీ మొత్తం థియేటర్‌లో ఎంజాయ్ చేయాలిసిన సినిమా. ఫన్‌తో పాటు ఎమోషన్ ఉంటుంది. సినిమా చూసిన తరువాత ఒక మంచి ఎంటర్‌టైనర్ సినిమా చూసిన ఫీలింగ్ కలుగుతుంది.

**మొదట్లో ఈసినిమాను ఓటీటీలో డైరెక్ట్ స్ట్రీమింగ్ అన్నారు? ఇప్పుడు థియేటర్స్‌లో విడుదల చేస్తున్నారు ? ఎందుకని?**

ముందుగా థియేటర్ కోసమే అనుకున్నాం. ఈటీవీ వాళ్లు కూడా అదే అనుకున్నారు. లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయ్ థియేటర్‌లో విడుదలైన తరువాత ఈటీవీ విన్ వాళ్లకు ఎక్కడో ఈటీవీ విన్ వర్జినల్ మిస్ అవుతున్న ఫీలింగ్ కలిగింది. సో.. వాళ్లు ఇది మంచి సినిమా, ఈటీవీ విన్‌లో డైరెక్ట్‌గా స్ట్రీమ్ చేస్తే బాగుంటుందని అనుకున్నారు. కానీ అనుకోకుండా ఈ సినిమా అనిల్‌రావిపూడి సజేషన్‌తో థియేటర్‌కు తీసుకొస్తున్నాం. నా ఫస్ట్ సినిమాలో నా పేరును థియేటర్‌లో స్క్రీన్ మీద చూసుకునే ఎమోషన్ మిస్ అవుతుందేమోనని అనుకున్నాను. కానీ ఇప్పుడు సినిమా థియేటర్లో విడుదల కావడం హ్యాపీగా ఉంది.

**ఈ సినిమాలో పాత్రలు ఎలా ఉంటాయి?**

ఈ కథలో అన్ని పాత్రలకు ఫర్‌ఫెక్ట్ ఆర్టిస్టులు కుదిరారు. ప్రతి క్యారెక్టర్‌లో కొత్త కోణం ఉంటుంది. సెట్‌లో అందరూ ఈ సినిమా సన్నివేశాలు చిత్రీకరిస్తున్నప్పుడు నవ్వుకునేవారు. ఈ సినిమా ప్రారంభం కాగానే మొదటి 20 నిమిషాల తరువాత మరో కోణంలోకి వెళుతుంది.

**శివాజీ పాత్ర 90స్ కిడ్స్‌లోని పాత్రకు పోలిక ఉంటుందా?**

90స్ పాత్రకు, ఈ సినిమాలో పాత్రకు ఏం సంబంధం ఉండదు.ఈ సినిమాలో ఎంతో ఎనర్జిటిక్‌గా ఉండే పాత్ర. నాకు ఆన్‌స్క్రీన్‌లో శివాజీ నా శ్రీరామ్ ఫర్‌ఫెక్ట్‌గా కుదిరాడు. ఈ సినిమా టైటిల్ కూడా శివాజీ గారు సజెస్ట్ చేశారు. శివాజీ గారు అన్‌బోర్డ్ అవ్వడం వల్ల సినిమా వాల్యూ పెరిగింది.

**ఈ సినిమా మేకింగ్ శివాజీ గారి ఇన్‌వాల్వ్‌మెంట్ ఎంత వరకు ఉంది?**

శివాజీ గారు ఇన్‌వాల్వ్‌మెంట్ కథలో ఎలాంటి మార్పులు చేయలేదు. ఆయన స్టయిల్‌లో డైలాగులు చెప్పేవాడు. ఆయన ప్రాపర్‌గా పాటల్లో ఇన్‌వాల్వ్ అయ్యాడు. పాయ సాంగ్ శివాజీ గారి సజేషన్‌తో చేశాం. ఆయన సలహాలు కూడా ఎంతో వాల్యూబుల్‌గా ఉండేది. షూట్ ప్రారంభానికి చెప్పిన కథనే మీరు తెరపై చూడబోతున్నారు. స్క్రిప్ట్ ఏ రోజు మారలేదు.

**ఈ సినిమా ప్రేక్షకులకు థియేటర్స్‌లో ఎలాంటి ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతుంది?**

ఈ సినిమా ను డెఫనింట్‌గా థియేటర్‌లో ఎంజాయ్ చేసే సినిమా ఇది. అనిల్ రావిపూడి గారితో పాటు కొంత మంది సినిమా చూశారు. చూసిన ప్రతి ఒక్కరూ ఫస్టాఫ్ హిలేరియస్‌గా ఎంజాయ్ చేశార, సెకండాఫ్‌లో సస్పెన్స్ చూసి ఎంతో థ్రిల్ల్‌గా ఫీలయ్యారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044